ఆంధ్రసచిత్రవార
పత్రిక



2-8-63
25 నయాపైసలు



తార సావిత్రి



తప్పక
చూడండి!
ప్రసాద్ ఆర్టు పిక్చర్సు
చిత్రం
నవయుగ
పునర్జన్మ
నిర్మాత..ఎ.వి.సుబ్బారావు స్క్రీన్‌ప్లే-దర్శకత్వం..కె.ప్రత్యగాత్మ
RAMDAS.K
NVKR

ఉత్తరాలు

ముఖచిత్రం

అబ్బ! సావిత్రి సైడ్‌పోజ్ ! ముఖచిత్రం (అందులో ప్రత్యేక చిత్రం) ఎంత మనోహరంగా ఉంది ! ఇంత అందమైన ముఖ చిత్రం గల పత్రికను విడుచుటకు నిజంగానే మనసొప్పుటలేదు. వర్ణించాలంటే నాకంత భాషకూడా రాదు. చిన్న చిన్న మాటలతో వర్ణించి నా అభిమానతార అందానికి కళంక మాపాదించలేను.

చంద్రకుమారి (హైదరాబాదు)

* * *

ఈవారం ముఖచిత్రం (జమునఫొటో) చాల బాగుంది. కథలుకూడ బాగున్నాయి ప్రతివారం పత్రిక యిలాగే ఉండాలని ఆశిస్తున్నాను.

వర్మ రామమోహనరావు (వాల్తేరు)

* * *

'జమున' ముఖచిత్రం చాలా అందంగా ఉన్నది. దాన్ని వెంటనే చింపేసి ... (పారేశాననుకోగలరు . !) బజారుకెళ్లి ఫ్రేం కట్టించేనంటే నమ్మండి !

గుండుమళ్ల వెంకట రామారావు (శ్రీకాకుళం)

కథలు

'పాతకథ' అన్న కథానిక వాస్తవానికి అత సన్నిహితంగానుండి నన్ను మిగుల ఆనందపరచినది నేటి కాలేజి విద్యార్థినుల యెడ లెక్చరర్లకు గల దురభిప్రాయాలు రచయిత చక్కగా చిత్రించారు ఇటువంటి మంచి కథానికను ప్రచురించిన మీకు అభివందనములు.

అట్లూరి శరత్‌బాబు (విజయవాడ)

* * *

భలే భలే బాగుందండీ ఈ వారం పడ్డ "పాతకథ" అనే కథ ! ఆ కథ చదువుతూంటే నా మనసు మొదట విచారంలో మునిగి చివరికి ఆనందంలోనే తేలింది సుమండీ.

పూసపాటి రామకృష్ణమూర్తి (తెనాలి)

* * *

ప్రాప్తం, సత్యంవద (ధ) : కథలను పత్రిక ద్వారా పాఠకులకు అందించిన శ్రీ న్యా. రాజగోపాలం గారి స్థాయి 'ఘటన' కథతో మరో మెట్టు ముందుకు సాగింది చెప్పే కదను వర్ణనలతోనూ అలంకారాలతోనూ నింపి పాఠకులకు తలనొప్పి కలుగ చెయ్యకుండా సూటిగా చెప్పి మెప్పును పొంద గలుగుతున్నారు. కథ చాలా చక్కగా ఉంది.

ద్వి. రాజేశ్వరరావు (విశాఖపట్నం)

* * *

శ్రీ మహేష్‌గారి "బస్సులో బడలికలు" ఇప్పుడే చదివాను. అదంతయు వాస్తవమే కాని చివరికి వారు 'లక్‌డీ కాపూల్'కు బదులుగా 'కట్టెపుల్' అని వ్రాశారు. ఎందుకో ? బహుశ వారు హిందీ' పదం వాడదలుచుకోలే దనుకుంటాను అయినా, వారు హైదరాబాదు బస్సులో జరుగు విషయములను పాఠకులకు తెలిపినందుకు అభివందనములు.

కోపూరు మురలీదర్ (హైదరాబాదు)

'ఫుల్' హిందీ కాదా ?

"పెళ్ళొద్దు బాబోయ్" అనగానే 'బుక్‌స్టాల్' దగ్గరే "ఘొల్లు"మన్నాము ! నిజంగా శ్రీ తంబూ "హ్యూమరస్ హేస్టీ" రచయిత !

అడపా చిదానంద్ (విశాఖ)

* * *

సీరియల్ కథ

'ప్రేమకు పగ్గాలు' కథలోని జానకమ్మగారి వ్యక్తిత్వం చదవగానే ఆకర్షిస్తుంది. ఆవిడ అభిప్రాయాలూ, సహృదయత ఎంతో సమంజసంగా వుండి మన మధ్య జరుగుతున్న సంఘటనలను ఏరి నవలగా రూపొందించారా అని అనిపిస్తోంది.

ఆనంద్ (కోలార్)

నామరూపాలు

అయినా కృష్ణకుమారిగారు 'నామరూపాలు' మీద 'పన్' (శ్లేష) వేస్తే. అది చమత్కారమూ, ఇతరులది కాకపోయిందా ?

పాండవ పక్షపాతి (వాల్తేరు)

తెరమీద-తెర వెనుక

26—7—63 'తెరమీద — తెరవెనక' శీర్షికలో ప్రముఖ నటుడు, అయిన బగ్గయ్యగారిని పరిచయము చేసినందులకు ధన్యవాదాలు.

జి. యల్. నారాయణశాస్త్రి (కుటాగుళ్ల)

రాజధాని కబుర్లు

19—7—63 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురితమైన 'రాజధాని కబుర్లు' 'నగరంలో రచయితల అనువదకుల సమావేశాలు' శీర్షిక గల వ్యాసాన్ని చదివిన మీదట కొన్ని వాక్యాలు సంపాదక మహాశయులకు వ్రాయాలనిపిస్తోంది. ఈ శీర్షిక రచయిత కొన్ని విషయాలపై వెలువరించిన అభిప్రాయాలు హర్షించ తగ్గవిగా ఉన్నాయి. కాని 'తెలుగు గడ్డమీద జరుగుతోందని గామాలు, శ్రీ అప్పలస్వామిగారిని అధ్యక్షపీఠం అలంకరించమన్నారు'వంటి వాక్యాలు అప్రస్తుతమని భావిస్తాను.

సరస్వతీ పుత్ర శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు, శ్రీ పురిపండా అప్పల స్వామిగారు సమర్థులయిన రచయితలేగాక చక్కని అనువాదకులుకూడా. కనుక వారిద్దరినీ ఆంధ్రభాషకు ప్రతినిధులుగా ఆహ్వానించిన మీదట స్థానికంగా నగరంలో ఎంతమంది పేరు మోసిన రచయితలు లున్నా వారిని ఆహ్వానించటం అనవసరం. అది అఖిల భారత స్థాయిలో జరిగిన సమావేశం, పైగా ఏ రచయితా తన రచనల్ని ఇతర భారతీయ భాషల్లోకి అనువదిస్తామంటే కాదనేపాటి మూర్ఖుడు కాబోడు

"మెచ్చుకో తగ్గవే !" అభినందించాల్సిందే !" అంటూ ముగించిన వాక్యాలు రచయిత కొంత అనిష్టతతో వ్రాసినట్టు ఉన్నాయి. 'సముద్రాల అవతల ఉన్న సాహిత్యంమీద మోజు తగ్గి సరిహద్దుల్లో ఉన్న ఉత్తమ సాహిత్యం పట్ల పెరుగుతుందని ఆశించవచ్చు'— అన్న చివరి వాక్యం అక్షరాలా నిజం విమర్శ, అనువాదం ఒక ప్రమాణం చేరుకోని తెలుగు సాహిత్యానికి— మన రచయితలు దీక్షతో కృషిచేసి ఒక ప్రమాణాన్ని చేకూర్చగలరని ఆశిద్దాం ! ఇది గ్రహిస్తే చాలు.

పరిమి సాంబశివరావు (యలమంచిలి)

రచయితలకు మనవి

ఆంధ్ర సచిత్ర వార పత్రికకు తమ రచనలు పంపేవారు ఈ క్రింది నిబంధనలు గమనించాలి.

కథలు, వనితాలోకం వ్యాసాలు, గేయాలు, కార్టూన్ లు:

● ప్రచురణకు స్వీకరింపబడని రచనలు తిప్పి పంపగోరే వారు వ్రాతప్రతితో బాటు తగినన్ని తపాలా బిళ్లలు అతికించిన స్వంత చిరునామా కల కవరు పంపాలి.

● ప్రచురించబడని రచనల విషయమై ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు

● తిప్పి పంపబడే రచనల వ్రాత ప్రతులు సాధారణమయిన బుక్‌పోస్టు ద్వారా మాత్రమే పంపగలము కాబట్టి రచయితలు దీనికి సరిపడే తపాలా బిళ్లలు మాత్రం పంపితే చాలు. తపాలా బిళ్లలు వ్రాత ప్రతి బరువుకి సరిపోయేట్లు ఉండాలి.

● వ్రాతలు సక్రమంగా రచయితలకు తిప్పి పంపే ప్రయత్నాలు అన్నీ చేస్తాము కాని వాటి విషయమై ఏ విధమైన బాధ్యతనీ వహించ లేము

● రచనతో బాటుగా కాక వేరుగా పోస్టేజీ పంపినా వ్రాతప్రతులు తిప్పి పంపబడవు.

కథకాని కథలు, ఉత్తరాలు, వనితావాణి :

● ఏ సందర్భంలోనూ పై శీర్షికకు సంబంధించిన వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

నవలలు :

● ప్రచురణకు స్వీకరించని నవలల వ్రాత ప్రతులు పోస్టేజి జతపరచకపోయినప్పటికీ తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని రిజిస్టర్డ్ పోస్టులో తిప్పిపంప గోరేవారు రిజిస్ట్రేషన్ ఛార్జికి కావలసిన కనీస మొత్తం (65 నయాపైసలు) వ్రాతప్రతితోబాటే తపాలాబిళ్లల రూపంలో పంపాలి

● వ్రాతప్రతులు సక్రమంగా తిప్పి పంపే ప్రయత్నాలు అన్నీ చేస్తాము కాని ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. అంతేకాక ప్రతుల విషయమై ఏవిధమయిన బాధ్యతనీ వహించలేము.

మరొక మనవి :

రచయితలు వ్రాతప్రతి మీదనే తమ పేరు, పూర్తి చిరునామా స్పష్టంగా వ్రాయాలి. లేనట్లయితే ప్రతిఫలం పంపటం కష్టం అవుతుంది. సం॥

దేశ రక్షణకై ఆయుధాలు
ఎంత అవసరమో ఉత్పత్తి కూడా అంత అవసరమే!



ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు .
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం : 2—8—63
శోభకృన్నామ సం॥ శ్రావణ మాసం॥ శుద్ధ॥ ద్వాదశి
సంపుటము . 55 సంచిక : 48

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఒక సంవత్సరం చందా
వివరాలు

ఇండియా . రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద (Sea Mail) రు. 20.00. (విమానం ద్వార (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా 135.00.)

*

విడి ప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1



'మన్ మౌజీ'లో సాధన.


మనలోమాట

ఈ సంచికలో 'కథ కాని కథలు' 'నామరూపాలు'- నే రెండు శీర్షికలు' స్థలాభావంచేత వేయలేకపోయాము. పైవారం వీలైతే నా అనుభవంలో కెల్లా పెద్ద పరిశోధన కథ, కథకాని కథలు కూడా వేస్తాము

* * *

ఈ సంచిక 19వ పేజీలోని చదువ్రులావు పాఠకులకు ఆవకాయ ఘాటు యివ్వక పోవచ్చునుగాని మా కార్యాలయం చేరేసరికి మాత్రం ఆవనూనెలో తడిసి ఘాటైన ఆవకాయ వాసన మా ఘ్రాణేంద్రియాలను నింపింది. చదువ్రులావుకీ ఆవకాయకీ ఈ బాదరాయణం ఏమిటీ అంటే బహుశా సత్యమూర్తి గారి చదువ్రులావుల బంగీతోపాటు రైల్లో మరో ఆవకాయ గూన లేక జాడీ రవాణా అయ్యుండొచ్చు! త్రోవలో ఆవకాయ జాడీ లేదా బంగీ పగిలి, చదువ్రులావులన్నీ ప్రమాదవశాన ఆవకాయ అభ్యంగనం చేసి వుండొచ్చును. మొత్తం మీద రెండు మూడు వారాలపాటు రానున్న ఈ చదువ్రులావులను 'ఆవకాయ చదువ్రులావ్'లనడం మా ప్రెస్‌లో సంకేత పదమై పోయింది!

లోకంపోకడ





మీ చుట్ట కొనని కాస్తానా బీడీ ముట్టించుకోనిస్తారా? అగ్గిపెట్టె కొనాలంటే ధరలు మండిపోతున్నాయ్!

విషయానుక్రమణిక

కథలు :

శీర్షికలు, వ్యాసాలు, సినిమా:


ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్
ఈకుర్రాడి కేంక ఎలా మానుతుందో నన్నుచూడ నివ్వండి!
పదిమంది నోట వినవచ్చే విమర్శలు
నాకూ రాదా ఓ అవకాశం ఇప్పిస్తా రేమిటి?
మంత్రివర్గం మార్పులు తర్వాత; పాత బుడ్లలో పాత సారాయిలా వుంది కథ
హోం
ఆర్థిక శాఖ
లేబర్
ఆహారం
కమ్యూని కేషన్
ఉక్కు
రైల్వేలు



జూలై 24 వ తేదీనాడు ప్రధాని శ్రీ నెహ్రూ శంఖుస్థాపన చేసిన శ్రీశైలం ప్రాజెక్ట్ నమూనా.

నవలా సాహిత్యంమీద పరిశోధనకై డాక్టరేట్!

ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు, ఈమధ్యన డాక్టరేట్ బిరుదాలిస్తూ, పరిశోధనాభాగంలో ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని కల్పిస్తున్నారు. అందరికీ, అతి సామాన్యంగా కనబడే విషయంలో కూడా, పరిశోధనకు చాలా అవకాశం ఉన్నదని ధృవపరుస్తున్నారు. నవలా సాహిత్యంలో పరిశోధన చేసిన శ్రీ బొడ్డపాటి కుటుంబరాయశర్మగారికి, డాక్టరేట్ బిరుదాన్నివ్వటం ఇందుకో ఉదాహరణ. వారు ఎంతో కృషి చేసి, నవలా సాహిత్యంమీద సమగ్రంగా, ఓ 'చిత్రాన్ని' సమర్పించగలిగారు. వివిధ పత్రికల్లో సీరియల్‌గా నవలలు వెలువడే ఈరోజుల్లో, ప్రతి పాఠకుడు నవలలు చదవాలని ఉబలాటపడే ఈ పరిస్థితుల్లో, వాటి పుట్టు పూర్వోత్తరాలు, నవలా ప్రక్రియలో, భిన్న భిన్న దృక్పథాలు, వాటి తీరు తెన్నులు, వాటికి సంబంధించిన ప్రామాణికమైన విషయాలు, తెలుసుకోవటానికి పాఠకులు ఆసక్తి చూపిస్తారనటంలో సందేహంలేదు. వారెంతో కృషిచేసి, శోధించిన విషయాలు పుస్తకరూపంలో వెలువడితే నలుగురికీ అందుబాటులో ఉంటాయి. ఈ ప్రయత్నంలో కూడా కృషి జరుగుతున్నట్లు తెలుస్తోంది.

ఇంతకీ శర్మగార్ని అభినందించటానికి నవ్య సాహితీ సమితివారు ఏర్పాటుచేసిన సమావేశంలో. నవలా సాహిత్యంమీద ఉపన్యసించ స్తోమత గల సాహితీపరుల అభిప్రాయాలు గమనించ తగ్గవే! కొల్లలు కొల్లలుగా వచ్చి పడుతున్న నవలల దొంతర్లు చూస్తుంటే నిజంగా భయమేస్తోంది. సాహిత్య విలువలమాట అటుంచుతే, వీటి మూలాన, పఠనాశక్తి పెంపొందిం దనటంలో అసత్యమేమీ లేదు. కేవలం ఉత్తమ నవలలే వ్రాయాలని శాసించటమనేది, అందమైన పిల్లల్నే కనాలని అన్నట్టుంటుంది. నేటి సాంఘిక నవలే, రేపటి చారిత్రక నవల. రోజూ మనం చూస్తున్నవి, కంటున్నవి, వింటున్నవి వ్రాస్తుంటే, చదవటానికి విసుగు పుడుతుంది. మానసికోల్లాసం కలిగించేలాగున, హృదయభారం తగ్గించేటట్లు అలసట తీరి ఓ పెద్ద నిట్టూర్పుతో హాయిని చేకూర్చే 'ఫీలింగ్' నవలలు చదువుతుంటే కలగాలి. సాంసారిక నవలలు వేరు, సాంఘిక నవలలు వేరు. సర్వకాలీనమైన నవలాసృష్టి, మన తెనుగుదేశంలో ఇంతవరకు జరగనే లేదు. పేరుపడ్డ నవలల కూకటివేళ్ళు కూడా ఎక్కడో ఆంగ్లభాషలో వెదుకుతే కనిపిస్తూనే ఉన్నాయి. స్వతంత్రించి, పెద్ద కాన్వాస్ మీద, ఆంధ్రదేశ చరిత్ర విపులంగా చిత్రించటానికి ఇంకా ప్రయత్నించవలసి ఉంటుంది. అనుకరణలకు, అనువాదాలకు లోనుకాకుండా యితర ఛాయల చాటున మరుగు పడకండా కొత్త వెలుగును ప్రసాదించాలి. అసలు ఆమాటకొస్తే 'నవల' అనే పదమే అనుకరణ. సమావేశంలో వెలిబుచ్చిన అభిప్రాయాల్లో ఇవి కొన్ని మాత్రమే! ఇలాంటి సమావేశాల్లో జరిగిన చర్చల ఫలితంగానూ, చేసిన ఉపన్యాసాల మూలంగానూ సభికులకు ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నట్లనిపిస్తుంది. ఏ ఒక్క వ్యక్తి కూడా ఎన్ని పుస్తకాలు స్వయంగా చదివినా తెలుసుకోలేని విషయాలతో ఈవిధంగా స్థూలంగా పరిచయం అవటం జరుగుతోంది. సమయోచితంగా, ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేయటమే గాకుండా నెలనెలా సాహిత్య విషయాల మీద చర్చలకు అవకాశం కల్పిస్తున్న నవ్య సాహితీ సమితివారు అభినందనీయులు.

1952 సంవత్సరం ప్రాంతంలో, నిజాం సంస్థానాధీశుని పాలనలో, రాజధాని నగరంగా విరాజిల్లుతున్న హైదరాబాదు పట్నంలో, కొంతమంది ఉత్సాహవంతులు తెలుగు భాషాభివృద్ధికి, సాహిత్య ప్రక్రియల ప్రచారానికి తోడ్పడాలనే సంకల్పంతో, నవ్యసాహితీ సమితిని సృష్టించటం జరిగింది. క్రమక్రమంగా సాహితీ బంధువులు చేరుతూ ఈ సమితికి కొద్ది కాలంలోనే ఎక్కువ బలాన్ని చేకూర్చారు. ప్రఖ్యాత కవులు, రచయితలు, దీని పట్ల ఆసక్తి చూపటం ప్రారంభించారు. ఈ వూతంతోనే కార్యక్రమాల భారం కూడా పెరుగుతూ వచ్చింది వీటిని. సక్రమంగానూ, సమర్థవంతంగానూ, నిర్వహించటానికి, కార్యభారాన్ని మోసినవారు కూడా ప్రముఖ రచయితలూ, కవులూనూ, కీర్తిశేషులైన కురుగంటి సీతారామయ్యగారు అధ్యక్షులు కావటంతో, దీనికి నూతన శోభ, పెద్ద స్థాయి, ప్రజానీకంలో ప్రచారం, సాహితీ లోకంలో ఆదరణ, లభించినాయి. మెల్లి మెల్లిగా స్వంత ప్రచురణలు కూడా తీసుకురాగలిగారు, వీటిలో కథలు, నాటికలు, కవిత కూడా ఉన్నాయి. సమితికి సంబంధించిన పత్రిక కూడా వెలువరిస్తున్నారు. సమితి కార్యకలాపాలు, నూతన సభ్యుల పట్టిక, ఇతర సాహిత్య విషయాలు, సేకరించి, అందరికీ అందిస్తూ వచ్చారు. ఇవేగాక

45 వ పేజీ చూడండి

సరాగమాల

వి ఎ కె రంగారావు

ఇక్కడ పారకులకు మరొక గమనిక ఆగస్టు 12 వ తెదీ శ్రీకృష్ణ జయంతి పై రికార్డును ఈనాడు కొని ఆనాడు వేసుకొని ఆనందించండి

ఎన్ 96238 ఈ రికార్డులో ఒక ప్రక్క బి గోపాలం పాడిన "ఈ చల్లని రేయి" రెండవ ప్రక్క బి గోపాలం, ఎ పి కోమల కలసి పాడిన "మరు కేళి దేలించరా" మొదటి పాట ఆరుద్ర రచన కాని భావం వారి స్వంతం కాదు కృష్ణుడు గోకులాన్ని విడచి వెళ్లిన తరువాత విరహ తప్తమైన వ్రజాంగనది గోపాలుని రేమిలో కూడ అతని ఉని కినే వూహించుకొని ఆ గోపికాంగన పాడున దేమన

"ఈ చల్లని రేయి తిరిగి రానే రాదు
నీ చక్కని మోము జూడ తనివి తీరదు"

నిజమే మరి ఆ నల్లనివాని సాన్నిధ్యంలో ఉన్న చల్లదనం వాడు లేని ఏ రేయికి ఉంటుంది ? ఆ నల్లని ముఖం యెంత చూస్తే మాత్రం తనివి తీరు



'మూగమనస్సు'లో సరోజాదేవి.

"ఎవరి కొరకు నా మనసు యెదురుచూసెనో
తెలియరాదు వలపు గాలి యేల వీచునో"

ఎదురు చూపు భువన మోహనుని రాకకు గాలి వేతలు ఆ మోహన వదన శరచ్చంద్రికలో విప్పారు చున్న కన్నె కలువల ముగ్ధ పరిమళాన్ని గోకులమంతా వెదజల్లేందుకు

"మినుకు మినుకు మనెను కమల నేత్రి తారలు
అదిరి పడెను నా మనసు వేయి సారులు"

అవి తారలు కావు చిన్ని కృష్ణుని చిలిపి నవ్వుల ప్రోవులు అన్నాళ్ల నిరీక్షణ తరువాత అంతటి ఆనందం కలిగితే మరి అది అదరిపాటుకే అదను

"అందమైన చందమామ చేతి కందదు
అందువలకు నా మనసు తృప్తి చెందదు"

ఆ చందమామ అందకపోవటానికి కూడ కారణం ఉంది అందుకేగా "అందరికీ చిక్కనివాడా, కొందరికే దక్కే వాడా" అని మరొక గోపికా హృదయం అన్నది!

ఇంతటి మధుర భావ సంపద ఆ 'ఆరుద్రు'నకైనా యే గోపికా మనోగత భావమో ఆవహిస్తే గాని కలిగి యుండదు ఇంతటి హాయి బృందావని నుంచి సరస కవి హృదయాన్ని వెతుక్కుంటూ వచ్చిన ఏ పిల్లగాలినో అనుభవిస్తే తప్ప వారికీ తెలిసి ఉండదు పైగా ఆ రచనలో ఇంతటి రమ్యత ఉండ టానికి కారణం ? ఆ రచయితకు కూడ తెలియని ఈ రహస్యం నాకు తెలుసు ఆ రమ్యత ఆ మధుర గాహ లోనే దాగి ఉంది ఆ తపులోనే పొందిఉంది రస తప్తులై ఆ పాటను ఒకసారి విన్నారా, మిమ్మల్ని మరి యావజ్జీవం ఆ మధురభావన విడచి పెట్టదు

పై పాటకు ధీరంగా శంకరాభరణంలో పదం వరె వరస చేశారు బి గోపాలం వాద్యానుసరణలో వీణ, సితారులు వివాది స్వరాలను అవలీలగా పలుకుతాయి శాస్త్రీయ పద్ధతిన చేయబడిన గీతాలలో ఈ ప్రయోగం యిదే ప్రథమేమో ! గోపాలం పాడటం కూడ సహజ సారళ్యంతో తొణికిసలాడుతూ, సాహిత్యాన్ని శ్రోతలచే సునాయాసంగా అనుభవానికి తెస్తున్నది

రెండవ ప్రక్క నున్నది "మరుకేళి దేలించరా" అన్న జావళి ఆనంద కుమార్ రచన సత్యభామ మనస్తత్వాన్ని ప్రతిబింబించ ప్రయత్నించిన ఈ పాటలో కొంత పాత దనం, ఒకింత కొత్తదనం విన బడే వింత మేళవింపు 'అల కేడు' అనే విచిత్ర మైన ప్రయోగం ఉన్నా, రాగ రచనకు ఈ సాహిత్యము తీసికట్టే ఈ పాటలో గమనించవలసినది సాహిత్యం కాదు నిజానికి అది ఉపేక్షించిననాడే యిందులోని సంగీత ఝరి మరింత దృఢంగా ప్రవహిస్తుంది పల్లవి బేహాగ్ రాగంలో మొదలవుతుంది తరువాత లలిత, జటిల స్వరాలతో, శృంగార ధీర స్వనాలతో, కాపి, లలిత, మాల్కోస్, ఉదయ రవి చంద్రిక రాగాలతో ఒక మనోజ్ఞమైన రాగమాలిక వినిపిస్తుంది గోపాలం శాస్త్రీయ పరిజ్ఞానానికి ఈ జావళి ఒక దేదీప్యమానమైన తార్కాణం వారి సంగీత సాగరంలోని ఒక మృదుల తరంగం ఎ పి కోమల కంఠంలోని మాధుర్యం, మార్దవం మీకు గుర్తున్నవా ? ఈ పాటను ఒకసారి విని మరల వారి పూర్వపు పాటలను నెమరు వేసుకొనండి 'దీపావళి' లో "సరియా నాతో సమరాన" 'తోడు దొంగలు' తో "తిల్లాన" 'పాండురంగ మహాత్మ్యం' తో "తుమ్మిన మోవే", 'ధర్మ విజయ' తో "తడ

వేగే బా మోహనా" (కన్నడం) గోపాలం కంఠం ఇందులో కోమలకు అనుస్వరాలు మాత్రం పలికినా దానంత అందం ఇందులోనూ ఉంది

*　　*　　*

సుమారు ఒక సంవత్సరం క్రిందట ఆత్రేయ ఆర్ట్స్) అకాడమీ వారు "తిరుపతి" అనే నాటకాన్ని మద్రాసులో ప్రదర్శించారు అందులోని మూడు పాటలను, ఆత్రేయ రచనలు, పెండ్యాల స్వర పర్చగా పి బి శ్రీనివాస్, ఎస్ జానకి పాడారు ఆ మూడు పాటలను కొలంబియా వారు ఇప్పుడు రెండు రికార్డులుగా విడుదల చేశారు వాటి నంబరు జి ఇ 37541—37542 మొదట దానిలో జానకి పాడిన రెండు పాటలు ఉన్నాయి ఒకటి 'చెక్కిలి యెరుపెక్కును, సిగ్గు మొగ్గ వేయును, చిరుతనవ్వు పూయును, చిరు చెమటలు పోయును" ఎప్పుడూ ? "ఎదురుచూచు ప్రియుడు కనుల యెదుట నిలచినప్పుడు" అంతే కాదుట కన్నులు బరువెక్కునట వెన్నెల వేడెక్కునట పైగా కన్నె మనసు కరిగి కరిగి పోవునట ఈమాటల మేజిక్కులకు తోడై పెండ్యాల అమర్చిన విని వినిపించనంత లేతైనవాద్యగోష్టి వరసలో లేని గొప్ప దనం, కొత్తదనం ఆ వాద్యానుసరణలో ఉంది రెండవప్రక్క గూడ రచనదే పై చేయి "మనసుకు వయసున్నదా, మధువుకు సొగసున్నదా, ఒనివికి దరిచెప్పదా, తనవుకు స్థిమున్నదా" ఇందులో వినిపించే కొన్ని ప్రశ్నలు ఈ రెండు పాటలు జానకి అతి తేలికగా చిరుగాలి కెగిరే చిగురుటల లాగా పాడింది

రెండవ రికార్డులో ఒక ప్రక్క "చెక్కిలి యెరు పెక్కును" వెనుకప్రక్క శ్రీనివాస్, జానకి యుగళ గీతం "ఇదే వేళ" అన్న రాగమాలిక ఇందులో సితారుల సన్నాహం యొక్కువ వరస మాటలకు తగినట్లు హాయిని గొలుపుతున్నది పెండ్యాల ప్రతిభ ప్రత్యేకంగా గాయకులకు ఏర్పర చిన సంగతులలో విశదమవుతున్నది అంత హాయి గానూ పాడటం శ్రీనివాసునకు వకుళ పెట్టిన వెన్న జానకికి భూమి నేర్పిన విద్య

సరాగమాల జవాబులు

ఒక పాఠకుని లేఖ బ్రాకెట్లలోని నా మాటలు

"మధుర సంగీత భావ, సరస సాహిత్య మిళిత సరాగమాల మధుమాస శర్వరిలో మందమంయా నిలంలో పికకూజితంలా మనుస్సును దోచుకుంది ఆదరంతో వ్రాసిన మీ లేఖ అందినది అభిమాన పాత్రులైన మీ అడ్రసు తెలుసుకోగల అర్హత నాకు లేనందుకు చింతిస్తున్నాను (పత్రికలలో శీర్షికలు వ్రాసేవారి యింటి అడ్రసు తెలుపక పోవటం, శీర్షిక అడ్రసుకే పఠితలు ఉత్తరాలు వ్రాయటం అనాదిగా పాత్రికేయులు జరుపుతున్న మర్యాద అంతకుమించి అర్హతల ప్రసక్తి ఇందులో లేదు) మీరు ఒక పత్రికలో ఒక శీర్షిక నిర్వ హిస్తున్నారనే ఉద్దేశంతో వ్రాయలేదు మీక సరాగమాలలోని మధుర భావాలు, గీతాల భావాన్ని మున్నెన్నడెరవి హృదయాన్ని గిలిగింతలు పెట్టే మీ సాహిత్యం నా మనసుని దోచుకుని వివశుని చేశాయి (అందులో వాటిమువ్వుకు ప్రతిబింబిత మైన సతి శే) సంగీత సాహిత్యలమీద అభిమానం అలాగే ఉంటుంది కాబోలు అందుచేత నా హృద యంలో మిమ్మల్నొక భావనా మూర్తిగా సంస్థా

51 వ పేజీ చూడండి



'మంచి రోజులు వస్తాయి' లో జమున)

ఆచరణ సాధ్యంగాని అంచనాలు: చేరని లక్ష్యాల ప్రణాళికా సంఘం

శ్రీ కృష్ణ

చిన్న పిల్లలు 'సంగీతపు కుర్చీ' ఆట ఆడుతుంటారు. పాట, సంగీతం అయిపోయేటప్పటికి ఎవరికి కుర్చీ ఖాళీ లేకుండాపోతే వాళ్ళు ఓడిపోయినట్లు. మన కేంద్ర మంత్రివర్గ పునర్నిర్మాణ కార్యక్రమం కూడా సంగీతపు కుర్చీ ఆటలాగే సాగుతోంది ఏ అదృష్టవంతుడికి ఈ కుర్చీలు దక్కుతాయో మరి. ఇప్పటి వాతావరణాన్నిబట్టి పెద్దగా మార్పులు జరిగే సూచనలేంలేవు. కొత్తగా మనుషుల్ని మంత్రివర్గంలోకి చేర్చుకోటానికి ప్రధాన మంత్రి సిద్ధంగా లేదనేది స్పష్టమై పోవటమేగాక,



ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి
కేంద్ర సహాయమంత్రిగా పదవీస్వీకారం చేసిన
శ్రీ కె. ఎల్. రావు.

ఇప్పుడున్నవారిలో ఎవరికో ఒకరికి ఉద్వాసనమో, గవర్నరు పదవిలాంటి ఉన్నత పదవీ ప్రదానమో జరగబోతోంది.

ఇప్పుడు ఈ లేఖ వ్రాసేనాటికి చర్చలలోఉన్న పథకం ప్రకారం సర్దార్ స్వరణ్ సింగ్ ఇప్పటిమాదిరే రైల్వేల శాఖకే గాక, గనులు, ఇంధనాల శాఖను కూడా పరిపాలిస్తారనీ, ఆయన కొక సహాయ మంత్రిని ఇస్తారనీ, ఈ వరదాకా ఆర్థిక శాఖలో ఉంటున్న ఉపమంత్రి శ్రీ బలరాం భగత్‌ను, సహాయ మంత్రిగా ఉన్నత పదవికి పంపి, గనుల, ఇంధనాల శాఖకు బదలాయిస్తారని అనుకుంటున్నారు. విద్యుచ్ఛక్తి, నీటి వనరుల శాఖ హోదాను కొద్దిగా జార్చి, సహాయమంత్రి శ్రీ ఒ. వి. అలగేశనే వహిస్తారట. వాణిజ్య పరిశ్రమల శాఖ విషయం మాత్రం ఇంకా సందిగ్ధంగానే ఉంది.

శ్రీ కె. సి. రెడ్డిని గవర్నరు గమ్మని మళ్ళీ ప్రయత్నాలు చేస్తున్నారట. ఆయన దీనికి అంగీకరిస్తే, ఆ ఖాళీకి మళ్ళీ ఎవర్నో ఎన్నుకోవాల్సి వస్తుంది.ఆ స్థానాన్ని అంగీకరించమని శ్రీ టి. టి. కృష్ణమాచారిని వత్తిడి చేయటం జరిగితే, మళ్ళీ వాణిజ్య, పరిశ్రమలశాఖ, భారీ పరిశ్రమల శాఖతో కలిసి, పాత మంత్రివర్గం రూపానికే వస్తుందన్నమాట ఇంతకన్న పెద్దగా చెప్పుకోదగ్గ మార్పులేం కనపడడంలేదు.

ఈ వారంలోనే ఇంకా కొన్ని విశేషాలు జరిగాయి. అందులో ఒకటి :—వ్యాపార సంఘం (బోర్డ్ ఆఫ్ ట్రేడ్) ఇటీవల ఇక్కడ సమావేశమై 1963–64 సం॥లో ఎగుమతుల లక్ష్యాన్ని 700 కోట్ల రూ॥ లకు పైగా తీసుకుపోవాలని నిర్ణయించింది. గత పదమూడేళ్లుగా కూడా ప్రణాళికా సంఘం ఊరికే చేరవలసిన లక్ష్యాల నిర్ణయంతప్ప చేస్తున్న పనేమీ లేదు. ఈ లక్ష్యాల నిర్ణయం విషయంలో కూడా ఏదోకొంత ఆధారం ఉంటుంది. గోధుముల ఉత్పత్తిలక్ష్యాన్నే నిర్ణయించారనుకుందాం. అప్పుడా నిర్ణయం, ఈ దేశం ఆ లక్ష్యాన్ని చేరగల స్తోమతు ననుసరించే జరుగుతుంది మరి ఎగుమతులు విషయం అలాకాదు ఈ ఎగుమతులలక్ష్యాన్ని ఏవిధంగా చేరగలుగుతామన్న విషయం వివరంగా తెలియదు ఎందుకంటే ఈ ఎగుమతులనేవి విదేశీ కొనుగోలుదారుని, అంగీకారం, కొనుగోలు శక్తిమీదనే ఆధారపడివుంటాయి. అతడు కూడా సాధారణంగా ధర, నాణ్యత, ఎంతసరుకు దొరుకుతుంది- అనేవాటిని గూర్చి శ్రద్ధ తీసుకుంటాడు. మరి మన ప్రభుత్వమేమో అమ్మేవాడు ఏ చచ్చు సరుకు మొహానవడేసినా కొనితీరవలసిందేనని మన దేశంలోని సరుకు వినియోగదారులను శాసించగలిగింది, శాసిస్తున్నదికూడా. కానీ వాడికిది తగిన సరుకు కాదనిపించినా అంగీకన్నా గతిలేదుమరి!

పై సమస్యనే మోటారు కార్ల కొనుగోలు దృష్ట్యా పరిశీలిద్దాం. నాకు ఒక కారుండేది. అది విదేశాల నుంచి తెప్పించింది. సుమారు పదేళ్ళవరకు దాని భాగాలు చెడిపోవటంగాని, వాటిని తీసివేసే అవసరంగానీ ఏర్పడనేలేదు. నాలుగేళ్ళ క్రిందట దాని "ఓవరాలింగ్" కి ఇచ్చాను. దాని విడి భాగాలు మనకు దొరకితే అది ఇంకా నాలుగైదేళ్ళుపయోగించేది. నేను కొన్నప్పటి ధర రు: 13,000. తర్వాత అంతకు సగం వసతులు గలది, భారతదేశంలో తయారైన కొత్తకారు కొంటే కొన్న రెండోనెలకల్లా కార్ఖానా చేరింది ఈ కారు కూడా రు. 13 వేలే అయింది. ఇదే విదేశంలో అయితే ఇంతకన్న సగం ధరలో, రెండింతలు మన్నికగల కారు వచ్చేది. పరిస్థితి ఇలా అఘోరిస్తుంటే మన దేశవాళీ కార్లకు ఎప్పటికి ఎగుమతి భాగ్యం కలుగుతుందిట?

ప్రణాళికాసంఘం ఏర్పడక ముందు రోజుల్లో ఫోర్డు మోటారు సంస్థ తన ఏజన్సీని తన పేరు, ప్రతిష్ఠలకు తగ్గట్టు తన కార్ల 'మరమ్మతు పరిశుభ్రతలకు కావలసినన్ని, సదుపాయాలున్న సంస్థలకే ఇచ్చేది మనదేశంలో ఇప్పుడు సింగర్ కుట్టు యంత్రాల దిగుమతి నిషేధించినా, ఈ రోజుకు కూడా సింగర్ 'సర్వీస్ కేంద్రాలు, ఆ సంస్థ 'కుట్టుయంత్రాల'ను ఇంకా వాడుతున్న వారి సౌకర్యార్థం పని చేస్తూనే ఉన్నాయి. మరి భారతదేశంలో తయారయ్యే ఇంజనీరింగ్ యంత్రాల మరామత్తు కరామతులకు ఏర్పరచనున్న సదుపాయాలేమిటిటా! పైగా విడి భాగాలు దొరకటంకూడా కష్టమే

అసలు వీటన్నిటికన్నా ముఖ్యమైంది ధర విషయం. ఏమైనాసరే కొనాల్సిందే అని మన ప్రభుత్వం అంటే చేతిచిలుం వదుల్తున్నా మన జనం నోరుమూసుకుని మన దేశవాళీ చక్కెరను కొనుక్కుంటున్నారు. మరి ఓ జర్మనువాడంటే అతను తన దేశంలో ఇంతకన్నా తక్కువ ధరలో ఎక్కువ నాణ్యమైన చక్కెరను కొనుక్కుంటాడు!

ఆ! ఈ విషయాలను మనస్సులో పెట్టుకునే, మనం లక్ష్యాల నిర్ణయాన్ని పరిశీలించాలి మరి మన వ్యాపార సంఘం ఎగుమతుల లక్ష్యాన్ని

నిర్ణయించింది అంటే దానికి ఆధారం నాలా దేశం గాదు విదేశీ దిగుమతిదారు దయ!

* * *

ఈ వారంలోనే కార్మిక సమావేశం జరిగింది ఇక్కడ కూడా వివాదాలే ఎక్కువ ప్రాముఖ్యం వహించాయి ఇవికాక క్రమ శిక్షణా స్మృతి ఉండనే ఉంది ఇవన్నీకాక, కార్మిక శాంతి ఒప్పందంపై తీర్మానం కూడా ఉంది

శ్రీ గుల్జారీలాల్ నందా—అంటే మన కార్మిక మంత్రి, వడ్డ తాపత్రయమంతా ఈ కార్మిక శాంతి ఒప్పందంపై తీర్మానాన్ని కాపాడ్డమే కాంగ్రెస్ పలుకుబడితో నడిచే భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు పక్షంకాని, కార్మిక నాయకు లంతా నిర్బంధ పొదుపు పథకం మీద సంపూర్ణంగా వ్యతిరేకులుగా ఉన్నారు పైగా ఆ పథకం కార్మిక శాంతి ఒప్పందపు తీర్మానంలో భాగం కాదని, కాజాల దని కూడా అన్నారు ఐతే ప్రభుత్వం చెప్పేదేమి టంటే ఈ నిర్బంధపు పొదుపు పథకాన్ని వ్యతిరే కించే ప్రతి పక్షీయులు ఆ ఒప్పందపు తీర్మానపు లోని ఆశయం, అవకాశాలను దృష్టితో ఉంచుకొని విమర్శించటం లేదని "దేశ సంక్షేమం దృష్ట్యా అవసరమైన పొదుపు పెంపును దేశంలోని కార్మికులకే అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఎక్కువ మొత్తాల పొదుపుకు వీలైయేటట్టుగా యజ మానులు, నిర్వాహక వర్గాలు తగిన సదుపాయాలు చేయాలి" అంతేకాక, దేశంలోని పనివారంతా కనీసం ఒక రోజు కూలీ ఐనా నెలకొక తడవ రక్షణ పొదుపు నిధిలోనో, నిర్బంధ పొదుపు పథకంలోనో మదుపు పెట్టాలని కూడా ఈ కార్మిక శాంతి ఒప్పందపు తీర్మానం కోరుతోంది "అందువల్ల నిర్బంధపు పొదుపు పథక మనేది ఈ రూపంగా కార్మిక శాంతి ఒప్పందపు తీర్మానంతో ఏకీభవిస్తున్నది సాలీనా 1500 రూపాయలకు తక్కువ ఆదాయం కలవారు ఈ పథకంలో చేరక్కరలేదు కనుక చాలా మంది కార్మికులకు ఇందువల్ల మంచి ఉపయోగం కలుగుతుంది అదికాక, ఈ పాటికే భీమా ప్రావి డెంట్ ఫండ్ పద్ధతులలో 11% జిల్వ చేసిన వారి ఆదాయం సాలీనా 1500—3000 రూపాయల మధ్య ఉంటే అట్టి వారు కూడా ఈ పథకంలో చేరరు"

ఇవన్నీ బల్లగుద్ది చెప్పేవారి మాటలు ఈ నిర్బంధ పొదుపు పథకం తయారయేటందుకు మూణ్ణెల్ల ముందు, అంటే నవంబరు 1962 లో ఈ కార్మిక శాంతి ఒప్పందపు తీర్మానం జరిగింది ఒకరోజు కూలి, ప్రతి కూలి ఇవ్వటమనేది బడ్జెటుకు ముందున్న జీవన వ్యయాలనుబట్టి నిర్ణయించటమైంది ఇటీవల అతి భారంగా పన్ను విధింపు వచ్చి పడ టంతో కూడ బెట్టటమే కష్టమైపోతోంది అందు వల్ల నవంబరు 1962 నాటికి ఉన్న ధరల ప్రమా ణాలకు నేటి ధరలను తీసుకుపోయే విషయం గూడ శాంతి ఒప్పందపు తీర్మానంలో భాగమని కార్మికు లంటున్నారు


మొత్తంమీద తేల్తున్న దేమంటే, కాంగ్రెస్ అనుకూలవర్గంవారు తప్ప, మిగిలిన కార్మిక ప్రతి నిధులందరు ఈ నిర్బంధ పొదుపు పథకాన్ని వ్యతిరే కిస్తున్నారు శ్రామికుల విషయంలో మాత్రం కార్మిక మంత్రి అటు శాంతి ఒప్పందాన్నీ ఇటు నిర్బంధ పొదుపు పథకాన్నీ వదులుకోవాలనే ఛాయ లాతోంది అందువల్ల మంత్రిగారు తాము చేయ గల్గిన పనులేవో చేశారు నిర్బంధ పొదుపు పథ కాన్నిగూర్చి చర్చించే అవకాశంగల, శాంతి ఒప్పందం ఆచరణ సంఘాన్ని నియమించారు అంతేకాక, జీవన వ్యయం పెరుగుతున్న కారణంగా, ఈ పథ కంలో పొదుపు వేయటానికి తమకుగల అశక్తతను కార్మికులు తెలుపుకోవచ్చని కూడా ఆయన ఆ సమా వేశంలో వెల్లడించారు

వ్యవసాయోత్పత్తుల మీద ప్రణాళికా సంఘం నియమించిన సంఘం నివేదిక పూర్తయింది. వ్యవసాయక ఉత్పత్తుల విషయంలో పని చేసే అన్ని వర్గాలను కలిపి వేయాలనే శ్రీ యస్. కె పాటిల్ అభిప్రాయాన్ని ఈ సంఘం కూడా బల పరచినట్లు తెలుస్తోంది వ్యవసాయ, నీటి వనరులు (పంట కాల్వలు) సమాజ వికాస శాఖలు మూడూ వ్యవసాయోత్పత్తులకే కృషి చేస్తున్నా, వీటికి వేరు వేరు మంత్రిత్వశాఖలున్నాయి అంటే శ్రీ పాటిల్ చేసిన ఈ సూచనవల్ల అటు వ్యవసాయోత్పత్తి లక్ష్యానికి, ఇటు ఉద్యోగాల లక్ష్యానికి పోటీ ఏర్పడు తుందన్నమాట. నెహ్రూగారికి అతి ప్రియ మైన సమాజ వికాసం పైన విమర్శ కూడా వుంది పరిశోధక సంఘాలు, నిపుణ మండలులు, అంచనాల సంఘం ఈ మహా కార్యక్రమాన్ని గత ఆగస్టులో నిర్వహించాయి అయినా రవ్వంత ఫలితం కూడా కన్పడలా! మాయా మాంత్రికుడు శ్రీ యస్ కె డే, రోజు రోజుకు అధికార రూపంగ ప్రతిష్ఠను పొందుతూనే ఉన్నారు ఆఖరికి ఫోర్డు సంస్థ కూడ ఆయనకి యోగ్యతా పత్రాన్నొకదాన్ని ప్రసాదిస్తే!

శ్రీ నెహ్రూగారి మనసు గుర్తించి, ప్రణాళికా సంఘం వ్యవసాయోత్పత్తులమీద పరిశీలనకు నియ మించిన ఉప సంఘం దేశంలోని వివిధ వ్యాపార సంస్థలు, వ్యవసాయోత్పత్తి పేరిట ఒక సహకార సంఘాన్ని ఏర్పరచాలని సిఫారసు చేసింది అలాగే కేంద్ర మంత్రివర్గం ఉన్నదనుకోండి, అది కూడ సహకారంతోటే నడుస్తుందిదనుకోవాలి ప్రధాన మంత్రి కార్యాలయం కూడా సహకారానికే ఉపయో గిస్తున్నారు అసలు టి. టి కృష్ణమాచారి మంత్రి త్వాన్ని కొత్తగా సృష్టించింది కూడా సహకారం కోసమే కదా ప్రణాళికా సంఘం సహకరించేం

—48 వ పేజీ చూడండి

పదవీ విరమణ చేసిన శ్రీ గాల్ బ్రెత్, రాయబారిగా పదవీస్వీకారం చేసిన శ్రీ చెస్టర్ బౌల్స్‌లు ప్రధాని శ్రీ నెహ్రూతో



మనమూ మన దేహస్థితీ

డా॥ గాలి బాలసుందరరావు

జఠరాశయంలో కేన్సర్:

(గత సంచిక తరువాయి)

జఠరాశయంలో ఉత్పత్తి అయిన ఒక పదార్థం ఆహారాదులలో లభించే విటమిన్ బి 12 ను ఆహరించుకోకపోతే పాండురోగం ఏర్పడుతుంది. ఈ జఠరాశయంలో ఉత్పత్తి అయ్యే ఆ పదార్థమును "అంతర్లభ్య వస్తువు" (Intrinsic factor అంటారు. ఇది తగినంత హైడ్రోక్లోరిక్ ఏసిడ్ ఉంటేనే, విటమిన్ బి 12 ను ఆహరించుకోగల వస్తువులను తగినంతగా తయారుచేయగలదు జఠరాశయంలో కేన్సరు ఏర్పడినప్పుడు అల్పామ్ల స్థితి యేర్పడుతుంది. ఈ అంతర్లభ్యవస్తువు (Intrinsic factor) ఉత్పత్తి క్షీణించిపోయి విటమిన్ బి 12 ఆహరింపబడదు విటమిన్ బి 12 లేకపోతే రక్తోత్పత్తి జరగదు. అందువల్ల, పాండురోగం ఏర్పడుతుంది. కేన్సరు లేకుండానే పాండురోగం ఏర్పడవచ్చును. కాని, జఠరాశయంలో కేన్సరు ఏర్పడిన తరువాత పాండురోగం విధిగా ఏర్పడుతుంది. సాధారణ వ్రణములతో బాధపడే వారిలో ఈ పాండురోగ లక్షణములు ఉండవు.

జఠరాశయంలో ఏర్పడిన కేన్సరు ఉపరి భాగం నుండి రక్తం కారుతూ ఉంటుంది. ఇల్లా పోయే రక్తపు పరిమాణం, వివిధ రోగులలో వివిధంగా ఉండవచ్చును. ఎక్కువగా రక్తస్రావం అవుతున్నప్పుడు రక్తనష్టంవల్ల ఏర్పడే పాండురోగం ఏర్పడుతుంది (Secondary Anaemia) లివరు సారం, ఇనుముతో తయారయిన ఔషధములు ఈ రక్తక్షీణతను కొంతవరకు నివారిస్తవి. రక్తనష్టం విపరీతమైనప్పుడు రక్తమునే ఎక్కించవలసి వస్తుంది.

కడుపు గాలితో బూరటెల్లి ఉండడం జఠరాశయ కేన్సరులో సాధారణ లక్షణము. ఇందువల్ల త్రేన్పులు వస్తూఉంటవి. ఈ త్రేన్పులు దుర్గంధ భూయిష్టములుగా ఉండవు. కాని, కొన్ని సందర్భములలో త్రేన్పు దుర్గంధ భూయిష్టమై ఉండవచ్చును. కాని, ఈ లక్షణం ఎప్పుడో కాని, కనపించదు. త్రేన్పులారంభించిన కొద్దికాలానికే వాంతులూ ఏర్పడతవి.

జఠరాశయము పై కొమ్ము హృదయానికి సమీపంగా ఉంటుంది. అది ఈసొఫేగస్ క్రింది అంతముతో కలిసిఉంటుంది. ఈ ప్రదేశంలో కేన్సరు అంకురించినప్పుడు, మ్రింగడం బాధాకరమై, మ్రింగిన వెంటనే వాంతి చేసుకోవలసి వస్తుంది. అది ఘనపదార్థమైతే మ్రింగడం మరీ కష్టమవుతుంది వాంతి కావడానికిముందు, వికారమూ, బాధా అంకురించి, వాంతి కాగానే సమసిపోతూ ఉంటవి. అయితే, జఠరాశయ వ్రణముల వల్ల కలిగే బాధ, వాంతి కాగానే పూర్తిగా అంతరించినట్లుగా, కేన్సరు—బాధ వాంతితో అంతరించిపోదు. వాంతిఅయిన పదార్థము కాఫీ—పొడుంరంగు కలిగి ఉంటుంది. ఎర్రనిరక్తం వాంతి కావడం సాధారణంగా జరగదు. పరీక్షార్థమై కడుపులోకి రబ్బరునాళమును పంపి బయటకు లాగిన జఠరరసములలో కొన్నింటిలోనయినా రక్తం కలిసి ఉండవచ్చును. ఎంత జాగ్రత్తగా ఆహార విధానమును నిర్ణయించినా, జఠరాశయ కేన్సరునుండి రక్తస్రావం జరిగి, ఆ రక్తం ఆహారంతో కలిసి, మలంద్వారా బయటికి పోక తప్పదు. కొన్ని రసాయనిక ప్రక్రియలవల్ల మలమును పరీక్ష చేసినప్పుడు అందులో జీర్ణరక్తపు (Occult blood) ఉనికిని నిరూపించవచ్చును.

కేన్సరు అతిశీఘ్రంగా పెరిగిపోయే కణితి. అందుచేత కొద్దికాలంలోనే జఠరాశయ కేన్సరు పెరిగి పైలోరస్ ద్వారమును కొద్దిగానో, పూర్తిగానో మూసి, ఆహార—గతికి ఆటంకం కలిగిస్తుంది. ఆ ఆటంకం స్వల్పమైనప్పుడు దానిని అధిరోధించడానికి జఠరాశయంలో కండరములు బలవత్తరంగా సంకోచించవలసివస్తుంది. ఆహారం ఎదుర్కొనే నిరోధం, దాని స్వభావమునుబట్టి ఉంటుంది. పీచుపదార్థం అధికంగా లేని వస్తువులు కొంత కష్టంమీద దాటిపోతవి. ఆటంకం అధికమైన కొద్దీ, కడుపులోనొప్పి, సాయంకాలం వాంతి కావడం ఏర్పడుతుంది. ఆటంకం పూర్తిగా యేర్పడినప్పుడు, జఠరాశయం సంకోచకశక్తిని కోలుపోయి, సాగిపోతుంది. ఆటంకానికి కారణమైన మాంసవృద్ధి, దుర్మాంసవృద్ధి కాకపోతే, వాంతి అయిన పదార్థం పుల్లగా ఉండి పుల్లత్రేన్పులు వస్తవి. అది దుర్మాంసవృద్ధి అయితే, వాంతి అయిన పదార్థము, త్రేన్పులు దుర్గంధ భూయిష్టములుగా ఉంటవి. ఆహారం, జీర్ణము కానందున సరిగా ఆహరింపబడదు. శరీరం శుష్కించిపోతుంది. పాండురోగం ఏర్పడుతుంది. చర్మం, ద్యుతినీ, మార్దవత్వాన్నీ, అకుంచనీయతనూ (Elasticity) కోలుపోతుంది. శరీరంలో కొవ్వు నిలవలు కరిగి ఎముకలు బయటపడతవి. కేన్సరు జీవకణములు లివరువంటి అవయవములలో జేరి, అక్కడ కేన్సరు ఏర్పడినప్పుడు కొద్దిపాటి జ్వరంకూడా ఏర్పడుతుంది. ఆ స్థితిలో కేన్సరు—రోగి,క్షయరోగిలా కనుపిస్తాడు.

ఉదర—పరీక్షలో, కేన్సరు ఆరంభదశలో ఉన్నప్పుడు ఏ ప్రత్యేకచిహ్నమూ కనుపించదు. కాని కేన్సరు పెరిగినతరువాత, కఠినమైనదీ, ఎగుడు దిగుడులు కలదీ, నొక్కితే నొప్పికలిగించేదీ అయిన కణితి చేతికి తగులుతూ ఉంటుంది. ఈ కణితిని పరగడుపున పరీక్షించినప్పుడు బాగా నిరూపించవచ్చు. కేన్సరు ఏర్పడిన ప్రదేశమును బట్టి ఈ కణతిని పెద్దదయిన స్ప్లీను అనో, పెరిగిన లివరు అనో అనుకోవచ్చు. ఈ విధమైన పరీక్ష వైద్యులు చేయవలసిన పని. కాని, అంతకుముందు ఉబ్బరంలేని ఉదరభాగాల్లో ఉబ్బరం ఏర్పడడమును ప్రతివారూ గమనించవచ్చును.


పైన వివరించిన లక్షణములు ఏర్పడి కొద్దిరోజుల్లో అంతరించకపోతే వెంటనే వైద్యుడి దగ్గరకు పోవడం అత్యవసరం. ఎక్సరే పరీక్షతోనూ జఠరరస పరీక్షతోనూ (F T. X) కేన్సరును అంకురావస్థలోనే సందేహించి తగిన చికిత్సతో ప్రాణాపాయములేకుండా చూడవచ్చును. అసాధారణమైన జీర్ణాశయ లక్షణములు ఏర్పడి, కొద్ది కాలంలో అంతరించిపోయినప్పుడల్లా, జీర్ణరస పరీక్ష చేసి, స్థూలంగానూ, సూక్ష్మంగానూ ఆ రసములను పరీక్షిస్తే, కేన్సరును చాలా ప్రారంభ దశలోనే కనుక్కోవచ్చును

కేన్సరు ముదిరి, ఇతర అంగములకు ప్రాకిన తరువాత అనేక లక్షణములు ఏర్పడవచ్చును. పెరిటోనియంలోకి పాకినప్పుడు,జలోదరము,(Ascitis) ఏర్పడవచ్చును. లివరులోకి పాకి, పెరిగినప్పుడు తీవ్రమయిన కామెర్లూ, జలోదరమూ ఏర్పడవచ్చును. ఊపిరి తిత్తులలోకి పోయినప్పుడు దగ్గు, ఆయాసమూ, కళ్లెపడడం ఏర్పడవచ్చును,

కేన్సరు ఉనికిని నిరూపించగలవారు, కొన్ని పరీక్షలు చేయుడమునకు కావలసిన పరికరములున్న నిపుణులు, కొన్ని పరిస్థితులలో 'సిఫిలిస్' (సవామేహము) నాలుగవ దశలో జఠరాశయంలో కణితి ఏర్పడి, కేన్సరు లక్షణములనే కలిగిస్తుంది. రక్త పరీక్షలో సిఫిలిస్ ఉనికిని నిరూపించవచ్చును. అందుకు తగిన చికిత్స చేస్తే జఠరాశయ లక్షణములు శీఘ్రంగా అంతరించిపోతవి. సుఖవ్యాధులు ఏర్పడిన రోగులు సిగ్గుపడకుండా వైద్యుడికి ఆ సంగతి తెలియజేయడం రోగనిరూపణలో చాలా సహకరిస్తుంది.

కేన్సరు రక్కస—పొదలాంటిది. రక్కస మట్టు వద్ద చోటల్లా రక్కస—పొద పెరిగినట్లు కేన్సరు జీవకణములు చేరిన ప్రతి అవయవంలోనూ కేన్సరు అంకురిస్తుంది. కేన్సరు ప్రక్క అంగములలోకి

56—వ పేజీ చూడండి



జరిగిన కథ

పద్మావతి తల్లి జయమ్మ అనుమతితో వాల్తేరు పోయి ఎమ్మెకి అప్లికేషన్ పెట్టి గుంటూరు వస్తూ బెజవాడలో భాస్కరం—నేస్తం పద్మావతి తన నేస్తం సురేఖను భాస్కరానికి పరిచయం చేస్తుంది. భాస్కరం పిన్ని జానకమ్మగారు కూతురు వసంత పెళ్ళిచేద్దామనీ, తర్వాత భాస్కరం పెళ్ళి చేద్దామనీ ప్రయత్నాలు చేస్తోంది. సురేఖవాళ్ళ దొడ్డమ్మగారిదీ బెజవాడే. చదువు వంక మీద భాస్కరం పెళ్ళికి విముఖత చూపుతూంటాడు. జానకమ్మగారి ముచ్చటవేరు. ఆమెకు అధికారం, ప్రేమా – రెండూ ఎక్కువ. ధనమ్మ రాఘవేంద్రరావులు వారి తమ్ముడు ముకుందరావుకు చేసుకోడానికి చూశారు. భాస్కరం విముఖతను పసిగట్టిన వసంత భాస్కరాన్ని నిలదీస్తుంది. జానకమ్మగారి బలవంతాన పెళ్ళిచూపులకని వెళ్ళి అక్కడ సురేఖను చూసి పాలాళుడైపోయాడు. ధనమ్మ భాస్కరాన్ని సురేఖను చేసుకోవాలని తీర్మానించుకుంటుంది. జానకమ్మగారు భాస్కరం విముఖతకు ఆరాటలియ్యి జాస్తుంది.

17

'పద్మావతి తనకు సీటు దొరికిందనీ తను వాల్తేరులో చదువు కుందికి జయమ్మగారంగీకరించిందనీ' ఉత్తరం రాసింది.

భాస్కరం ఉత్తరం చదవడం ముగించి మడత పెట్టి జేబులో పెట్టుకుంటూ ఉండగా, జానకమ్మగారు కాఫీ కప్పుతో వచ్చిం దక్కడికి.

"ఉత్తరం ఎక్కణ్ణించిరా ?" అన్న ప్రశ్న కామెకు అస్కారం యివ్వకూడదనే ప్రయత్నంలో, భాస్కరం వంరంభంగా దాన్ని జేబులో కుక్కుకుని "కాఫీ యిప్పుడే గదు ? పిన్ని తాగాను" అన్నాడు

"ఐతే భాస్ ..... నీ కలవు శైపోవచ్చేయిటు గదూ, ... వసంత చెప్పిందిలే" నన్నది.

"జానమ్మా ! వసంత పెళ్ళి పనులు అవీ చూడ్డానికి వీలుగా మళ్ళీ ఓ వారం రోజులుండి మా మాష్టారికి చెప్పి వస్తా" నన్నాడు.

కొడుకు మాటలకామె మొహం ఇంత పిసరు వికసించలేదు.

"నేనూ, మీ నాన్నగారూ మేమేం చేస్తాం ? అన్నీ వేం చూసుకుంటాము గాని .... నీ కళ్యాణం వంగతి తేల్చుకో నీవు .... "

ఆమె మరింత దగ్గరా వచ్చి భాస్కరాన్ని సూటిగా చూస్తూ వించున్నది.

కాఫీ ఒక్కొక్క గుక్క ఒక్కొక్క విషపు గుళిక లాగ మింగుతూ వూరుకున్నాడు భాస్కరం.

"చూశావురా ! ఆ రాఘవేంద్రరం ఎత్తు" అని నిట్టూర్చిం దామె. తిరిగీ అన్నది.

"అలగాడి దేముందిలే ? .... ఆ ముకుందరావు నీలాంటి మంకుపట్టువాడు కాదన్నమాట .... మొదట నీ పెళ్ళి విషయం తేల్చుకుని మాటయిచ్చి పుచ్చుకోవడం అవితే .... లటువించి తను కూడా ఈ లాంఛనాలన్నీ అడగాలనీ అతగాడి ఉద్దేశం .... "

"పిన్నీ ! వసంత పెళ్ళికి నేను బోలెడు ప్లాను వేసుకున్నాను. బోలెడు అట్టహాసంగా చేయాలని చిన్నవాటి ఫ్రెండ్సు మీకు తెలుసుగా, సోముడు ధీరుడూ అందరూ నీతో చెప్పమన్నారే !"

"సరిపోయింది. అసలు అది స్థిరమవ్వాలి గదా నాయనా ?" — ఆమె కాఫీ కప్పు నందుకుని వెళ్ళిపోయింది.

భాస్కరం మొహం వల్లగా కాంతి విహీనమయ్యింది. జీవితంలో ఎప్పుడూ పిన్ని తన నింత నిర్లక్ష్యంగా వదిలి వెళ్ళిపోలేదు.

తనేదో క్షమించరాని నేరమే చేస్తున్నట్టు జానకమ్మగారి అంతర్యంలో ముద్ర పడ్డదని గ్రహించడం భాస్కరానికి కష్టంకాదు.

బల్లమీదకి బుర్ర కొట్టుకుని "హే ! భగవాన్ ! తల్లిదండ్రులను సుఖపెట్టలేని యీ బతుకెందుకు ప్రసాదించావ్ ?" అని మథనపడ్డాడు.

అంతలో అతను ఉలిక్కిపడ్డాడు.

అవతలి గదిలో పిన్ని ఎవరినో ఆహ్వానించడం చావేసి కూచోబెట్టడం స్ఫురించేయి. చెవులు రిక్కించి ఉన్నాడు.

"పెళ్ళివారు చాలా సందడిగా, తీరిక లేకుండా ఉన్నారల్లే ఉంది." గాజుల సవ్వడితో మేళవింపుగా ఒక స్త్రీ కంఠం వినిపించింది.

"మరి సందడే అనుకో తల్లీ ! కాని ఏదీ మా భాస్కరుడు మంకుపట్టు పట్టేడూ ...."

ఆమె మాట పూర్తిచేసే లోగానే అవతలి కంఠం "ఏం ? వెళ్ళాలి మొగుడు కాబోయే పిల్లడు బాగోలేడంటాడా ? తనకు రాబోయే చిన్నది బాగులేదంటాడా ?" అన్నది.

"రెండూ కాదు .... వాడి చదువు పెద్దది కదా ? అమ్మ ...అది కాస్త ఎక్కడ పాడవుతుందోనని వాడి బెంగ .... అందుకని వెళ్ళి పెళ్ళి అవనీ, నా చదువు అవనీ అంటాడు .... ఐనా కాపోయినా .... నాకు యీ వసంత వెళ్ళిపోయాక యిల్లు బోసి పోదుటమ్మాయ్ ? .... మరో పిల్ల కోడలో, కూతురో యింట్లో మసులుతూ ఉండాలి .... నా కొడుకు, నా కూతురు .... అమ్మయ్య యిద్దరినీ సుఖపెట్టాము అని మా కనిపించాలి .... కానా ?" — అంటోంది పిన్ని.

భాస్కరం కణతలు నొక్కుకున్నాడు. తప్పకుండా ముకుందరావు కట్నం తనెంత అడిగితే అంత అడుగుదామనే ఉద్దేశంలో ఉండి ఉంటాడు. లేదూ... సురేఖ తనమీద పగ సాధించే ఉద్దేశంలో ధనమ్మగారిని ప్రోత్సహించి, తనొచ్చి విహాహమాడతానని ఉంటుంది. "ఛా! అలాకాదు సురేఖకి ఎందుకూ నామీద పగ" అనుకున్నాడు మళ్ళీ.

అవలీపాటికి సురేఖ పద్మకి ఉత్తరం రాసి ఉంటుంది ?

ఇవతల చెల్లి పెళ్ళి !

అవతల తన ప్రేమ !!

ధనమ్మగారి చేత కీలుబొమ్మ రాఘవేంద్రరావు. బహుశా ఆమె యీ ప్రధానం జరిగితే గాని ముకుందం పెళ్ళికి సహాయపడనని గట్టిగా చెప్పి ఉంటుంది.

డ్రాయరు లాగి పద్మావతికి ఉత్తరం రాయడానికని కలం తీశాడు.

ఏమిటి రాయడం ?

తప్పకుండా విశాఖపట్నంలో చదువు కుందికి రమ్మన్నాడు.

"తన చెల్లెలి పెళ్ళి స్థిరమైపోబోతున్నదనీ, అందుకు తనని అభినందించమనీ" రాశాడు.

సురేఖకి కూడా సీటు వచ్చే ఉంటుందనీ .... "ఆ అమ్మాయిని చదువయ్యే దాకా పెళ్ళి గొడవ ఎత్తవద్దని నువ్వు చెప్పకూడదూ ?" అంటూ పోస్ట్‌స్క్రిప్టు రాశాడు.

తిరిగీ ఉత్తరం మొదటినించీ చదువుకుందామని అందుకు ధైర్యంలేక మడిచి అంటించేశాడు.

విట్ఠూర్చాడు గాని నిశ్చింతగా మాత్రం కాదు.

ఆ ఉత్తరం దిండు క్రింద పెట్టుకుని—పక్క మీద సీలింగుకేసి చూస్తూ ఆలోచనల మడి గుండాల్లో పడిపోయాడు.

"అన్నయ్యా! ఆలోచన దేని గురించి బాబూ!" వసంత వచ్చి కర్పూరం బొమ్మలా నించున్నది.

"అరె! వసంతాలూ! నీ గురించేనమ్మా! పెళ్లికి ప్రయత్నాలు చేస్తున్నాను"—పొడిగా నవ్వాడు.

చెయ్యిజాచి ఆమెని ఆప్యాయంగా మంచం మీద కూచోబెట్టుకున్నాడు.

ఆపిల్ల సిగ్గు పడ్డది కాని ఆ కనుల లావణ్యం రంగు తరిగింది.

"నీవు అమ్మని చాలా బాధ ...."

భాస్కరం ఉలిక్కి పడ్డాడు.

"లేదు చెల్లాయ్! లేదు ...." అని అటు తిరిగి పడుక్కున్నాడు.

"నీకు యిష్టంలేని పని నేనూ చెయ్యను .... నాకీపెళ్లి వద్దన్నాయ్!" వసంత వెళ్లిపోయింది

భాస్కరం అట్నుంచి యిటు తిరిగేటందుకు కొన్ని క్షణాలు పట్టింది. కాని వసంత మాయమయ్యిందికి ఒక్క క్షణమే పట్టింది. లేకపోతే ఆమె కను కొలుకుల నిండా నిండిన నీళ్ళు అతన్ని రంపపు కోత కోసేవే .....

లేచి పచార్లు చేసేడు.

ఎదుట నిలువుటద్దంలో తన నిండు బొమ్మ అగపడుతూనే ఉంది.

"సరే! కార్యవాదినే అవుతాను .... సురేఖ నన్ను సాధించాలనుకుందా? పోనీగాని ... ఇటు పద్మ .... ఇటు వసంతా .... యిద్దరి ఆడ పిల్లల భవిష్యత్తును దుఃఖమయం చేయలేను" అనుకున్నాడు.

ఒక నిర్ణయాని కొచ్చినట్లు .... పద్మావతి ఉత్తరం తీసుకుని బయట పడ్డాడు. గబ గబ పడి వాడు ఏదో ఒక నిర్ణయానికి వచ్చినట్లు.

18

"ఐతే ఈమాట ధనమ్మకి చెప్పమన్నారు?" అని ప్రశ్న వేశాడు. రాఘవేంద్రరావు.

సుబ్బారావుగారు, జానికమ్మగారు ఇద్దరూ తల వూపారు.

"వారున్నూ పిల్లను చదివించుదా మనుకున్నారు ...మావాడు కూడా ఈ ఏడాది ఆఖరికి గాని ఎం.ఎస్సీ డిగ్రీ తీసికోవడు. అంచేత ఆ పిల్లదీ యీ పిల డూ ఇష్టపడటమనే షర్తుమీద తతిమ్మా లాంఛనా లన్నీ ధనమ్మగారి యిష్టం .... అప్పైని మా ఆవిడ యిష్టం .... ఇక మీరూ మేమూ అంటారా పెద్ద లుగా వచ్చి అక్షింతలు వేద్దాం ...." అన్నాడు సుబ్బారావుగారు.

"బావగారు ఎంత లౌక్యులు ...." ముసి ముసి నవ్వులు నవ్వేడు రాఘవేంద్రగారు "ఒకసారి అబ్బాయిచేత కూడా ఆ మాట అనిపించాలి."

"అంతా ఆడాళ్ళ నెత్తిన రుద్దీ తప్పుకు పోతూవుంటారు. మరి అబ్బాయి మాటే నా మాట లెండి" అని జానికమ్మగారు భర్తకేసి "అంతేనా" అన్నట్లు చూసింది.


చటుక్కున జ్ఞాపకం వచ్చినట్లు జానకమ్మగారు ఏదో సందేహం వెలిబుచ్చబోయింది. ఆమె తిరిగి ఉగ్గ బట్టుకుని వెనక్కి తగ్గడం రాఘవేంద్రం గమనించి "అదేమిటమ్మా! మీరేదో సందేహం వెలిబుచ్చ మన్నారు ...." అన్నాడు కించిత్ ఆందోళన వ్యక్తపరుస్తూ

"ఉహూఁ .... మరేమీ లేదు .... ఎంతైనా చిన్న దాన్ని మీరేమీ అనుకోనూ అంటే ఒక్కమాట .... మీరు ధనమ్మగారికి అప్పుడమ్మడి వరుస కాబోలు... ఆ పక్షంలో మా బిడ్డలకి వావి వరుసలు ...." అంటూ ఆమె నసిగింది.

నిజమే ఏడు తరాల వెనుకకి వెళ్లి చూసుకు రావాల్సిన విషయం సుబ్బారావుగారి విషయం యింత ఆలస్యంగా గుర్తించి నందుకు విచారించారు, ముఖ భంగిమలోనే దాన్ని వ్యక్తపరిచేరు కూడాను.

"అమ్మమ్మ! ఎంత మాట పురోహితుల సాయముతో, శాస్త్రాల ఆధారంతో వివరించాల్సిన విషయంకాదూ? ఏంటి! ... మీరు నమ్మండి .... మా గోత్రమే ఒకటి కాదే మరి .... ధనమ్మ గారిదీ నాదీ బాదరాయణమే .... మా ఆవిడ వేలు విడిచిన అప్పచెల్లెలుండేది శారదాంబ అని. ఆమె బావగారున్నూ ధనమ్మగారున్నూ ఇద్దరూ ఒకే గోత్రం గలవాళ్ళు ... ఇదా? తల్లీ మీ అనుమానం? చూశారా! నా తల నెరిసింది .... ఈ చిన్నమాట తట్టలే దంటారా?" అన్నాడు రాఘవేంద్రంగారు.

—43 వ పేజీ చూడండి



ఇరుగు - పొరుగు

సరిపల్లి విద్యావతీశాస్త్రి

ఇరుగు పొరుగులతో మంచిగా మసలుట అనే వ్యాసం పేరిట నా అనుభవాలను కొన్నిటిని వ్రాయాలని సంకల్పించి వ్రాను కొంటున్నాను. సహృదయులతో అర్థం చేసుకోగలరని ఆశ

మగవాళ్ల ఉద్యోగ రీత్యా మనం తెలుగు దేశంలో లోనే కాక ఏ ఇతర దేశాలలో (రాష్ట్రాలు) నైన ఉండుట తటస్థ పడుతుంది కొన్ని చోట్ల తెలుగు వారు చాలమంది ఉంటారు మరికొన్ని చోట్ల తెలుగు వారంటూ ఎక్కడైనా కన్పిస్తారా అనిపిస్తుంది. అటువంటి ప్రదేశాలలో ఇతర భాషల వారికన్నా మనకు తెలుగు వారంటే ప్రత్యేకాభిమానం ఉంటుంది ఏ భాషం వారికైనా వారి భాషల వారంటే ప్రత్యేకాభిమానం ఉండడం సహజము కదా!

ఇరుగు పొరుగులన తెలుగు వారుండవచ్చును పైవారూ ఉండవచ్చును ఎవరైననూ సరే మనం సౌమ్యంగా ఉండడం మనకు కావలసినది కొంత మంది అందరి తోనూ సహృదయంతో, ఆత్మీయంగా మెలగుతారు మరికొంత మంది ప్రతి చిన్న విషయానికి కలహ మాడి జగుప్స కలిగేలా ప్రవర్తిస్తుంటారు

నాకు తెలిసినంత వరకూ పై రెండు రకాలవారి గురించి వ్రాస్తాను రాయడంలో ఉద్దేశం అందరూ మొదట చెప్పిన విధంగా మెలగుటకు ప్రయత్నిస్తారనే ...

మంచయినా, చెడైనా వెనుక చెప్పుకోవాలి అంటారు మన పెద్దలు. నాకు పరిచయమైన రెండు కుటుంబాలు ఉన్నాయి ఒకరు తెలుగువారు ఇంకొకరు కాశ్మీరీ వాళ్ళు ఆ గృహిణులు అక్కచెల్లెళ్ల కన్న ఎక్కువ సన్నిహితంగా మెలగుతుంటారు చాలా రోజులయింది పెళ్లి అని ఒకమారు కాశ్మీరీ స్నేహితురాలింటికి వెళ్లాను ఆమె మామూలుగా కాఫీ తీసుకువచ్చి ఇచ్చారు వాళ్లకు టీ త్రాగడం లసలు అలవాటు. అందుకు నాకు ఎంతో ఆశ్చర్యం వేసి "ఏమండీ మీరు మదరాసీ వాళ్లు అయిపోతున్నారేమిటండీ" అని అడిగాను అందుకామె "మదరాసీ సోదరితో స్నేహం మమ్మల్ని మదరాసీగా మార్చేస్తుంటే మరేం చేయమన్నారండీ" అని ఆమె నవ్వుతూ సమాధానం చెప్పారు వాళ్లకు కాఫీ, ఇడ్లీ మొదలగునవి అంటే చాలా ఇష్టము మొదట ఆమెకు తయారు చేయుడము వచ్చేది కాదట, తెలుగామెతో స్నేహం కలసిన తరువాత అన్నీ ఆమె నడిగి నేర్చుకున్నారట ఈ విషయం విన్న తరువాత నాకు ఎంతో సంతోషం వేసింది వాళ్లింట్లో కాని, వీళ్లింట్లో కాని ఏ చిన్న ఫంక్షన్ అయినా వారిరువురూ కలిసే అన్నీ పనులూ చేసుకుంటారు సాధారణంగా వారు సౌత్ ఇండియన్స్‌ని మదరాసీ వాళ్లని కామన్‌గా పిలిచేస్తుంటారు అందుకు నేనిక్కడ తెలుగుకు బదులు మదరాసీ అని వ్రాశాను.

నాకు తెల్సినామె ఇంకొకరు ఉన్నారు వయసులో పెద్దయమే 'పిన్నిగారు' అని నేను పిలుస్తాంటాను చాలా మంచి మనిషి చిన్న వాళ్లతో చిన్న వారిలా, పెద్ద వాళ్లతో పెద్ద వారిలా మసలుకుంటారు ప్రతీవారితో ఎంతో ఆప్యాయంగా పలకరించి మాట్లాడుతారు నేనామెతో మాట్లాడినప్పుడల్లా నాకు ఆత్మీయులే గుర్తుకు వస్తారు. ఒక్కొక్కప్పుడు ఆత్మీయులు కూడా అంత సన్నిహితంగా ఉండరేమో అన్పిస్తుంది అవసర సమయాలలో ఎటువంటి సహాయమైనా చేస్తారు ఒకనాడు ఆమెకు తెలిసినామెను మరొకరిని తీసుకు మా ఇంటికి వచ్చారు వారిద్దరికీ బాగా పరిచయం ఉన్నది ఆమెతో పరిచయమయ్యాక మాటల సందర్భంలో మీరు ఎక్కడ ఉంటున్నారండీ అని అడిగాను దీనికి ఆమె "ప్రస్తుతం వీరింట్లోనే ఉంటున్నాను మావారు అత్యవసర పనిమీద పైవూరు వెళ్లవలసి వచ్చింది. నేను మా పని మనిషిని సహాయంగా ఉండమని చెప్దా మనుకున్నాను ఆ రోజు ఈమె మా ఇంటికి వచ్చారు విషయం తెలుసుకొని వీరింటికి వచ్చేసి ఆ పదిరోజులూ ఉండమన్నారు "మీకు ఇబ్బంది ఎందుకండీ, అనవసరంగా అన్నానే కాని వీరి ఆప్యాయతకి వెళ్లాలనే అనిపించింది అయినా వీరు ఒప్పుకోనూ కూడా లేదనుకోండి" అని వివరాలు చెప్పి, ఆ తరువాత అసలు వారు ఎక్కడ ఉంటున్నదీ చెప్పారు జాతి మత భేదాల్లేకుండా ఆ పది రోజులూ అత్యంతాత్మీయంగా మెలగడం నాకు చాలా ఆనంద దాయకం అయింది ఒకనాడు వీరి పంటి వానికి ఆటల్లో బాగా దెబ్బలు తగలగా పిన్నిగారే హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళి, ఇంకా చాలా సాయపడ్డారు పిన్నిగారికి స్వపర భేదాలు లేవు మన తెలుగు వనితలు ప్రతివారిలోనూ భేదములు మరచి ఇంత సన్నిహితంగా మెలగుతువ్వా

టెన్నిస్ రాణి!



వింబుల్డన్ టెన్నిస్ స్త్రీల ఛాంపియన్ షిప్‌ను మొట్టమొదటి సారిగా గెల్చుకున్న ఆస్ట్రేలియా వనిత మార్గరెట్ స్మిత్ తాను గెల్చుకున్న ట్రాఫీని సగర్వంగా చూపెడుతున్నది.

లంటే వనితాలోకం అంతా గర్వించదగ్గ విషయం. అసల భారత వనితయే ఇంత కదా !

ప్రతివారితోనూ మంచిగా మసలుతున్న పిన్ని గారే ఆ ఇంట్లో మరొకామెకు విరోధి అయి పోయారు.

ఇక్కడ కొంచెం 'సూర్కిలా' గురించి చెప్పాలి. ఇక్కడ ఇళ్ళు దొరకడం చాలా కష్టం. దొరికినా రెండేసి కుటుంబాలకు ఉమ్మడిగా ఒక ఇల్లు దొరుకుతుంది. అదయినా చాలా కాలానికి. ఇల్లు పూర్తిగా ఒకరి పేరున వచ్చేసరికి మూడు నాలుగు సంవత్సరాల పైనబడుతుంది.


పిన్నిగారి కుటుంబం, ఇంకోరి కుటుంబం ఒక ఇంట్లోనే ఉంటున్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో (రెండు కుటుంబాలు ఒకే ఇంట్లో ఉండవలసి వచ్చినపుడు) కలిసి మెలిసి సరదాగా ఉంటే ఎంతో బాగుంటుంది. చిన్న చిన్న విషయా లలో, పొరపొట్లు, అభిప్రాయ భేదాలూ వచ్చి నప్పుడు సర్దుకుపోతే ఏ బాధా లేదు. కాని ఒకరు ఎంత సర్దుకు పోతున్నా రెండో వారు కలహానికి వస్తే అవతల వాళ్ళకున్న సహనం కాస్తా కుంటుబడుతుంది. పిన్నిగా రెంత సర్దుకున్నా ఆ ఇంట్లో ఉన్నామె ప్రతి చిన్న విషయానికీ జట్టీ పెడుతుంది....

ఒకమారు వాళ్ళింటికి వెళ్ళినప్పుడు, పాపం పిన్ని గారెంతో బాధపడుతూ "చూడమ్మా! పెద్దా చిన్నా అనే తారతమ్యం లేకుండా ఏం మాట వస్తే ఏటికి, అంతే అనేస్తుంది, ఎవరు వచ్చినా సరే 'ఏమండీ మీ ఇంట్లో ఆమె ఎవరితోనూ మాట్లాడరా' అని అడగడమే — వారికి ఏమని జవాబు చెప్పను ? సిగ్గనిపించదూ ? ఇవతల వారు మాట్లాడి నపుడు ఆమె కూడా కనీసం జవాబైనా చెప్పాలి కదూ ! ఆమెది అదొక స్వభావమమ్మా, నేనూ వేగలేక మాట్లాడుట, ఎంతో అయిష్టంతో, మానుకున్నానమ్మా" అని చెప్పారు. దీన్నించి ఆమె ఎంత బాధ పడుతున్నారో కదా అని అన్పించింది

సంక్రాంతికి పసుపు కుంకుమ పంచిపెడదామని వాళ్ళింటికి వెళ్ళాను పసుపు కుంకుమ ఇచ్చివేసిన తరువాత ఏమండీ, వీలు చూచుకొని మా ఇంటికి ఒకసారి రండి, ఇక్కడకు దగ్గరే మా ఇల్లు అని చెప్పాను. వెంటనే ఆమె "మాకు ఎవరిళ్ళకూ రావ డం అలవాటు లేదు" అనిచురుకు చురుకు అంటు కునేట్లుగా జవాబిచ్చారు. చిన్న నేను 'షాక్' తిన్నట్లు బాధపడ్డాను. నాకు చాలా కష్టమనిపించింది. దీనికి కూడా ఆమె కించిత్తు బాధ పడలేదు. రావడానికి ఇష్టంలేనపుడు వినయంతో కారణాలతో చెప్తే ఎంతో బాగుంటుంది కదా !

ఒక్క సమాధానముతోనే నాకు ఎంతో కష్ట మనిపించింది, అటువంటిది నిత్యమూ పిన్నిగారు ఎంత బాధ పడుతున్నారో కదా అని అనుకున్నాను. ఆమె ఒక్కరే కాదు, ఇటువంటి వాళ్ళను మరి కొంత మందిని కూడా చూడ్డం తటస్థించింది. చాలా విచారం కలిగింది కూడాను.

"నొప్పింపక తానొవ్వక...." అనే పద్యంలో చెప్పినట్లు ఎదుటి వారి మనసు నొప్పించ కుండా, తాము బాధపడకుండా తన గురించి ప్రతి వారూ మంచి అనుకునేట్లు మంచిగా మసలుకుంటే ఎంతో బాగుంటుంది కదా."



అబద్ధాలు

ఉదయానే బట్టలు వేసుకుని బజారుకు వెళ్ళటానికి వీధిలోకి రాబోవుసరికి "బాబూ ధర్మం" అని బిచ్చగాడు అడుగుసరికి "లేవు పోరా" అంటాం అక్కడ నిజం చెప్పినా వాడు చేసేది లేదు. కాని నిజం చెప్పం. ఇలాంటివి కొన్ని ఒదిలే సేరు లేకపోతే ఇంకా బాగుండును.

రాధ (అనకాపల్లి)

* * *

ప్రభావతిగారు కొన్ని సమయాలలో అబద్ధాలు వాడాలని వ్రాశారు. ప్రారంభంలో ఎక్కువగా ఉపయోగించు కొంటున్నారు. 'ఈ మాటలని' కూడా అన్నారు. మొత్తానికి వ్యాసం బాగా ఉంది ఇది కూడ అబద్ధం అని అనుకొనేరు. కాదు. నిజంగా నిజం.

గంధం సంజీవని (రాజమండ్రి)

* * *

'కనీసం అనవసరంగా అబద్ధాలాడటమైనా మానితే. ..' అని వారు వ్రాసినదానితో నేను పూర్తిగా ఏకీభవించలేకపోతున్నాను. ఏ మనిషీ అనవసరంగా అబద్ధాలాడటు మనేది ఎక్కడా జరుగదు. కనీసం తనను గురించి, పలుగురూ గొప్పగా తలంచాలి అనే ఉద్దేశ్యంతో, ఏ వ్యక్తి అయినా తనకు లేనిదాన్ని గురించి అబద్ధం చెప్పినప్పుడు అది గూడ 'అనవ సరం' క్రింద రాదనుకొంటాను.

కుమారి యస్ వసుంధర, (కోవూరు)

* * *

పెద్ద, పెద్ద వాళ్ళందరూ ఇలా అబద్ధాలా ఆడుతున్నారంటే వినేదానికే అసహ్యంగా ఉంటుంది. వాళ్ళకి, వాళ్ళ ఆత్మపరిశీలన చేసుకుంటే ఎంతో సిగ్గుగా తోస్తుంది. అబద్ధాలు చెప్పి మనకేమి ప్రయోజనం అని తెలిసికొంటూ, గొప్పకే చెపుతారు కొంతమంది. రచయిత్రి బాగ విడమర్చి వ్రాశారు.

వి. కన్యాకుమారి (పెరంబూరు)

* * *

కొన్ని సమయాలలో అబద్ధాలు ఎంతో మేలు చేస్తాయి. కాని చిన్న, చిన్న విషయాలకు అబద్ధ మాడడము బాగుండదు. ఈ అలవాటు మాను కోవాలి. నిజమే కాని ఈ రోజుల్లో అబద్ధాలాడ కుండా ఒకరితో మంచిగా ఉండడము అసంభవము.

కే. ప్రేమలత, ఉమాదేవి (కరీంనగరము)

* * *

ఈ (రాకెట్) కాలములో ఎవరూ సత్య హరి శ్చంద్రులు ఉండలేరు. ఒక్కొక్కసారి మంచి కొరకే అబద్ధాలాడవలసి వస్తుంది. ఒక్కొక్కసారి అబద్ధము చెప్పలేకపోతే మనమే చిక్కు పడవలసి వస్తుంది లేదా ఎదుటి వాళ్ళు బాధ పడవలసి వస్తుంది.

మా ఇంటి వద్ద ఒకావిడ ఉంది లెండి. ఆవిడ అస్తమానం ప్రయోగించే అస్త్రము అబద్ధాలు పిల్లలు ఎదుటే తల్లులు అబద్ధాలు అసత్యాలు పలుకు తుంటే తెలివిగల పిల్లలయితే ఆశ్చర్యపడతారు. తల్లి పోలిక ఉన్న వారయితే వారు కూడా అభ్యాసము చేస్తారు. మా అత్తయ్య ఉంది. ఆమెకు అబద్ధాలు చెప్పడము అలవాటుగా మారి పోయింది. దాని వలన ఎన్నో, అనర్థాలు, తెగదల్లు జరిగినవి. ఇప్పుడు ఆమెను ఎవరూ లెక్కచేయరు.

సోదరి (అనంతపురము)

* * *

ఈ అబద్ధాలు అన్నవి మనిషికి అంటు రోగం వంటిది. ఇవి చిన్నప్పటి నుంచి బాగా ప్రాక్టీసు చేస్తుంటారు (కొందరు). కొంతమంది అమ్మ లక్కలు ఈ అబద్ధాలను ఒక పుట్టగా తయారు చేసి ఎక్కే గుమ్మం ఎక్కుతూ, దిగే గుమ్మం దిగుతూ ఒకరి మాటలు ఒకరికి అంటగిడుతూ అవి ఎంతో సత్యమయిన మాటలుగా చెబుతారు. వాళ్ళు చెప్పిన మాటలు అసత్యములని విని పూరుకుంటే బాధ లేదు. కాని ఆ అబద్ధాల మాటలే పట్టుకొని వాళ్ళ మీదకు యుద్ధానికి వెడితే చాలా ప్రమాదాలు జరుగుతూ ఉంటవి. ఈ జాడ్యం స్త్రీలలోనే కాదు. పురుషులలో కూడా ఉంటుంది. మన ఆత్మ రక్షణకు చిన్న అబద్ధం ఆడితే ప్రమాదం లేదు కాని ప్రతి విషయమునకు అబద్ధం ఆడితే అది ఎంతో ప్రమాదానికి దారితీస్తుంది

కె. సుజాత (మోరి)

తమలపాకులు

తమలపాకులు విల్వ ఉండటానికి వచ్చేది శ్రావణ మాసము కదా అందరూ శ్రావణ మాస ములో నోములు నోచుకుంటారు.

శ్రావణ మాసము నాల్గు వారములు అందరికి తమలపాకులు అవసరం బస్తీలలో ఎప్పుడూ తమలపాకులు ఉంటాయి.

బాగా పల్లెటూళ్ళలో తమలపాకులు దొరకవు. కొన్ని పల్లెటూళ్ళలో తమలపాకులు ఉంటాయి. దగ్గరలో ఉన్న బస్తీ, పూరువెళ్ళి తమలపాకులు తెచ్చుకోవాలి. ప్రతీ వారం బస్తీ వెళ్ళి తెచ్చుకోవ



ఎంత సరదాగా వుంది!

ప్రతి దుకాణములోను

పిల్లల కొరకు ఆహారము—గ్లాక్సో

ఎంతో ఎక్కువగా

పేర్చబడి వుంది.

ప్రతి దుకాణములోను ప్రతి పట్టణములోను

'సులభముగా దొరుకుతోంది'

అని అమ్మ చెప్పింది

ఇంకా మీకు తెలుసునా

గ్లాక్సోతో నేను బలముగాను

ఆరోగ్యవంతముగాను

పెరుగుతానని.

ఇంతకన్న మంచిది ఏది వుంది!

గ్లాక్సోలో, ఇంచుమించు తల్లి పాలలో వుండే గుణాలన్నీ వున్నాయి. మీ బిడ్డ బలముగాను ఆరోగ్యవంతముగాను పెరుగుటకు కావలసిన వన్నీ వున్నాయి. గ్లాక్సో బేబీ పుస్తకం ఉచితప్రతి(తెలుగులో) 50 న.పై (తపాలా ఖర్చుల నిమిత్తం) గ్లాక్సో, వుడ్స్ రోడ్, మద్రాస్-2 ఈ చిరునామాకు పంపండి.



గ్లాక్సో—పసి బిడ్డలకు సంపూర్ణ పాల ఆహారము

టము అంటే కష్టము. అందుచేత నేను చెప్పేది ఏమిటంటే మనకు ఎన్ని మోదలు తమలపాకులు కావాలి అంటే అన్ని ఒకేసారి తెప్పించుకోవాలి సర్వ సాధారణముగా అందరిళ్ళలోను. బావులుంటాయి. కదా. మంచి ఆకులన్నీ ఏరి బావిలో వేసెయ్యాలి ఆలా బావిలో వేస్తే చాలారోజులు ఉంటాయి. పొడైపోవూ అలా చేసి చూడండి. ఎప్పుడు తమలపాకులు కావాలి అంటే అప్పుడు బావిలో చేదవేసి తీసుకోవచ్చును.

బాగా పల్లెటూళ్ళలో ఉన్నవాళ్ళకి ఈలా చేయటం మంచిది. అని వ్రాసినాను.

భానుమతి (కిర్లంపూడి)

చిట్కాలు

ముఖ్యముగా గృహిణులకు పనికివచ్చే చిట్కాలు వ్రాశారు. వారు వ్రాసిన మూడు ముఖ్య విషయాలు ప్రతి గృహిణి తెలుసుకొని ఉంటే మంచిది. గృహిణులకు పనికివచ్చే చిట్కాలు తెలుపుతారని ఆశిస్తున్నాను

శారద (కావలి)

వనితావాణి

వంటలు

మీ పత్రికలోని 'వనితాలోకం' ఎల్లప్పుడు మాకు ఎంతో ఉపయోగకరమైన వ్యాసములను, వంటలను తెలుపుతూయున్నందున ప్రతి వారము పత్రికకై ఎదురుజూస్తూ యుంటాము.

మీరు మీ పత్రిక ద్వారా దయయుంచి కూరగాయల పలావు (విజిటబుల్ పలావు) చేయు విధానము పంప ప్రార్థన.

ఎం. సులోచన, ఎల్. సుశీలమ్మ (వెల్లూరు)

సన్నబడుటకు

వనితాలోకంలో విశాఖగారు లావుపాటివారు సన్నబడటానికి ప్రొద్దుటే ఒక గ్లాసు నీళ్లలో నిమ్మపండు పిండి చక్కెర లేకుండా త్రాగమన్నారు. పరగడుపునే త్రాగవలెనా, లేక కాఫీ టిఫిన్ తీసుకొన్నాకైనా త్రాగవచ్చునా ఎన్నాళ్లకు గుణం కన్పడేదీ తెలుప కోరుచున్నాను.

కోగంటి పద్మావతి (తెనాలి)

ప్రథమ చికిత్స

నిజంగా ప్రతివనితా కూడా ప్రథమ చికిత్స గురించి తెలిసికొని యుండడం చాలా అవసరం. ఇదివరలో శ్రీ సామ్రాజ్యంలక్ష్మి వరసంపాదావుగారి "డాక్టరు వచ్చేలోగా ఏం చెయ్యాలి" అన్న పుస్తకం చదివేను. ఈ పుస్తకం ప్రభుత్వ బహుమతి పొందింది కూడా. దానిని 14 భాషలలో అనువదిస్తున్నారు. ఇటువంటి విజ్ఞానాత్మకమైన వ్యాసం అందించిన పైవ్రశ్రీ గారికి నా ధన్యవాదాలు.


శ్రీమతి పాలంకి సత్యవాణి (కాంటే)

ముఖములో రోమనివారణ

పి. రోహిణిగారు "ముఖంలో పెరుగు, రోమ నివారణ" కోసం పసుపు పిండి ఉపయోగించమని వ్రాశారు. నేను వారు వ్రాసిన విధంగా ఇంతకు ముందు ఒక నెలరోజులు ప్రయత్నించి చూశాను. ఏమి ఫలితం కనుపించలేదు రోమ నివారణ గురించి ఇంకేదయిన వైద్యము 'వనితావాణి' ద్వారా ప్రచురించ గోరుచున్నాను.

రామలక్ష్మి (విశాఖపట్నం)





శకుంతల గురించి నాకు తెలిసినంత వరకూ వ్రాస్తాను

మావయ్యకి యిద్దరాడ పిల్లలూ, ఒక మగపిల్లవాడూను. మావయ్యకీ మాకూ బంధుత్వం నా చిన్నతనంలోనే దూరమయ్యింది. మా రెండు కుటుంబాల మధ్యా పెద్దన్నయ్య పెళ్ళిలో తగాదా వచ్చింది. చినికి చినికి గాలివానలా, ఆ తగాదా పెద్దదై ఈ నాడేమో ఆ యింటిమీది కాకి మా యింటిమీద వాలడమే గొప్ప నేరంగా పరిణమించింది.

అనసూయమ్మ మావయ్యగారి పెద్దమ్మాయి. ఆమెకి అన్నయ్యతో పెళ్ళి చేద్దామనుకున్నారు మొదట్లో. ఇంజనీరింగు పూర్తిచేసి వచ్చిన అన్నయ్య ఆ పెళ్ళి వొద్దన్నాడు. ఆ మాటే నాన్న మావయ్యతో చెప్పేరు. అన్నయ్య మనస్సుని మార్చేందుకు నాన్న ప్రయత్నాలేవీ ఫలించలేదు.

దాంతో నాన్న మీదా ఆయన వ్యక్తిత్వం మీదా మావయ్య విరుచుకుపడ్డారు. 'పిల్లల్ని అదుపులో పెట్టలేని నీ పెద్దరికం తగులంగనా' అని దెప్పి పొడిచేవారు. నాన్న అభిమానం దెబ్బతిన్నది. మావయ్యతో కలహం తప్పనిసరైంది.

ఈ కలహానికి ముఖ్యమైన కారణం అన్నయ్య. అయితే దీన్ని అప్పుడూ యిప్పుడూ గూడా పట్టించుకోలేదు వాడు. అంతస్థుని ఎక్కబోతున్నాడు. పైకి పోయేందుకు చేయూత కావాలి ఆ అవకాశం రేణుక వొదిన వాళ్ళవల్ల తప్పకుండా కలుగుతుందనే ఆశ వాడికుంది పైపెచ్చు వొదిన వాళ్ళ అన్నయ్య వాడికి ప్రాణమిత్రుడూ సహపాఠీను. వొదినగారి నాన్నగారు 'మినిస్ట్రీ'తో సంబంధమున్న వ్యక్తి ఏవిధంగా చూచినా అన్నయ్యలాటి వాడికి రేణుక వదిన తగిన వధువు.

నిజమే .... తన శ్రేయస్సుకీ, సుఖానికీ తనే మెట్లు వేసుకోవాలి. ఎవరు కాదన్నా ఈ ప్రయత్నాలని విరమించకూడదు. అన్నయ్య చేసింది మంచిపనే!

ఒకనాడు అన్నయ్య మాటని కాదనలేని నాన్న నన్ను చులకన చేశారు. తన సుఖంకోసం అరాటపడిన అన్నయ్య నా మనసుని శాసించి నా సుఖాన్ని దూరం చేశాడు. ఇదెక్కడి న్యాయం ? మా యింట్లో అన్నయ్యకున్న పాటి అధికారం నాకు లేదా ? నాన్నకి అన్నయ్యొక్కటే, నే నొకటేనా ?

శకుంతలతో నాకు పరిచయం కలుగకపోతేనే బావుండేది. కాలేజీ చదువుకోసం బందరు వెళ్ళాను. అక్కడే మావయ్యవాళ్ళు కాపురం ఉంటున్నారు. మావయ్య రిటైరయ్యారు. భాస్కరం బావ ఆవూళ్ళోనే ఉద్యోగం చేస్తున్నాడు. మావయ్య వాళ్ళు 'లేనివాళ్ళేమీ' కాదు. ఆ వూళ్ళో రెండు ఇళ్ళూ, చుట్టుపక్కల పొలాలూ ఉన్నాయి

నేను చదువుకునేందుకు వెళ్ళేముందు నాన్న హెచ్చరించేరు గూడాను.

'నువ్వు వెళ్ళేది బందరు. ఆ వూళ్ళో మనకి గిట్టనివాళ్ళు చాలామంది ఉన్నారు. వెనకా ముందూ ఆలోచించిగానీ ఏపనీ చెయ్యకు. చదువు జాగ్రత్త'

తల వూపి వచ్చేశాను.

కాలేజి హాస్టల్లో ఉండి చదువు ప్రారంభించేను. సంవత్సరం ఏ గొడవా లేకుండా జరిగింది. శ్రద్ధగా చదివి అటు తోటి విద్యార్థులతోనూ యిటు క్లాసు లెక్చరర్లతోనూ 'మంచి' అనిపించుకున్నాను.

ఇక్కడే ఒక చిత్రమైన మలుపు తిరగవలసి వొచ్చింది. ఆ ఏడాదే శకుంతల కాలేజీలో చేరింది. ఆపిల్ల కాలేజీలో చేరినట్టు నాకు రెండు నెలల తర్వాతగానీ తెలిసింది కాదు ఒకనాడు సినీమా థియేటర్లో కనుపించి అడిగింది శకుంతల.

"ఎంతకాలమని తప్పించుకు తిరుగుతావ్ బావా!"

తల కొట్టేసినంత సిగ్గనిపించింది. ఏమి మాటాడలేకపోయాను.

శకుంతలను తప్పించుకు తిరగడం నా చేత కావడంలేదు. శకుంతల పని గట్టుకుని పలుకరించేది. తమాషాగా మాటాడేది. ఇంటి విషయాలూ, స్వంత విషయాలూ అడుగుతుండేది. ఆడపిల్ల కున్న పాటి చొరవ నాకు లేదు.

ఒక్కోసారి అనుకునేవాడిని.

"చూడు శకుంతలా! నువ్విలా నాతో మాటాడటం, నన్ను పలుకరించడం ఏమీ బాగోలేదు అవతల మీ నాన్నకీ మా నాన్నకీ బద్ధ విరోధమన్న సంగతి మరచిపోకు."

అని శకుంతలతో గట్టిగా చెప్పేద్దామనుకునేవాడిని. అందుగ్గూడా నాకు ధైర్యం చాలేది కాదు.

వస్తుథా నాది పిరికి మనస్తత్వం. అందుచేతనే— అడుగడుగునా యింతమంది నాపైన అధికారం చెలాయించేరు. నన్నొక గంగిరెద్దులా తయారు చేశారు.

శకుంతల అనేది—

"ఎప్పుడో ఒకసారి మీ యింటికి స్వయంగా వొచ్చేస్తాను. ఆ అవసరం ఎలాగో కలుగుతుంది. మనం బంధువులం బావా! ఎడమొహం పెడమొహం పెట్టుకు తిరగవలసిన ఖర్మం మనకేమిటి చెప్పు."

ఏమని చెప్పను?

ఒకసారి అన్నయ్య నాకోసం వచ్చాడు. రోజంతా హాస్టల్లోనే గడిపాడు. ఆ సాయంత్రం మేమిద్దరం బజారు వెడుతూంటే శకుంతల రిక్షామీద కనుపించింది. మమ్మల్ని పిలిచి ఆపింది. అన్నయ్యను పలుకరించి 'కులాసానా బావా!' అని అడిగింది.

అప్పుడు అన్నయ్య మొహంలో కొట్టొచ్చినట్టు కనుపించిన తత్తరపాటు చూచి తీరవలసిందే. బిక్కమొహం పెట్టి తలూపి వొస్తామని చెప్పి నడక వేగం పెంచేడు. అన్నయ్యని అనుసరించేను. దార్లో అన్నయ్య అడిగాడు.

"ఏంరా? ఏమిటీ వరస?"

"శకుంతల మా కాలేజీలో చదువుతోంది. నాకు జూనియర్."

"ఉహూఁ .... అలాగా ... జాగ్రత్త సుమా!"

—హుఁ .... జాగ్రత్త! శకుంతల ఒక ఆడపిల్ల. మావయ్య కూతురు సరదాగా మాటాడే మంచి స్నేహితురాలు. అన్నయ్య కళ్లకి ఆ అమ్మాయి అంత ప్రమాదకరంగా కనిపించడమేమిటీ? పైగా— జాగ్రత్త అని హెచ్చరిక గూడానా? నవ్వుకున్నాను.

ఆ తర్వాత ఆ రోజు అన్నయ్య వెళ్లిపోయాడు వాడు వెళ్లిన నాలుగు రోజులకి నాన్న దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది దాన్లో మావయ్యకీ తనకీ జరిగిన కలహం గురించీ, మావయ్య వాళ్ల వంశం గురించీ, చివరికి భాస్కరం బుద్ధులు గురించీ చాలా రాశారు చదివి ఊరుకున్నాను.

రోజులు నెలల్లో పడ్డాయి ఎందుచేతనో శకుంతలతో పరిచయం తుంచుకోవాలనిపించడం లేదు

ఒక ఆదివారం మిట్ట మధ్యాహ్నం శకుంతల మా హాస్టలికొచ్చింది. కాసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత—

"ఇప్పుడు నీకో చక్కటి కబురు చెప్తాను. వింటావా బావా?" అన్నది

తలూపాను.

"విన్న తర్వాత నే చెప్పినట్లు చెయ్యాలి. చేస్తావా?"

"చేస్తాను."

"మరి మాటివ్వు."

"అలాగే చెప్పరాదూ."

"ఈనాటి సాయంత్రం నా పుట్టినరోజు పండగ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఒక చిన్న పార్టీ యివ్వదలిచాము కావున తాము బంధుమిత్ర సపరివారంగా విచ్చేసి మమ్మల్ని ఆనందింప ప్రార్థిస్తున్నాము" అన్నది చమత్కారంగా.

శకుంతల హాయిగా, ఆనందంగా పుట్టినరోజు పండగ చేసుకుంటున్నదంటే నాకూ సంతోషమే. కానీ — వాళ్లింటికి వెళ్లి ఆ ఆనందంలో పాలు పంచుకునే భాగ్యం నాకు లేదు. అందుకే అన్నాను.

"నా శుభాకాంక్షలెప్పుడూ ఉంటాయి. కానీ శకుంతలా! మీ యింటికి రాలేను."

శకుంతల తల వంచుకున్నది. నేలను చేత్తో రాస్తూ

"ఎందుకీ పగ బావా! జరిగినదంతా మరిచిపోతే ఎంత బావుంటుందో ఆలోచించు."

" .... "

"చనువు తీసుకుని ఈమాట అంటున్నాను. నువ్వు మా యింటికి వొస్తే ఆ తర్వాత మీ నాన్న నీ మొహం చూడరనేగా నీ దిగులు. ఆయనకి జవాబు చెప్పలేని అసమర్థుడివా బావా! పోనీలే .... నేను మీ మావయ్యను కూతురిని గాననుకో. ఒక స్నేహితురాలిని. స్నేహానికి విలువ యిచ్చేవాడివైతే మా యింటికి వొస్తావ్. ఇంక నే చెప్పేదేమీ లేదు. తర్వాత నీ యిష్టం. వొస్తాను." అనేసి వెళ్లిపోయింది శకుంతల.

చాలాసేపు ఆలోచించి ఓ నిశ్చయానికి వచ్చాను.

బజారు వెళ్లాను. శకుంతల కోసం గీతాంజలి కొన్నాను. తర్వాత హాస్టలుకొచ్చి స్నానం గట్రా ముగించి మావయ్య వాళ్లింటికి వెళ్లాను.

నన్ను చూడగానే శకుంతల మొహంలో వెయ్యి దీపాలు వెలిగాయి. మిత్రురాళ్లతో మాట్లాడుతున్నదల్లా మాటలాపి గబగబా లేడి పిల్లలా పరుగెత్తుకుంటూ వచ్చి నా ముందు నిలబడి—

"చాలా సంతోషం బావా! నిజంగా నువ్వెంత మంచివాడవనీ" అన్నది ఆనందంగా.

జాలి కలిగింది. వెర్రిపిల్ల! ఇంత మాత్రానికే ఎంత మురిసిపోతుందో! ఆవెంటనే నాన్నా మావయ్యలమీద కోపమూ కలిగింది.

శకుంతల నా చేతిలోంచి పుస్తకం లాక్కుంటూ "ఇది నా కోసమే తెచ్చావు గదూ!" అన్నది.

తలూపాను.

నన్ను ఆమె అక్కడికి వొచ్చిన వాళ్లందరికీ పరిచయం చేసింది నిజానికి వాళ్లలో చాలామంది నాకు మునుపే తెలుసును. నాకు తెలుసునని శకుంతలకీ తెలుసు.

ఆమె హడావిడి చూస్తూంటే నవ్వు పుట్టుకొచ్చింది

—ఆరోజున శకుంతల యింటికి వొచ్చి వాళ్లలో శోభనాద్రీ, మధుసూధనం యిద్దరూ ఉన్నారు. ఈ కథలో వీళ్ల అవసరం ఎంతైనా ఉంది కాబట్టి, ఆ యిద్దర్నీ పరిచయం చేయడం భావ్యమనుకుంటాను.

శోభనాద్రి అప్పుడు బి. ఏ. ఫైనలియర్ చదువుతున్నాడు. విద్యార్థి సంఘానికి అతను అధ్యక్షుడు. చక్కటి వక్త. అతను ఆ రోజుల్లోనే చాలా మంచి కథలు రాస్తుండేవాడు. అతని కథల్ని ప్రత్యేకంగా మా కాలేజీవాళ్లు మెచ్చుకుంటూండేవాళ్లు. అతనంటే చాలామందికి గౌరవభావ ముండేది అతను మాకు దూరబ్బంధువని నాకు అక్కడే తెలిసింది.

పోతే—మధుసూధనం. అతను సెకండియర్ స్టూడెంటు. స్టూడెంట్సు యూనియన్‌కి సెక్రటరీ. పైలా పచ్చీసుగా తిరిగేవాడు అతను ధనికుల బిడ్డడు. కాలేజీలో జరిగే ప్రతి చిన్న ఫంక్షనుకీ అతను చెయ్యి కలుపుతూండేవాడు. అతను ఉత్సాహముగల యువకుడు. వాళ్ల నాన్నగారికీ మావయ్యకీ మంచి స్నేహ ముందిట.

ఒచ్చిన వాళ్లలో మేము ముగ్గురమే మగవాళ్లం. తతిమా వాళ్లందరూ ఆడ జనాభా. చెప్పద్దూ—శోభనాద్రీ, మధుసూధనం యిద్దరికీ ఎలాగుందో గాని నాకు మాత్రం అంత మంది ఆడవాళ్లని అక్కడ చూడగానే 'దడ' లాంటిది కలిగి యిబ్బంది పెట్టింది.

శకుంతల నన్ను మావయ్య దగ్గరికి తీసుకెళ్లింది. అక్కడే భాస్కరం గూడా ఉన్నాడు. వాళ్లిద్దరి ఆత్మీయతా చూడగానే నన్ను నేను నమ్మలేకపోయాను. వాళ్ల ఆదరణతో కరిగిపోయాను. మా కుటుంబాల మధ్య గల కలహాన్ని పూర్తిగా మరిచిపోయేను. ఇంత చక్కగా మాటాడే వ్యక్తుల్ని మా నాన్నగారే అపార్థం చేసుకున్నారేమో ననిపించింది.

తిరిగి హాస్టలు కొచ్చేస్తూండగా మావయ్య నా రెండు చేతులూ పుచ్చుకుని అన్నారు.

"మనం కావలసిన వాళ్లమని మరిచిపోకు నాయనా! కనీసం యిక్కడున్నన్నాళ్లూ మా ఇంటికి వొస్తూ పోతూ ఉండు."

ఆ తర్వాత రోజు నుంచి అదే చేశాను. కాలేజీ అవడంతోనే తప్పనిసరిగా మావయ్య వాళ్లింటికి వెడుతూండే వాడిని. శకుంతలతో ఖబుర్లు చెప్తుండే వాడిని. శకుంతల అభిప్రాయాలు వింటూ ఉండే వాడిని.

శకుంతలలో చక్కటి సంస్కారం, గుండె నిబ్బరం, ఆత్మవిశ్వాసం ఎక్కువగా ఉన్నాయి. ఏ విషయం మాటాడినా చాల జాగ్రత్త తీసుకుంది. పూర్వాపరాలు ఆలోచించిగానీ ఏదీ మాటాడేది కాదు.

అలాంటి శకుంతలపైన పుకార్లు పుట్టాయి. శోభనాద్రీ, మధుసూధనంలతో ఆమె చనువుగా ఉండటం చాలామందికి యీసు కలిగించింది. ఆపైన నిందలు ప్రచారంలోకి వొచ్చేయి

వింటూన్న నాకే బాధగా ఉండేది శకుంతల మాత్రం ఏమీ పట్టించుకున్నట్టు కనుపించేది కాదు. ఒకనాడు ఈ విషయాలే మా మధ్య కదిలేయి. ఆమె అన్నది·

"పోనీ బావా! కుక్కలు అలాగే మొరుగుతాయి శోభనాద్రీ, మధుసూధనం యిద్దరు గూడా నన్ను అపార్థం చేసుకుంటున్నట్లు కనుపిస్తోంది ఈమధ్య. చెప్పాలి. అబ్బాయిలూ! నాకు నచ్చిన, నేను మెచ్చిన వ్యక్తి ఒకరున్నారు కాబట్టి అలాటి వెర్రి మొర్రి ఆలోచనలు పెట్టుకుని ఆతర్వాత బాధపడిపోతే అది మీ ఖర్మ అని హెచ్చరించాలి" అన్నది శకుంతల సీరియస్‌గా.

ఒక ఆడపిల్ల తన మనసులోని మాట అంత నిర్భయంగా చెప్పగా వినడం అదే మొదటిసారీ, చివరిసారీని. తర్వాత శకుంతలే అన్నది.

"మన నిర్ణయాలపైన మనకి నమ్మకం

—40వ పేజీ చూడండి



జరిగిన కథ

కల్నల్ థామస్ నెవిల్, అతని కుమార్తె లిడియాతో ఇటలీ యాత్రానంతరం ఫ్రాన్సు వస్తాడు. లిడియా సాహసం గల యువతి. చిత్రలేఖనం తెలుసు. 'కార్సికా' ఫ్రాన్సు ఇటలీల దరిని గల ద్వీపం. అక్కడికి వెళ్లడం కష్టనష్టాలతో కూడినపని అయినా లిడియా, నెవిల్‌లు నావ కాప్టెన్ మాతెతో ప్రయాణమవుతారు. కార్సికాకు బయలుదేరారు. రిటైర్ లెఫ్టినెంట్ "ఆర్సోడెల్లా రెబ్బియా" అనే కార్సికను కూడా వచ్చారు. కర్నల్‌కి రానురాను యీ రెబ్బియాతో పరిచయం పెరుగుతోంది. మూడు రోజుల ప్రయాణం తర్వాత వారి నౌక అజాక్సియో గల్ఫ సమీపించింది. వారు కార్సికా చేరారు. హెన్‌పోర్టు అధికారి విషయమై డెల్లారెబ్బియా, మిస్ లిడియాలు ఘర్షణపడ్డారు.

5

మర్నాడు, వేటకి వెళ్లిన వారు తిరిగి రావటానికి కొంచెం ముందు మిస్ నెవిల్ తన పరిచారికతో పాటు ఒక చిన్న 'నావ షికారు' వెళ్లి తమ 'వ్రతానికి' తిరిగి వస్తూ ఉండగా నల్లని దుస్తులు వేసుకున్న పొట్టి ఉన్నప్పటికీ బలంగా కనిపిస్తున్న ఒక గుర్రం ఎక్కి వస్తున్న ఒక అమ్మాయిని చూసింది. ఆమె వెంటనే మరొక గుర్రం మీద ఎవరో పల్లెటూరి మనిషి కూడా వస్తున్నాడు. అతని ముదురు గోధుమ రంగు చొక్కా మోచేతులవద్ద కత్తిరించి ఉంది. ఒక నీటి సీసా, పిస్తోలు నడుముకి తగిలించి ఉన్నాయి. చేతిలో పెద్ద తుపాకి పట్టుకుని ఉన్నాడు. అతని వేషం చూస్తే కథలలో బందిపోటు దొంగలు ఎలా ఉండాలో అలా ఉన్నాడనిపిస్తోంది ముందు వస్తున్న అమ్మాయి అందం గమనించకుండా ఉండలేకపోయింది మిస్ నెవిల్. ఆమె వయస్సు సుమారు ఇరవయి సంవత్సరాలు ఉండవచ్చు; పొడగరి; మంచి ఎరుపు; నీలం కళ్లూ, గులాబి రంగు కల పెదవులూ, తెల్లగా మెరిసి పోయే పళ్లూ ఆకర్షణీయంగా ఉన్నాయి. ముఖంలో గర్వమూ, కలవరపాటూ, విచారమూ కనిపిస్తున్నాయి. తలమీద నల్లని ముసుగు వంటిది ఒకటి వేసుకుని ఉంది. [దీని పేరు 'మెజారో'-ఇది

జనీవా నుంచి కార్సికాకి వచ్చింది.] మొత్తం మీద నిరాడంబరంగా ఉన్నా ఆమె వేషం నిర్దుష్టంగా ఉంది.

ఆమెను సావకాశంగా పరిశీలించటానికి మిస్ నెవిల్‌కి వీలు కలిగింది; ఎందుచేతనంటే ఆ అమ్మాయి వీధిలో ఆగి ఎవరినో ఏదో అడుగుతోంది. కనీసం ఆమె వైఖరిని బట్టి మిస్ నెవిల్ అలా ఊహించింది. కావలసిన సమాధానం దొరికిందేమో ఆమె గుర్రాన్ని ఒక్కదెబ్బతో వేగంగా ముందుకు పోనిచ్చి సరిగ్గా సర్ థామస్ నెవిల్, ఆర్సోలు దిగిన హోటలుముందు వచ్చి ఆగింది. హోటలు యజమాని ఎదురుగా నుంచుని ఉండటం చూసి అతనితోనూ మాట్లాడింది. తర్వాత చురుకుగా గుర్రం దిగి హోటలు ద్వారం ఎదురుగా ఉన్న ఒక రాయి మీద కూర్చుంది. ఆమె వెంటనే వచ్చిన వ్యక్తి గుర్రాన్ని అవతలికి తీసుకొని పోయాడు. పారిస్ నగరవాసినికి ఉండవలసిన దుస్తులలో ఉన్న మిస్ నెవిల్ ఆమె కెదురుగా నడిచివెళ్ళింది. కాని ఆ అమ్మాయిమాత్రం కన్నెత్తి అయినా చూడ లేదు. పావుగంట తర్వాత తన గది కిటికీ తెరిచి చూడగా ఆమె అదే రాతిమీద అదే విధంగా కూర్చుని ఉంది. ఆ పిమ్మట త్వరలోనే కర్నల్ గారూ, ఆర్సో వేట నుంచి తిరిగి వచ్చేశారు. వారిని దూరంగా చూసిన హోటలు యజమాని కూర్చుని ఉన్న అమ్మాయికేదో చెప్పాడు దెల్లా రెబ్బియాని వేలెత్తి చూపాడు ఆమె ముఖం ఎఱ్ఱబడింది. అలాగే స్థంభించి నట్లు ఉండి పోయింది. ఆమెని సమీపించిన ఆర్సో 'ఎవరా' అన్నట్లుచూశాడు.

"నువ్వేనా ఆర్సో ఆంటోనియో దెల్లా రెబ్బియా?" అని అడిగింది ఆ అమ్మాయి మెల్లిగా. "నేను కొలంబాని."

"కొలంబా!" అని అరిచాడు ఆర్సో.

అని ఆమెను దగ్గరకి తీసుకొని వాత్సల్యంతో కౌగలించుకున్నాడు. ఇది కర్నల్ గారికీ, ఆయన కుమార్తెకీ చాలా ఆశ్చర్యం కలిగించింది; వీధులలో కౌగలించుకొనటం ఇంగ్లాండు వారికి అలవాటు లేదు.

"అన్నయ్యా!" అన్నది కొలంబా. "నీతో చెప్పకుండా ఇలా వచ్చేసినందుకు ఏమీ అనుకోకు. కాని నువ్వు

—36 వ పేజీ చూడండి

వివిధ ప్రాంతాల వింతలు 17

తహతీ ద్వీపం

ఎప్పుడూ పైలా పచ్చీస్‌గా, నవ్వుతూ, కేరుతూ, గంతులేస్తూ, కావాల్సినన్ని పళ్ళు కోసుకు తింటూ ఆడుతూ పాడుతూ చేపలంటే ఇష్టంగలవారు, తమను కవ్విస్తున్నట్లుగా నీటిపై పరసల్లో తిరుగుతూండే చేపల పట్టుకుంటూ, ఏ బాదర బందీ లేకుండా, ఆనందంగా జీవితం గడిపే చోట చూడాలనుందా!

ఎందుకుండదు! ఉంటుంది. అందుకే ఫ్రెంచి ఓసియానా దీవుల్లో ఒకటైన తహతీ



తహతీ ద్వీపాల మధ్య ప్రయాణానికుపయోగించు నౌక

ద్వీపానికి టిక్కెట్టు తీసుకుని బయల్దేరండి! ఎన్నాళ్ళైనా ఎన్నేళ్ళైనా ఉండ బుద్దేస్తుంది ఇదివరకైతే తిరుగు ప్రయాణం టిక్కెట్టు లేంది ఈ ద్వీపంలో అడుగుపెట్టనిచ్చే వారు కారు. వచ్చిన వాళ్ళంతా ఇక్కడే ఉండిపోతే ఈ భూలోక లీలోద్యానంలో కొత్త వాళ్ళను చోటెక్కడుంటుంది? కనుక తహతీ వెళ్ళ గల్చుకున్న వాళ్ళంతా తిరుగు ప్రయాణపు టిక్కెట్లు కొనుక్కెళ్ళటమే మంచిది!

ఇంక ఈ ద్వీపంలో వింత ఏమిటంటే ఏవో కొన్ని షార్ట్ వేవ్ రేడియోలుంటాయి. అవైనా వార్తలు, వగైరాలకు ఉపయోగించకుండా ఎక్కువగా సంగీతం వినిపించేందుకే వినియోగిస్తారు.

ఇప్పుడు ఈ ద్వీపానికి బాగా నౌకలు, విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. గుమికి విలాస యాత్రికులు తండోప తండాలుగా వచ్చి పడుతుంటారు. ఇక్కడో వింతుంది. సాధారణంగా కొత్తవాళ్ళెవరైనా వస్తే వాళ్ళ ఆచారాలు అవి అంది పుచ్చుకోవటం స్థానికమైన ప్రజలకు అలవాటుగా ఉంటుంది. కాని ఈ ద్వీపంలో యాత్రికులు వచ్చి వీళ్ళలో కలిసి పోవాలిసిందే తప్ప ఈ తహతీయులు మాత్రం మారటం లేదు. వాళ్ళు ఎప్పటి మాదిరి ఆడుతూ పాడుతూ ఆనందంగా జీవితం గడుపుతూ ఉంటారు.

ఈ ద్వీపాలకు రాజధాని పట్నం పపీటి ఈ నగరంనిండా ఫ్రెంచి, చైనీయుల దుకాణాలే ఎక్కువగా ఉంటాయి. చిన్నచిన్న కెఫేలు, ఇరుకు వీధులు ఎక్కువ.

ఈ తహతీ ద్వీపాలలో కొబ్బరిచెట్లు ఎక్కువ. ఒక ద్వీపం నుంచి ఇంకో ద్వీపానికి పడవల మీద ప్రయాణాలు సాగిస్తారు. తీరాలమీద కొబ్బరిచెట్లు ఈ ప్రయాణాలకు ఎంతో ఉల్లాసాన్ని కల్గిస్తాయి.

సాధారణంగా తహతీ ద్వీపవాసుల వ్యాపారాలన్నీ స్థానిక మార్కెట్లలోనే జరుగుతాయి. తెల్లవారి నిద్రలేస్తేనే మన కళ్ళకు ఆనందంగా గంతులు వేస్తూ పోయే యువతీ యువకులు, ముద్ద బంగారు ముద్దల్లాగా ముద్దొస్తుండే పాపాయిలతో జనం తండోపతండాలు వివిధ వృత్తులకు వెళ్తూ ఉండడం కన్పిస్తుంది. చూడ ముచ్చట, కన్నుల పంటగా ఉంటుంది. అమెరికనులు, తదితర యూరోపియనులు మోజుపడే క్లబ్‌లు, బార్లకన్న ఇవే ఎంతో బాగుంటాయి ఈ నగరంలో.

తహతికి తొమ్మిదివ్మైళ్ళలో ఉన్న మూరియా లోతైన అఖాతాలతో, తాటి తోపుల తీరాల్తో ఎంతో అందంగా ఉంటుంది. పోలినీసియన్ సంస్కృతికి కేంద్రం ఈ ద్వీపం.

ద్వీపాలు ఎంత అందంగా ఉన్నా వెదుళ్ళ కుటీరాలు, చెట్లకు వేలాడేసిన చేపల వలలూ, కొబ్బరికాయలు, అరటిపళ్ళు వగైరాలు తప్ప ఇక్కడ ఇంకేం కనబడవు.

—టెంపిల్ మానింగ్

కన్నీటి బొట్లు

రంజన్



సుదర్శనం ఆఫీసు గదిలోకి అడుగు పెట్టే సరికి గదంతా నిశ్శబ్దం ఆవరించుకొని ఉంది. వాతావరణాన్ని బట్టి అప్పటికే ఆఫీసరుగారు వచ్చేశారని గ్రహించ గలిగాడు. ఏదో శుభవార్త తన తోటిగుమాస్తాలచెవుల్లో వేగిరంగా పడెయ్యాలని యెంతో ఆత్రుతతో వచ్చిన సుదర్శనం పని 'పొంగ బోతున్న పాలలో నీరు చిలకరించి' నట్లయింది. నిట్టూరుస్తూ తనచోట్లో కూర్చున్నాడు. అంతలో గోడ గడియారం 'టంగ్'మంది. తల పైకెత్తాడు. అర గంట ఆలస్యంగా వచ్చాడు తను! ఇంతవరకూ తన జీవితంలో యేనాడూ ఆలస్యం కాలేదు! ఇదే మొదటిసారి తప్పు చెయ్యడం!...... ఆఫీసరుగారి గదిలోంచి 'బెల్' వినిపించింది. గాభరాగా పరిగెత్తాడో జవాను. మరుక్షణంలో బైటకు వచ్చి సుదర్శనంతో, "అయ్యగారు మిమ్మల్ని రమ్మంటున్నారు!" అని చెప్పాడు. తోటి గుమాస్తాలంతా సానుభూతిగా చూశారు 'పాపం! దురదృష్టవంతు' డన్నట్లు!

ఇప్పుడు ఆఫీసరు గారిని కాస్త పరిచయం చెయ్యాలి!.....ఆయన పేరు ఎమ్. ధర్మరాజు గారు. క్రమ శిక్షణ విషయంలో చాలా గట్టి మనిషి అందువల్ల ఆయనంటే 'గిట్టని వారు' చాల మంది ఉండేవారు! వారందరూ ఆయన్ని చాటుగా 'యమధర్మరాజు'ని పిల్చేవారు. సుదర్శనం మాత్రం అందరూ ఆయన్నలా అనడం చూసి చాల బాధపడేవాడు. అందరికీ సుదర్శనమంటే యెంతో చాల గౌరవము! కానీ ఈ విషయంలో మటుకు అతనికి వ్యతిరేకం! ఆఫీసరుగారి నిజాయితీయే యింత పని చేసిందిదని చాలా విచారించేవాడు! అతను మాత్రం యేం చెయ్యగలడు?

సుదర్శనానికి కొద్దిగా భయం వేసింది. రోజూ ముందుగా పిలిపించబడే వ్యక్తి — అందులో ఇటువంటి పరిస్థితిలో — ఎన్నడూ ఆముదం త్రాగిన మొహంతో తప్ప తిరిగి రాడనే సత్యం అందరికీ తెలిసిందే! ఆయన యెప్పుడూ యెవర్ని తిట్టాలా అని యెదురు చూస్తూంటాడని అందరూ అనుకోడం కద్దు!.... .... "ఇవాళ చేసింది కాక, గత రెండు మూడు రోజుల్లో యేదన్నా పొరపాట్లు చేశానా?" అనుకుంటూ ఆఫీసరుగారి గదిలోకి అడుగు పెట్టాడు.

"గుడ్ మార్నింగ్ సర్!" అన్నాడు సుదర్శనం.

"ఆఁ.... గుడ్ మార్నింగ్ మిస్టర్ సుదర్శన్!" అన్నాడాయన చిరునవ్వు చిందిస్తూ.

ఆశ్చర్యపోయాడు సుదర్శనం! ఇది కలా,

భ్రమా ? అనుమానంవేసింది. కళ్ళు మరీ పెద్దవి చేసి చూశాడు. ఆయన మొహంలో నవ్వును మొదటి సారిగా వీక్షించింది. సుదర్శనమే— ఆ ఆఫీసు బృందంలో ! ఎవరన్నా 'గుడ్ మార్నింగ్' అంటే తిరిగి తనూ నమస్కారం చేస్తే తన హోదా యెక్కడ తరిగి పోతుందో అని భయపడ్తాడని అందరి అభిప్రాయం.

ఆఫీసరుగారతని ఆశ్చర్యాన్ని గమనించినట్టుంది.

“ఏం అంతగా ఆశ్చర్య పడుతున్నారు ? ఎప్పుడూ నవ్వెరగని మూడు మొహం యెలా నవ్విందా అనా ?.. ఇంకా అడగడమెందుకు ? నిస్సందేహంగా అదే ! కరెక్టేనా మిస్టర్ సుదర్శన్ ? మీరు— అంటే మీరు మాత్రం కాదనుకోండి ! మిగిలిన వారంతా— నాకే పేరు పెట్టిందీ, నన్నెంత నీచంగా నిందిస్తున్నదీ అంతా నాకు బాగా తెలుసు ! నా మీద వారి కెందుకంత కక్ష ? ఎందుకంత అసహ్యం ? నేనేమన్నానని ?.... ఎంత కాలమని నేను సహించేది? నేనూ మనిషినే ఆత్మాభిమానం, ఆత్మ గౌరవం అనేవి ఉన్నాయి ! ఎంతవరకని నేనిలా సహించగలను మీరే చెప్పండి ! రోజు రోజూ నా రక్తం దహించుకు పోతూంది. నేనెలా మంచి వాణ్ణనీ, నాలో లోపమేంలేదనీ నిరూపించుకో గలనో తెలియడం లేదు !.... నే నెప్పుడన్నా యెవర్నన్నా అనవసరంగా నిందించానా ? తప్పుచేస్తే ఫలాని తప్పుచేశావని దిద్ది చెప్పడం కూడా తప్పేనా ? నే నెప్పుడన్నా అన్యాయాలు చేశానా ? దొంగ లెక్కలు రాసి డబ్బు కాజేశానా ? లంచాలు తిన్నానా ? ఏం చేశాను? నేను ఫలాని విషయంలో పొరబడ్డానని యెవరూ నాకు చెప్పరు ! మీరైనా చెప్పండి— నేనే విషయంలో పొరబాటు చేశానో ?....” ఉద్రేకంగా అన్నాడాయన.

అంతవరకూ ఇది నిజమని గానీ కల అని గానీ భ్రమ అని కానీ నిర్ధారణ కాక కళ్ళు నులుముకుని మరీ చూశాడు. యదార్థమేనని గుర్తించాడు !.. అంతలో ఆఫీసరుగారు మళ్ళీ శాంతంగా అన్నారు.

“నన్ను యమధర్మరాజని పిలవడం నాకేం తప్పుగా తోచలేదు ! యమధర్మరాజు సత్యవర్తనుడు, ధర్మశీలుడు న్యాయవర్తనుడు అని శాస్త్రాలు చెబుతున్నాయి ! కానీ వారే ఉద్దేశంతో అంటున్నారో నాకు తెలుసు .... సామాన్యంగా యమధర్మరాజంటే అందరి ఉద్దేశమదే !.... .... సారీ యేమేమిటో అనవసర ప్రసంగం చేసినట్టున్నాను ! అసలు విషయం చెప్పడం మరిచాను— అసలు మొదట మీకు కంగ్రాచ్యులేషన్స్ చెప్పాలి !”

ఆశ్చర్యంగా ఆయనకేసి చూశాడు సుదర్శనం ! ఆయన మాట్లాడే తీరు అర్థం కాలేదతనికి !

“మీరిక నుండి గుమాస్తా కాదు! మీకు ప్రమోషన్ వచ్చింది !”

“ఆఁ” అనబోయాడు కానీ సుదర్శనం నోట మాట రాలేదు ! ఇంత త్వరగా ప్రమోషన్ ఎలా వచ్చింది—అందులోనూ ఈ కలియుగంలో ? అని అతని ఆశ్చర్యం !

“థాంక్స్-సర్ !” అన్నాడు. కానీ ఆశ్చర్యాన్ని దాచలేక పోయాడు.

“సుదర్శన్ ! .... మీ నడవడిని వచ్చినప్పటి నుండి గమనిస్తున్నాను ! పైవారికి మీ గురించి బాగ వ్రాసి త్వరగా ప్రమోషన్ వచ్చే ఏర్పాటు చేశాను ....”

“కృతజ్ఞుణ్ణి !” అన్నాడు సుదర్శనం. అతడి మొహంలో కృతజ్ఞతా భావం ప్రస్ఫుటంగా కన్పిస్తోంది. తగినవాడికే సాయం చేశాననే సంతృప్తి ధర్మరాజాగారికి మిగిలింది.

“ఈవేళే ఇంకో సంతోషకరమైన విషయం తెలిసిందండీ ! ఆరేళ్ళ తర్వాత ఇన్నాళ్ళకు తండ్రిని కాబోతున్నాను !”

“ ఓ.... ఐసీ ! మరోసారి నా శుభాకాంక్షలు తీసుకో” .... టీపార్టీ ఎప్పుడు మరి ?” అన్నాడాయన సంతోషంగా.

“టీ పార్టీ ఏమిటండీ ! డిన్నర్ పార్టీ ఏర్పాటు చేస్తున్నాను ! ఈవేళ రాత్రే .... మీరూ తప్పక రావాలండీ ! సాయంత్రం ఇంటికి వచ్చి పిల్చుకెళ్తాను.”

“ఓ అలాగే—తప్పకుండా ! ...., మళ్ళీ మీరేమీ రానక్కర్లేదు. నేనే వస్తా ! మీరు ఏర్పాట్లు చూసుకోండి !”

“చాల థాంక్సండీ ! .... ఈ రోజుకి శలవ ....” పూర్తి చెయ్యకముందే, “ఓ యస్—గ్రాంటెడ్!” అన్నారు ధర్మరాజాగారు.

'నమస్కారం' బైటకు నడిచాడు.

అతడి కాళ్ళు గబగబా సాగుతున్నాయి ... అసలు మొదటి వార్తకే అంత సంతోషం కల్గితే ఇక రెండు విషయాల వల్ల ఉద్భవించిన ఆనందం ఎంతో చెప్పాలా ? ఇంత వరకూ తన అర్ధాంగి సత్యవతికి మంచి ఖరీదైన చీర నెప్పుడూ కొనలేదు— ఈసారన్నా తప్పకుండా కొనాలి ! ఈవేళే ఎవరి దగ్గరన్నా అప్పుచేసి ఒక అందమైన బంగారు నగ చేయిస్తే ! .... మంచి ఆలోచనే ! మెల్లిగా 'ఇన్‌స్టాల్‌మెంట్ బేసిస్' మీద అప్పు తీర్చెయ్యొచ్చు! అవును ! తప్పకుండా ఈసారన్నా ఓ చంద్రహారాన్ని చేయించాలి—ఎంత ఖరీదైనా సరే ! పాపం ఎన్నాళ్ళనుండి బాధపడ్తోందో ? అందరూ మంచి మంచి నెక్లేసులూ అవీ ధరిస్తోంటే తను కొనలేక బాధ పడ్తాడని కాబోలు ఒక్కనాడైనా అడగలేదు ! అటువంటి సుగుణవంతురాలైన భార్య ఉన్న తన గృహం యెందుకు దుఃఖమయ మవుతుంది ? తమ జీవితాలు నిరంతరం సుఖప్రదంగా గడిచిపోవుగాక ! నిజంగా సత్యవతిని భార్యగా పొందగల్గిన తను అదృష్టవంతుడు ! ఈ ఆరేళ్ల దాంపత్యం లోనూ తమ ఇద్దరి మధ్యా ఎటువంటి తగవులూ, కీచులాటలూ రాలేదు. ఇలాగే జీవితమంతా ఆనంద మయంగా గడిచిపోతే ఎంత బావుంటుంది.? అసలు వూహించడానికే ఇంత హాయిగా ఉందే, ఇక నిజంగా జరిగితే ... ? .... నవ్వుకున్నాడు. తన పిచ్చి కాకపోతే ఊహాలున్నంత హాయిగా, తీపిగా వాస్తవా లుంటాయా ?

అమ్మకు కూడా ఈవేళేదయినా కొనాలి ...! అసలు అమ్మ గనుక తనను కష్టపడి పైకితీసుకు రాకపోతే తనీపాటికి ఎక్కడ ఎలా ఉండేవాడో ? అసలు వూహకే అందడంలేదు. బహుశ అధఃపాతాళంలో ఉండేవాడేమో ! .... తన తండ్రి బ్రతికి నన్నాళ్ళూ ఆయన ఆస్తి అరచేతిలోని అయొడిన్‌లా హరించుకు పోయింది. ఆయన వదిలి వెళ్ళిన కొద్దిపాటి ఆస్తితో తన్ను తాను పోషించుకుని, తనకు విద్యాబుద్ధులు చెప్పించి ఒక మనిషిగా తయారుచేసి తన బాధ్యత తీర్చుకుంది తల్లిగా. ఇక ఇది తనవంతు. పుత్రుడుగా తన బాధ్యత తీర్చుకోవాలి ! ఇన్నాళ్ళూ ఏం చెయ్యలేక పోయాడు !.... తన తల్లి ఋణం ఎన్ని జన్మలకైనా తీర్చుకో గలడా ?

ఇంత మంచి వ్యక్తి తనకు ఆఫీసరుగా రావడం నిజంగా తన అదృష్టం ! అందరూ ఆయన్నిలా నీచంగా చూస్తూ అన్యాయంగా మారుపేర్లు పెడుతుంటే తనకే ఇంత బాధగా ఉందే—ఇక ఆయనెంత బాధపడ్తాడో పాపం ! .... ఆ బాధ ఎవరితో చెప్పుకుంటాడు ? చెబితేనన్నా బాధ కొంతయినా తగ్గుతుంది ! .... ఇన్నాళ్ళ తర్వాత తనముందు తననుభవిస్తున్న బాధనంతా బైటకు కక్కేశాడు. ఇకనన్నా మనశ్శాంతి దొరికితే ఫర్వాలేదు ! .... పాపం ! నిజంగా ఆయన చాలా దురదృష్టవంతుడు ! సహజంగా మంచివాడై ఉండి కూడా అందరితోటీ తిట్లూ శాపనార్థాలూ పడవలసి వస్తోంది. అతడి జీవితం చాలా దుర్భరం ! ఒక మనిషిని పైకి నిందిస్తే అతనంతగా బాధపడడు. తన తప్పేమయినా ఉంటే తెలుసుకుంటాడు. పశ్చాత్తాపం కలిగి తన తప్పు సరిదిద్దుకుంటాడు. కానీ పైకి మాత్రం అతి వినయం నటిస్తూ, పరోక్షంగా మాత్రం అతడిని హేళన చేయడం, నిందించడం చాల హేయమైన పని అంతకంటె నీచ కార్యం మరొక టుండదు. అటువంటి స్థితిలో ఉన్న మనిషెంత బాధ పడ్తాడు ?

ఈవిధంగా అతని ఆలోచనలు దొర్లుతున్నాయి. ఒకదాని వెనుక మరొకటి 'క్యూ' లో .... ఉన్నట్టుండి అతని దృష్టి దూరంగా ఉన్న ఒక దీపపు స్తంభం మీద పడింది .... ఆగిపోయాడు—పరీక్షగా చూశాడు .... కళ్ళు నులుముకొని జాగ్రత్తగా పరిశీలించాడు. నిశ్చయంగా, నిస్సంకోచంగా ఆ స్తంభం కాస్త వూగుతోంది. ముందుకు అడుగు వెయ్యలేక అటువైపే చూస్తుండి పోయాడు. దూరంగా ఓ సుడిగాలి ప్రత్యక్షమై దానికదే చుట్టుకుంటూ భూమ్మీద ఉన్న కాగితాలనూ, ధూళినీ తనవిగా చేసుకుంటూ ఉధృతంగా వస్తోంది. అది ఒకమారా దీపపు స్తంభాన్ని ఆలింగనం చేసుకునేటప్పటికి, ఆ స్తంభం మరింత బలహీనమైంది. సుదర్శనం దరిదాపుల కొచ్చేలోపల ఆ సుడిగాలి బలహీనమై సుళ్ళు తిరగడం మానేసింది

తను ఉద్యోగంలో చేరకముందు ఒక హైస్కూలులో ఉపాధ్యాయునిగా పని చేశాడు. ఆ రోజుల్లో తనే 'సోషల్ సర్వీస్ లీగ్'' కు 'ఇన్‌ఛార్జి' గా ఉండేవాడు. ఆ లీగ్ ఉద్దేశాలూ, ఆశయాలూ జ్ఞాపకం వచ్చాయి. ఇప్పటికి తనకా ఆశయాలను అమలు జరపడానికి వీలు చిక్కింది. తను చాల అదృష్టవంతుడు ! ఇటువంటి 'మంచిని' యెన్ని జరుగుతున్నా యీరోజు ! ఇటువంటి తరుణం ఈ జన్మకు మరోటి దొరుకుతుందా ? ప్రస్తుతం కొంతమంది అమూల్య ప్రాణాలు నిలబెట్టవచ్చు తను ! ఇప్పుడు తనూ ఓ మార్గదర్శకుడు కావాలి !

చకచకా అడుగులు వేశాడు. రెండు నిముషాల్లో ఆ ప్రదేశాన్ని చేరాడు. ఆ స్తంభానికి ఓ పది గజాల దూరంలో నిలబడ్డాడు. వచ్చే పోయేవారిని హెచ్చరించాడు. మొదట కొంతమంది ఆగి స్తంభంకేసి

—34 వ పేజీ చూడండి



సృష్టిలో శిశువు అతి హృద్యమైనది, స్వారస్యమైనది మానవుని భవిష్యత్తు. అది ఎటువంటిదో తెలియదు. కనుకనే జీవితం అంత మధురమైనది. విధి నిర్ణయాలు ఎంత విచిత్రంగా ఉంటాయో చెప్పడానికే మార్ ప్రభువుల వంశంలో జరిగిన ఈ చిన్న సంఘటనే తార్కాణం

ఐరోపాలోని రాజవంశాలన్నిటిలోను మార్ వంశం అతి పురాతనమైనది, ప్రసిద్ధమైనది వీరు స్కాట్లండులోని సామంత ప్రభువులు 1763 సంవత్సరంనాటికి ఇంగ్లండు, స్కాట్లండు దేశాలను మూడవ జార్జి పాలిస్తున్నాడు. అతను సింహాసన మధిష్ఠించి మూడేళ్ళయింది అప్పటికే మార్ ప్రభువులు పదవీభ్రష్టులై కొన్ని దశాబ్దాలుగా సాధారణ జీవితం జీవిస్తూ ఉండేవారు

మన కథాకాలం నాటికి మార్ ప్రభువు ఆడమ్ గార్డన్. అతను తన భార్య, ఇద్దరు కూతుళ్ళతో అర్డాచ్ అనే చోట ఒక కోటలో నివసిస్తూండేవాడు ఈ కోట సముద్రాన్ని ఆనుకొని ఉన్న ఒక కొండపైన ఉంది ఇది చాలా పురాతనమైనది ఎన్ని తుపానులు వచ్చినా, చెక్కు చెదరకుండా అట్లాగే ఉంది

ఆరోజు రాత్రి ఆడమ్ గార్డన్, భార్య, కోట పై అంతస్థులో కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు! పగలల్లా దిట్టంగా మబ్బువేసి పెద్ద వాన కురిసింది రాత్రి కూడా వాతావరణం అలాగే ఉంది. సముద్రపు టలలు ఉధృతంగా లేచి, హోరు మంటున్నాయి. ఆడమ్—భార్య కుర్చీలో కూర్చొని అల్లుకుంటూ, తమ ఇద్దరు చిన్న కూతుళ్ళ పెద్దవారైతే, వాళ్ళ కెటువంటి భర్త లొస్తారో ఊహిస్తూ ఉన్నది. కానీ, ఆడమ్ మనస్సు మాత్రం ఎందుకో ఆకాశాన్ని నిండిన కారు—మబ్బుల మీద, కొండరాళ్ళపై పడుతూన్న సముద్రపు తరంగాల ఘోష మీద ఉంది అతని హృదయం చాలా మెత్తనిది ఇతరుల బాధను సహించలేడు. ఈ వాతావరణంలో సముద్రంలోని ప్రయాణికుల క్షేమాన్ని గురించి ఆందోళనపడ్డాడు. దీనికి తగినట్లుగానే ఉన్నట్టుండి సముద్రంవైపునుంచి ఒక పెద్దశబ్దంవచ్చి దిక్కులనుండి ప్రతిధ్వనించింది. చాలా దూరంగా ఎవరో కేకలు పెడుతున్నట్టు వినిపించింది. ఏదో ఒక పడవ స్వాధీనం తప్పి కొండరాళ్ళకు ఢీ కొట్టిందేమోనని భయపడ్డాడు. వెంటనే ఆడమ్ కిటికీవద్దకు పరుగెత్తి కలయ చూచాడు. కాని, అంతా సిరా పూసినట్టుగా ఉంది. ఆ గాఢాంధకారంలో అతని కేమీ కనపించలేదు. ఆ ఆందోళనలో ఇక ఒక క్షణమైనా నిలువలేక సముద్రపుటొడ్డుకు వెళ్ళడానికి ఉద్యుక్తుడయ్యాడు.

"ఈ చీకట్లో ఎక్కడికి పోతారు ?" అని వారించబోయింది భార్య. ఆడమ్ ఆదేమీ వినిపించుకోలేదు.

ఇంటినుండి బయల్దేరిన ఆడమ్ కొందరు అనుచరులను సేకరించుకొని వెళ్ళాడు. చలిగాలి రంపంతో కోస్తున్నట్టున్నా లెక్కచేయక వాళ్ళంతా లాంతర్లను చేత పట్టుకొని మెల్లగా కొండ దిగి దారి వెతుక్కుంటూ నడిచారు. చాలాసేపటివరకు సముద్రపు ఒడ్డంతా గాలించారు. పడవ-జాడ గాని ప్రయాణికుల జాడ గాని ఎక్కడా కనిపించలేదు. అందరూ ఒకచోట గుమిగూడి ఏమి చేద్దామా అని ఆలోచిస్తున్న సమయంలో ఉన్నట్టుండి ఒక మెరుపు మెరిసింది. ఆ కాంతిలో వాళ్ళకు వంద గజాల దూరంలో ఒక పడవ అలలమధ్య కొట్టుకుంటూ చావు—బ్రతుకుల్లో ఉండడం కనుపించింది. అప్పుడున్న కెరటాల ఉరవడి చూస్తే, సముద్రం దాటి పడవను చేరడం ఎవరికైనా దుర్లభం. మరో పడవ కూడా అక్కడికి పోలేదు. ఏమీ చెయ్యలేక ప్రయాణికుల క్షేమంకోసం ప్రార్థిస్తూ, వాతావరణం ఎప్పుడు ప్రశాంతమవుతుందా అని కాచుకొని ఉన్నారు.

సూర్యోదయ మయ్యేసరికి జరిగిన ఘోరం అంతా విశదంగా కనుపించింది. పడవ తునాతునకలై చెక్కముక్కలు నీటిమీద తేలుతున్నాయి కాని అందులోని మనుష్యులు ఎవ్వరూ కనుపించలేదు.

...[illegible] ప్రాణం ఉన్నవాళ్ళు ఉన్నారేమో అనే ఆశతో ఆడమ్స్, అతని అనుచరులు మళ్ళీ రెండు గంట లన్వేషించారు. కాని, ఏమీ లాభం లేకపోయింది. ఇక నిరాశచెంది ఆడమ్స్ ఇంటికి మరలి వెళ్దామనుకుంటున్న సమయంలో ఒక విచిత్రమైన సంఘటన జరిగింది. ఉన్నట్టుండి ఎక్కణ్ణుంచో, ఒక పసిపాప ఏడుపు వినిపించింది. ఆడమ్స్, అతని అనుచరులు ఆశ్చర్యపోయి అటువైపుకు పరుగెత్తారు. సముద్రపు ఒడ్డున ఒక చోట ఒక పేము ఉయ్యాల కనుపించింది. దగ్గరికి వెళ్ళి చూసే సరికి ఉయ్యాలలో ఒక చక్కని పసిపాప ముద్దులొలికిస్తూ, దిక్కులను చూస్తూ ఏడుస్తూ పడుకొని ఉంది. దేవుడు తనకు ప్రసాదించిన ఈ భాగ్య దేవతను ఎత్తుకొని ఉయ్యాలతోసహా ఆడమ్స్ తన ఇంటికి తీసుకెళ్ళాడు.

క్రొత్త పాపను చూడగానే ఆడమ్స్—భార్య ఆనంద పరవశురాలైపోయింది. ఇద్దరు కూతుళ్ళూ, క్రొత్త చెల్లాయి—చుట్టూ సంతోషంతో గంతులేశారు. నాటినుండి అర్డాచ్‌లోని కోట క్రొత్త శోభతో కళ కళలాడింది. తనకు చిక్కిన ఉయ్యాలను ఆడమ్స్ ఒక చోట భద్రంగా దాచాడు. అది విదేశాలలో తయారుచేయబడింది. అందులో పాప—గుడ్డలు కొన్ని అమర్చబడి ఉన్నాయి. వాటి అంచులలో కొన్ని పొడి అక్షరాలు రంగుదారాలతో కుట్టబడిఉన్నాయి.

ఆడమ్స్ దంపతులు ఈ పాపకు 'యువరాణి' అని నామకరణం చేశారు. ఈ ముగ్గురాడపిల్లలు సొంత అక్కచెల్లెళ్ళలాగ ఒకరి నొకరు విడకుండా పెరిగారు. వారి జీవితం చాలా ఆనందంగా గడిచింది. రోజులు గడిచేకొద్దీ, ఆడమ్స్ దంపతులకు సొంత కూతుళ్ళమీదకన్నా, వాళ్ళకు లభించిన యువరాణి మీదనే ఆప్యాయత ఎక్కువగా ఉండింది.

ఇలా పదహారేళ్ళు గడిచాయి. ముగ్గురు పిల్లలు పెరిగి పెద్దవారయ్యారు. మాత్న యౌవన శోభలు వాళ్ళ అందాలకు మెరుగులిచ్చాయి. వీళ్ళ ఆట పాటలను చూసి మురిసిపోయారు వృద్ధులైన ఆడమ్స్ దంపతులు.

ఒకనాటి రాత్రి ఎప్పటిలాగే ఆడమ్స్ తన గదిలో కూర్చొని చలి—కాచుకుంటూ, భార్యతో మాట్లాడుతున్నాడు. మళ్ళీ ఆకాశం అంతా కారుమబ్బులతో నిండింది. పెనుతుపాను వచ్చే సూచనలు కనుపించాయి. అది చూడగానే ఆడమ్స్‌కు సరిగ్గా పదహారు సంవత్సరాలకు పూర్వం జరిగిన సంఘటన జ్ఞాపకానికి వచ్చింది. ఉన్నట్టుండి ఆ రోజులాగే ఒక పడవ రాతిని ఢీకొన్న శబ్దం వినిపించింది. ఆడమ్స్ కంగారుగా లేచాడు. అంతకు ముందున్న సత్తువ అతనిలో ఇప్పుడు లేదు. అయినా, బలం తెచ్చుకొని సముద్రందగ్గరకి వెళ్ళాడు. అనుచరులతో చేరి, కాసేపు అలా వెతకగా కొంత దూరంలో ఒడ్డున ఒక మనిషి పడిఉండడం చూచాడు. దగ్గరికి వెళ్ళి పరీక్షించాడు. ఆ వ్యక్తిలో ఇంకా ఊపిరాడుతూనే ఉంది. వెంటనే అతనిని తన కోటకి చేర్పించి, వైద్యం చేయించాడు. కొంతసేపటికి ఆ క్రొత్తవ్యక్తి తేరుకొని, జరిగినదంతా తెలుసుకొని తనను అపాయం నుండి కాపాడినందుకు ఆడమ్స్‌కు కృతజ్ఞత తెలిపాడు.

మరునటిరోజు అతను ఆడమ్స్‌కు తన చరిత్ర చెప్పాడు. అతను స్వీడన్ దేశస్థుడు. గాథెన్‌బర్గ్‌లోని ఒక వర్తకుడు. అతను ఏదో పనిమీద స్కాట్లండుకు ప్రయాణం చేస్తూ ఈ అపాయంలో చిక్కుకున్నాడు. పడవలో ఉన్న అరవైమందికి తానొక్కడే బ్రతికాడు.

ఆడమ్స్, వర్తకునికి తన భార్య, ముగ్గురు కూతుళ్ళను పరిచయంచేశాడు. మూడవ అమ్మాయిని చూడగానే వర్తకునికి ఏదో స్ఫురణకు వచ్చింది. రెప్పలార్పకుండ ఆమె వలాగే చూస్తూఉన్నాడు.

"ఈ అమ్మాయి మా యువరాణి. ఏమిటలా చూస్తున్నారు?" అనడిగాడు ఆడమ్స్.

"చూడండి, ఈ అమ్మాయికి అచ్చు మా చెల్లెలి పోలిక లున్నాయి" అన్నాడు వర్తకుడు.

"మీ చెల్లెలా?" అనడిగాడు ఆడమ్స్.

"అవును. కొన్ని సంవత్సరాల వెనుక చనిపోయింది. అదొక విషాదగాథ" అంటూ, వర్తకుడు యువరాణిని గురించి చాలా ప్రశ్నలు వేశాడు.

పదహారు సంవత్సరాల వెనుక అంటే, 1763 నవంబరులో జరిగిన సంఘటనలను, ఆ రాత్రి యువరాణి తనకు దొరికిన తీరును వర్తకునికి ఆడమ్స్ వివరించి చెప్పాడు. ఈ కథంతా విని, వర్తకు డాశ్చర్యపోయాడు:

"నిజంగా ఇది చాలా చిత్రంగా ఉంది. 1763 నవంబరులోనే నా చెల్లెలు కొన్ని నెలల పసికందును చేత నిడుకొని, తన భర్తతో స్కాట్లండుకు ప్రయాణం చేస్తూ ఉండింది. కాని, వారు స్కాట్లండు చేరలేదు. ఆ పడవ గతి ఏమైందో ఇంతవరకు ఎవ్వరికీ తెలీదు. ఎంతగానో ప్రేమించిన చెల్లెలు నన్ను విడిపోయినప్పట్నుంచి నే నది తలచుకొని ఇంతవరకు దుఃఖిస్తూనే ఉన్నాను. నేగు మీర,

శింగీతం లక్ష్మీకళ్యాణి

చెప్పింది విన్న తర్వాత నాకు ఏవేవో భావాలు కలుగుతున్నాయి. దయచేసి మీకు దొరికిన ఉయ్యాలను, గుడ్డలను చూపెడ్తారా?" అనడిగాడు వర్తకుడు.

అతను కోరిన ప్రకారమే ఆడమ్స్ తను భద్రంగా దాచిన ఉయ్యాలను, పాప గుడ్డలను చూపించాడు. గుడ్డలమీద కుట్టబడిన పొడి అక్షరాలు చూడగానే వర్తకుని కళ్ళల్లో ఆనందబాష్పాలు రాలాయి.

నిస్సందేహంగా అది తన చెల్లెలి సంతకమేనని, ఆ పాప తన చెల్లెలి కూతురని రూఢిపర్చాడు. వర్తకుడు ఎంత కెంత సంతోషించాడో, ఆడమ్స్ దంపతులను అంతకంత కలవరం ఆవరించింది. తాము ప్రాణాధికంగా పెంచుకున్న యువరాణిని తనతో కూడా తీసుకు వెళ్తాడేమోనన్న అనుమానమూ, భయమూ వేసింది.

వారనుకున్నట్టుగానే జరిగింది. వర్తకుడు ఆడమ్స్‌తో ఇలాగన్నాడు:

"మీ సొంత కూతుళ్ళకంటె ఎక్కువగా చూసుకున్న ఈ అమ్మాయిని వదిలి ఉండలేరని నాకు తెలుసు. కాని, నే నేం చెయ్యను! ఇన్నాళ్ళకు దొరికిన నా మేనకోడల్ని తీసుకొని వెళ్ళకుండా ఉంటే అది ఆచార విరుద్ధం. మా బంధుజనం అంతా అమ్మాయిని చూసి ఎంతో సంతోషిస్తారు. పైగా నే నొంటిగాణ్ణి. భార్య గాని, పిల్లలు గాని లేరు. నా కీ పెద్ద వయస్సులో కూతురు వంటిది అండగా ఉంటే, బాగుంటుంది. నాకు కొంత ఆస్తి కూడా ఉంది. ఆమె కలతలూ లేకుండా చూచుకుంటాము. నా చెల్లెలు బ్రతికి ఉన్నప్పుడు తన కూతుర్ని నా కప్పగిస్తానని అంటూ ఉండేది. మీరు విచారించ నక్కర్లేదు. మా 'యువరాణి' ఎప్పుడు కోరితే అప్పుడు మీ వద్దకు పంపుతాను. దయదలచి మీరు ఆ అమ్మాయిని నాతో పంపించారంటే చాలా కృతజ్ఞుణ్ణి" అన్నాడు.

కొంతసేపువరకు తర్జన—భర్జనలు జరిగాయి. కాని, ఎంత పెంచినవారైనా, కన్నవారు కాదు కాబట్టి వర్తకుని కోరికను ఆడమ్స్ ఒప్పుకోక తప్పిందికాదు. ఆడమ్స్—దంపతులకన్నా పదింతలు విచారించింది యువరాణి. పదహారు సంవత్సరాలనుండి తనదిగా చేసుకున్న స్థలాన్ని విడిపోలేకపోయింది. కాని ఆడమ్స్ ఆమెను సముదాయించి, క్రొత్తస్థలం అలవాటుపడేవరకు తోడుగా ఉంటుందని తన పెద్దకూతురు ఆనీగార్డన్‌ను కూడా పంపాడు.

వర్తకుడు ఇద్దరమ్మాయిలతో గాథెన్‌బర్గ్‌కు ప్రయాణమయ్యాడు. అక్కడ ఆ ఇద్దరమ్మాయిలు ఒకరి కొకరు తోడుగా ఉంటూ, క్రొత్త వింతలను చూస్తూ, పాత విషయాలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ, సరదాగానే కాలం గడిపారు. ఈ యువతుల ప్రవర్తన, అందచందాలు చూచి, ఆ ఊరివారంతా ముగ్ధులయ్యారు. కొంతకాలానికే థామస్ ఎర్స్‌కిన్ అనే యువకునితో ఆనీగార్డన్‌కు పరిచయమైంది. వారిద్దరు ఒకరి నొకరు ప్రేమించుకొని పెళ్ళిచేసుకోవాలను కున్నారు. థామస్ ఆ ఊళ్ళో ఒక వ్యాపారి. అందమైనవాడు. ఆనీకి అన్నివిధాలా తగిన వరుడు. ఈ విషయం వెంటనే ఆడమ్స్ దంపతులకు తెలియపర్చబడింది. ఒక సుముహూర్తాన ఆనీ, థామస్‌ల వివాహం జరిగింది.

వివాహం అయిన రెండురోజులకే థామస్‌కు తాను కెల్లీ అనే సామంత రాజ్యానికి ప్రభువయ్యాడనే ఆశ్చర్యకరమైన వార్త వచ్చింది. థామస్, కెల్లీ ప్రభువులకు చాలా దూరబంధువు. ఆ రాజ్యపు సింహాసన మధిష్ఠించే యోగం తనకు వస్తుందని అతను కలలోకూడా ఊహించలేదు. కానీ, నాటి కెల్లీ ప్రభువు మరణించగానే, దగ్గర వారసులందరూ అంతకుముందే చనిపోయి ఉండడంవల్ల, ఆ వంశంలో మిగిలిన థామస్‌కు ప్రభువు—పదవి దక్కింది.

ఆనీగార్డన్—పెళ్ళవగానే, కొన్నాళ్ళు అక్కగారింట్లో ఉండిపోదామని వచ్చిన ఆనీ చెల్లెలు జొహానాను, థామస్ తమ్ముడైన మెథ్యూస్ ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు. అన్నగారి తర్వాత మెథ్యూనే కెల్లీ రాజ్యానికి ప్రభువయ్యాడు.

ఇలాగ, ఆడమ్స్‌గార్డన్‌కు సముద్రపుటొడ్డులో ఉయ్యాలలో దొరికిన "యువరాణి" అతని ఇంటికి ప్రభువులను అల్లుళ్ళుగా తెచ్చింది. తానుమాత్రం తనకు వచ్చిన ఒక సాధారణ యువకుని పెళ్ళాడి తన జీవితాన్ని ప్రశాంతంగా, సుఖమయంగా గడిపింది. తన చేతికివచ్చిన మేనమామ ఆస్తినంతా దానధర్మాలకు వినియోగించింది. ఆ ఊరివారంతా ఆమె నొక దేవతగా చూచేవారు.

గార్డన్—కుమార్తెలు గానీ, యువరాణి గానీ, ఎవ్వరూ ఈనాడు లేరు. కానీ, ఏనాటి సంబంధమో అన్నట్టు, ఒక పాప తెచ్చిన అదృష్టాన్ని జ్ఞాపకం చేస్తూ, ఆనాటి ఉయ్యాలా, పాప దుస్తులూ నేటికీ ఉన్నాయి. ☆

తెరమీద తెరవెనుక

వీరాజీ

ఈ ఏడాది తారాపథంలో వున్న జగ్గయ్య

(గత సంచిక తరువాయి)

ప్రస్తుతం ఏడెనిమిది చిత్రాలలో నటిస్తున్న శ్రీ జగ్గయ్య నిజ జీవితంలో కాస్త చిత్రకారుడూ మరి కాస్త కవీ కూడా. పదండి ముందుకు అనే సినిమాకు 'కవిత్వం'తోపాటు బాధ్యత వహించిన యీ నటుడు, 'టాగోర్' పద్యాలంటే చాలా యిష్టపడతాడు ఆయనకు ప్రస్తుతం ఉన్న పథకాలలో టాగోర్ 'పొయిట్రీ' ని తెనుగు చెయ్యడం ఒకటి ఉన్నది

"పైగా మరొకటి "పొలిటికల్" డిక్షనరీ ఒకటి కూర్చాలనే ప్రయత్నం చేస్తున్నాను" అన్నాడాయన.

రాజకీయాలంటే పొలిటిక్స్ అంటారు చాలామంది. మొదటి పదం కన్నా రెండోది మాంచి పరిభాషక పదం. శ్రీ జగ్గయ్య రాజకీయ పారిభాషిక పదకోశం" ఒకటి కూర్చాలనుకోవడం —చాలా మంచిపనే. అది నెరవేరుతుందనే అనుకుంటున్నాను. అతను ఈ రాజకీయాలను చదువుకు జీర్ణం చేసుకుంటున్న చేసుకున్న వ్యక్తి కాబట్టి "శుభమ్—అలాగే చెయ్యండి" అన్నాను



నలుగురు పిల్లలూ తనదైన వ్యక్తిత్వం ఇంటా నలుగురూ ప్రశంసించే కెరీర్ బయటా గల వ్యక్తి జగ్గయ్య.

కవిత్వం అంటే మహాయిష్టం

శ్రీ జగ్గయ్య కవితా గోష్ఠులూ, కావ్య సమ్మేళనాలు (భారీ ఎత్తున కాదు) చెయ్యడం సర్దాయే! వారం వారమో నెలకోసారో రెండుసార్లో యిల్లాంటివి ఉంటే మేలని ఈయన ప్రయత్నం చేయడం —అది సినీకారులను కవిన వక్షంగానేనా ఆకర్షించలేకపోవడం జరగడం—గురించి ఆయన నాతో అన్నారు కాస్త బాధపడ్డారు కూడా!

"బహుశా మీకు క్లబ్బులూ గట్రా నచ్చవు కాబోలు" అన్నాను నేను

"పుస్తకాలు చదువుకోడం నా హాబీ" అన్నాడాయన పిలాసఫీ చదూతాను

విరాళానికి నాటకం

నాటకాలను ఆడటం అతనికి చిన్ననాటి విద్యే గాని, "మనోహర" నాటకం వేసి తెనాలిలో రెండు లక్షల రూపాయలు వసూలుచేసి స్థానిక కళాశాల వినియోగార్థం యివ్వడంవల్ల ఈ "నాటక కళ" ఒక ఉత్తమ ప్రయోజనాన్ని సాధించినదని ఆయన ఉద్దేశం ఆ సమయంలో తెనాలి పౌర సన్మానం జరిపింది ఈయనకు!

శ్రీ జగ్గయ్య 'మనోహర' నాటకం ఆ వూర్లో రెండుసార్లు వేశారు 'ఓహో' మన్నారు అంతా!


వైద్య కళాశాలకు అలాగే 'వరంగల్'లో కూడా ఈయన తన నాటక కళను సద్వినియోగంచేసి, చక్కని ప్రదర్శనం యిచ్చి లక్ష రూపాయలు యిచ్చాడు "రెండూ సార్థకమైన ప్రయత్నాలే. వచ్చిన విద్య దైవం యిచ్చిన వరం యిలా విద్యార్థులకు ఉపయోగపడ్డ గలిగాను అయామ్ హాపీ" అన్నాడాయన "తాను ప్రజాసేవకు సిద్ధమే" మొన్న రక్షణనిధికి 'రక్తతర్పణం' అన్న నాటకము జగ్గయ్య రాయడం మీ రెరుగుదురుగా.

ప్రమాదం తప్పిపోయింది

దైవం అంటే జ్ఞాపకం వచ్చింది

"మీరు నాస్తికులయిన సరోగం ప్రమాదమేం లేదుకదా ?" నవ్వుతూ అన్నాను నేను

"ఆ అన్వేషణ, ఆ సంఘర్షణ ముగిసింది. ఆ ప్రమాదం తప్పిపోయింది. నేను దైవభక్తుణ్ణే" అన్నాడాయన



'ఈ పుస్తకాలే నా స్నేహితులు.'

(ఫోటో: ప్రభాకర్)

తెరమీద తెరవెనుక



పెళ్లికానిపిల్లలలో...

"ఐతే శేషజాన్ని పాటించలేను మునుంచీ" అంటూ మరో సిన్సియర్ వాక్యం కలిపారు

శ్రీ జగ్గయ్య నటించిన సినిమాల్లో రకరకాల పాత్రలున్నై. వాటిల్లో 'ముందడుగు' చిత్రంలోని పాత్ర కొంత హాస్యానికి తావు నిచ్చింది. బాగా రాణించింది. తర్వాత 'జల్సారాయుడు' లో యితని సర్దా నటన రాణించింది. ఐతే 'తోడికోడళ్లు' అదివరకు 'అర్ధాంగి' చిత్రాలలోని పరిణిత పాత్ర నర్థంచేసుకున్న తీరు పలుపురి ప్రశంస లందుకున్నాయి. ఈ నటునికి గంభీరమైన పాత్రలు అతికినంత తతిమ్మా పాత్రలు అతకవన్నా సామర్థ్యం గలవాడు గనుక 'పాత్ర' ను లొంగదీసి నటించి "బాగులేదు" అనిపించకుండా చాలా సినిమాల్లో మెప్పించుకు నిల్చాడు. అలాగే 'వెలుగు నీడలు' చిత్రంలో లాంటి సంఘర్షణ గల పాత్రలను రూపొందించి ప్రేక్షక హృదయాలపై ముద్ర వేసుకోవడం యితని ప్రత్యేక ప్రతిభ.

"ఎం. ఎల్. ఏ" ఒక మంచి వ్యాలురాయి అయితే ఆదిన 'బంగారుపాప' ఒక తురాయి. ఈ నటుని చిత్రాల్లో భానుమతితో నటించిన 'వరుడు కావాలి.' అంజలీదేవితో నటించిన పెద్దరికాలు పేర్కొనదగ్గవి.

'విలని' ఉన్న పాత్రలు కొండొకచో 'విలన్' పాత్రలు హీరో పాత్రలు కూడా స్వీకరించి, నటించి ఒప్పించగలగడంకన్నా ఒక నటున్ని మెచ్చుకుందుకు ప్రత్యేకతలు అవసరంలేదు. 'కారక్టర్' నటన 'హీరో' లకు అక్కర్లేనిది—అంతరానిది కాదు. గనుక శ్రీ జగ్గయ్య అన్ని రకాల పాత్రలను ధరించి 'వాటి'కి తనకూ ఒక ప్రత్యేకతను తెస్తారని ఆశిస్తున్నాను.

నిర్మాణ రంగంలో....

శ్రీ జగ్గయ్య నిర్మాణ రంగంలో దిగుతూనే ఒక 'మంచి' చిత్రాన్ని తీశారు. 'మంచి' కి అర్థం 'సిన్సియర్ ప్రయత్నం' అయితే 'పదండి ముందుకు' నిర్మాణ రంగంలో ఒక ముందడుగే.

"ప్రేక్షకులతో ఉత్తమాభిరుచిని సినిమాల

తెరమీద తెరవెనుక

వాళ్ళే కలిగించాలి'' అంటా డాయన.

''మంచి విమర్శలను తీసుకుంటాను'' అనే యీ నటునిలో తన సినీకారులకు ప్రాతినిధ్యం వహించి వాళ్ళ అవసర అనవసరాలను ఎలుగెత్తి చాటగల ధైర్యమూ యత్నమూ ఉన్నది.

బహిరంగంగా, సభలలోను అక్కడా అవకాశం దొరికితే చాలు శ్రీ జగ్గయ్య సినిమాలవాళ్ళు, వాళ్ళ కష్టసుఖాలూ వివరించి వాళ్ళపట్ల సానుభూతి సోదరమైన భావన కలిగించే విధంగా మాట్లాడతారు అది ఆయని ప్రతిభ ఉద్యమం.

''సినిమా కెరీర్‌లో ఉన్నవాళ్ళ భవిష్యత్తుకు గల సెక్యూరిటీ ఏమిటి? వాళ్ళకి ప్రావిడెంట్ ఫండా? పెన్షనా? లేక రిటైర్‌మెంటు వయస్సు దాకా ఉద్యోగం హామీయా? ఏమిటి ఉన్నది?'' ఏదీ లేదు గనుక వాళ్ళు లక్షలు లార్జిస్తున్నారనే వెపం వేయకండి ఎందుకంటే ఆ వృత్తి లక్షణ లక్ష్యాలను అవధులను, వాళ్ళ రాబడిని బేరీజు వేసి చూస్తే—మిగతా వృత్తులలోకి మల్లే అదీ సరికి సరిగానే ఉంటుంది — పైగా 'టాక్స్' లున్నాయిగా!—''

అలాగే శ్రీ జగ్గయ్య సినిమా కళాకారుల ప్రతిపత్తికీ గౌరవానికీ కూడా పాటుపడే వ్యక్తియే!

వెనుకటి కోసారి బెజవాడలో ఏదో సినిమా శత దినోత్సవ సభలో వినోబాభావేగారు వాల్‌పోస్టర్ల మీద విరుచు కుపడటాన్ని విమర్శించారు శ్రీ జగ్గయ్య

శ్రీ జగ్గయ్యకు మంచి మాటకారితనం, అధ్యయనము, పరనాసక్తీ, నటనా పటిమ ఉన్నాయి గనుకనే కేవలం 'గ్లామర్' మీదనే గాక 'ప్రజాప్రేమ'ను 'కళా జీవితాన్ని' కృషించి సాధించుకుని పురోగమిస్తున్న వ్యక్తిగా పేరు పొందారు. ప్రస్తుతం నిర్మాతగా ఒక మధ్య తరగతిజీవితాన్ని ''చిత్రించే'' ప్రయత్నంలో ఉన్నారుట.

ఈ నటుడు ఈ ఏడాది చిత్రా లన్నింటా ప్రేక్షకుల ఆదరణా, మన్ననా పొందాలని ఇతని ఆశలూ ఆశయాలూ ఫలించి మారు చిత్రాలు కూడా త్వరలోనే పూర్తి చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ★

అనుబంధాలులో జగ్గయ్య.





2-8-1963 శుక్రవారము మొదలు

8-8-1963 గురువారము వరకు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రశాంతంగా జరిగే సమయం. వృత్తిలో మీ శక్తి సామర్థ్యాలు వినియోగించి ఫలితం పొందగలుగుతారు. అధికారుల ప్రాపకం లభిస్తుంది. కుటుంబ కార్యకలాపాలలో భిన్నాభిప్రాయాలు కనుపించినా మొత్తంమీద సవ్యంగా జరిగిపోతవి. ఏదో ఒక రూపంలో ఇతరుల నిమిత్తం ధనవ్యయం చేయవలసి వస్తూ ఉంటుంది. స్థిరాస్తుల మీదగాని, వ్యాపారాలలోగాని మీరు అనుకొన్న దానికంటే అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. ప్రత్యక్షంగా శత్రుబాధ ఉండదు. కాని, అందును గురించిన యోచనలు మాత్రం ఉంటవి నిద్రాభంగము, పైత్య ప్రకోపంవల్ల కలిగే బాధలు, వీటివల్ల చురుకుగా జరుగుతున్న పనులకు అంతరాయం కలుగుతుంది. వ్యవహార రంగంలో స్థిర సంకల్పం అవసరం. ఎంతో జాగ్రత్తగా ఉన్నామని అనుకొంటూ పొరపాట్లు చేయటం, వస్తువులు పోగొట్టుకొనటం జరుగుతవి. 7, 8 తేదీలలో లాభవార్తలు, ప్రయాణం.

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

''కంటికి కనుపిస్తుంది, చేతికి అందదు'' గౌరవం పెరుగుతుంది. పిల్లలను గురించిన యోచనలు అధికమవుతవి. అధికారుల సహాయం సమయంలో అందకపోవచ్చు. నలుగురినీ చేర్చుకొని ఒక పని సాధిద్దామనుకొంటారు. కాని, అది అంత తేలికగా సాగదనే విషయం తెలుస్తుంది. బంధుమిత్రుల వ్యవహార వ్యాపారాలలో మీరు సౌఖ్యం కలిగించుకోవలసి వస్తుంది. బుద్ధిబలం చూపించి ఎదటివారిని ఆకర్షించగల అవకాశాలు లభిస్తవి. ధన సంబంధమైన బాధ్యతలు పైన వేసుకోవద్దు. హాస్య ప్రసంగాలు హద్దు మీరకుండా చూచుకొనవలసిన సమయం. ఈ వారంలో ఒక్కొక్క రోజు జరిగిన కొలదీ సమస్యలు, భారము తగ్గిపోతూ ఉంటవి, 6, 7 తేదీలలో వృత్తిలో గొప్పదనం, మంచి వారితో స్నేహము.

ఈ వారము ధరలు

వేరుశనగ పప్పు ధర మందీ అవుతుంది. వారం రెండవ భాగంలో అకస్మాత్తుగా పెరుగుతుంది నూనెల రకాల ధరలు గతవారంలో వలె నిలుస్తవి. నూవుల ధర తగ్గి మరల పెరగవచ్చు. శనగల ధర మందీ అవుతుంది. కర్పూరం వెల బాగా పెరిగే అవకాశాలున్నవి పసుపు ధర మందీ వచ్చినా మరల క్రమంగా పెరుగుతుంది.

మిధునం:

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

దేనికైనా ఆరంభంలో ఆలస్యమే కాని, ఆరంభిస్తే మాత్రం ఆగుతుందనే మాట ఉండదు. మొత్తంమీద సుఖం మాత్రం తక్కువ. ఒక వ్యవహారం పూర్తి అయ్యేవరకూ రహస్యం అనేది అవసరం పదిమందిలో పలుకుబడి పెరిగే సమయం మీ వృత్తిలో అశక్తుల సంబంధంవల్ల అవకాశం జారవిడుచుకోవలసి వస్తుంది. ఇంతకు ముందు సంబంధంలేని వ్యక్తులతో లాభకరమైన లావాదేవీలు ఆరంభం అవుతవి. ప్రయాణాలు, విలువగల వస్తువులు కొనటాలు అనుకొన్న వెంటనే సాగవు ప్రస్తుతం పరుల నిమిత్తం ధనరూపంలో గాని, వాగ్రూపంలో గాని సహాయ బాధ్యతలు పెట్టుకొంటే చిక్కు పడతారు. బండ్లు ఎక్కటం, కత్తులు ఉపయోగించుట మొదలయిన సమయాలలో జాగ్రత్త. 5, 6 తేదీలలో శుభవార్త, మానసికంగా శ్రమ.

* * *

కర్కాటకం:

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

గౌరవప్రదమైన కాలం. వృత్తిలో శక్తివంతంగా పనిచేయ గలుగుతారు. ఈ సమయంలో జరిగే మార్పులు శ్రమకరంగా ఉంటవి. కొంతవరకు లాభదాయకంగా ఉంటవి. కుటుంబంలో ఖర్చు అధికమవుతుందే కాని, సుఖము, శాంతి లభిస్తవి. బాహ్య కార్యక్రమాలలో డబ్బుకు సంబంధించిన సర్దుబాట్లు శ్రమకరంగా సాగుతవి. అధికంగా యోచించటమే కాని చివరకు అన్ని పనులు సహజంగానే సాగిపోతవి. ఎదటివారి మనస్తత్వాన్ని తెలుసుకొని సహాయం కోరవలసిన సమయం. బంధుమిత్రుల రాకపోకలు విశేషం. మీ క్రింది

గ్రహస్థితి

మిధునంలో రాహువు, కర్కాటకంలో సూర్య, శుక్రులు, సింహాలో బుధుడు, కన్యలో అంగారకుడు, ధనుస్సులో కేతువు, మకరంలో శని, మీనంలో గురువు, ధనుర్మకర కుంభ మీనాలలో చంద్రుడు.

వారఫలాలు

పనివారు మీ మాటను లెక్కపెట్టక పోవచ్చు. వ్రాతలలోను, లెక్కలలోను పొరపాట్లు దొర్లగల అవకాశా లున్నవి. 4, 5 తేదీలలో ఇతరులవద్ద నుంచి రావలసిన డబ్బు వస్తుంది. శుభకార్యాలు.

*　*　*

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

తలవని తలంపుగా పేచీలు వస్తవి. త్రిప్పట ఎక్కువ. అనేక సందర్భాలలో ఇంతకుముందు మీరు అనుకొన్నట్లుగానే జరుగుతుంది. ఆదాయము ఖర్చు కూడా అధికంగా కనుపిస్తవి. తరచు పదిమందితో కలిసి ఏదో ఒక భారీ ప్రయత్నం కొనసాగిస్తూ ఉంటారు. కోర్టు కచేరీలలో గౌరవం పెరుగుతుంది. పిల్లల మూలంగా సంతోషం లభిస్తుంది. వెదుకబోయిన తీగ కాలికి తగిలిం దన్నట్లుగా అతి ముఖ్యమైన వ్యవహారం పరిష్కార మవుతుంది. ఉద్యోగ వృత్తులలో తోటివారిని కలుపుకొని ప్రశాంతంగా పనులు జరుపుకొంటారు. దైవకార్యాలు జరుగుతవి. వారం రెండవ భాగంలో అకస్మాత్తుగా జరిగే సంఘటనలు మిమ్మలను ఆందోళన పరుస్తవి. 3, 4 తేదీలలో ఇతరుల కుయుక్తివల్ల శ్రమ, అనుకూల వార్తలు.

*　*　*

కన్య :

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

కుటుంబ పరిస్థితులు శక్తికి మించినట్లుగా తోస్తవి. చురుకుగా ఏపని చేయటానికి తోచదు. అధికారులవల్ల మాట రాగల అవకాశాలున్నవి. బంధు సహాయం లభిస్తుంది. కుటుంబంలో పెద్దవారికి అనారోగ్యాలు చేసే సమయం. మీరు ఏ పనిలో దిగినా మీకు సంబంధించినవారిని సంతృప్తి పరచటం అనేది అవసరం. కొన్ని సందర్భాలలో అపవాదులు రాగల సూచన లున్నవి. క్రొత్తవారితో స్నేహం కాని, వ్యాపార వ్యవహారాలు కాని, సాగించి కలహించుకొనవలసిన అవసరం రాకుండా చూచుకొనండి. ఈ వారంలో మీరు అనుకొన్నంత ఫలితం కనుపించదు. రక్తదోషమువల్ల గాని, గాయము, వ్రణము మొదలయినవానివల్ల గాని బాధ కలుగుతుంది విద్యార్థులకు మనశ్శాంతి తక్కువ. 2, 3 తేదీలలో సుఖ లోపము, ఇతరులవల్ల అనవసరమైన ప్రశ్నలు.

*　*　*

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

తాత్కాలికంగా శ్రమ కనుపిస్తుంది. అయితే మీ పద్ధతులను, మర్యాదను చక్కగా కాపాడుకొనగలుగుతారు ధర్మ శుభ కార్యాలు సులభంగా జరుగుతవి. సంఘ కార్యాలలో పాల్గొంటారు. ఆదాయంకన్నా ఖర్చులు అధికంగా కనుపిస్తవి. గౌరవనీయులైనవారి స్నేహం లభిస్తుంది. దూరమందున్న బంధువుల వద్ద నుంచి విసుగును పుట్టించే వార్తలు తెలుస్తవి. అధికారులలో అతి చనువు మంచిదికాదు. ప్రయాణాలు చేస్తారు. చిన్న చిన్న పనులు ఒకదాని కొకటి పెరిగి చివరకు శక్తికి మించిపోయే అవకాశా లున్నవి ఇతరుల వద్దనుంచి రావలసిన ధనం వస్తుంది. క్రొత్త వ్యాపారాల వంటి పనులలో ఆసక్తి కలుగుతుంది ఎదురుచూడని కష్టవార్తలు తెలుస్తవి. విశ్రాంతి తక్కువ. సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణం చేసుకొనటంవల్ల జయం పొందగలుగుతారు. 2, 3 తేదీలలో కార్యభంగము.

*　*　*

వృశ్చికం :

(విశాఖ 4–వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ప్రస్తుతం ఆరోగ్య సమస్యను ఎదుర్కొనవలసి వస్తుంది. ధన వ్యయం అధికం. ముఖ్యమైన బాధ్యతలను ఇతరుల మీద విడచిపెడతారు. కుటుంబ విషయాలలో ఏవో కొన్ని కొరతలు మిమ్మలను చుట్టుకొంటవి. సంఘంలో గౌరవ ఆదరణలు లభిస్తవి. మీరు ఏ పనిలో ఉన్నా మనస్సు మరొకచోట పనిచేస్తూ ఉంటుంది. వృత్తి ఉద్యోగాది విషయాలలో మీ ఆలోచనలు అనుకూలిస్తవి. స్నేహితుల సలహా ఒక సందర్భంలో మిమ్మలను విసిగించినా ఉపయోగకరంగా ఉంటుంది. తరుచు అధికారులను కలుసుకొనే అవకాశాలు లభిస్తవి. క్రొత్త క్రొత్త యోచనలు ఆరంభ మవుతవి. ప్రయాణ సూచనలున్నవి. స్నేహితులవల్ల ధనవ్యయం అవుతుంది. ముందు ఎప్పుడో జరిగే పనులను గురించి ప్రయత్నాలు ఆరంభమవుతవి. 3, 4 తేదీలలో కార్యరంగంలో ప్రతికూలత, నౌకరులతో కలహాలు.

*　*　*

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

స్వతంత్రత, అధికారము పెరిగే సమయం. మానసికంగా ఆందోళన కలిగి తొలగిపోతుంది. ఆరంభించిన పనులను ఒక సందర్భంలో నిలుపవలసి వస్తుంది. పై అధికారులవల్ల ఆదరాభిమానాలు కనుపించినా, మీరు అనుకొన్నంత లాభం ఉండదు. వృత్తితో శ్రమకు తగిన ఫలితం ఉంటుంది ఈ సమయంలో వ్యవహారాల జోలికి పోవద్దు ఇతరులవద్ద నుంచి రావలసిన ధనం వస్తుంది. తలవని తలంపుగా మోసంవల్ల ధనం పోగొట్టుకొంటారు. కుటుంబంలో మీరు అనుకొనే పనులు జరుగుతున్నట్లే కనిపించినా, మార్పులు తప్పవు ముందు యోచనవల్ల చిక్కులను తప్పుకొంటారు. ఈ సమయంలో పెద్దరికం లేకపోయినా ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నించండి. ఉత్తర దిక్కు నుంచి శుభ వార్తలు తెలుస్తవి 4, 5 తేదీలలో ధన వ్యయం, బంధుమిత్రుల నిష్ఠురాలు.

*　*　*

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఈ సమయంలో గ్రహస్థితి మీ గౌరవాన్ని తెలుపుతున్నది. కుటుంబ సమస్యల కొరతల నుంచి బయటపడతారు. ఆదాయం లోపించదు. కాని **చాలక ఇతరుల సహాయం కోరవలసి వస్తుంది.** వ్యవహారాలలో లాభం ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో క్రొత్త పద్ధతులను అనుసరించి ధన గౌరవాలను పొందగలుగుతారు. మీ సుఖమును గురించి శ్రద్ధ వహించకపోవటంవల్ల ఒక సమయంలో తీవ్రంగా బాధపడవలసి వస్తుంది. ప్రయత్నాలు ఒక సమయంలో ఎదురు తిరిగినట్లు తోచినా క్రమంగా దారికి వస్తవి. ఈ సమయంలో చేసే ప్రతి కార్యక్రమము రాబోవు కాలములో ఫలితానికి వస్తుంది. మనోధైర్యం బాగుంటుంది. రహస్య విషయాలను తెలుసుకొనగలుగుతారు. క్రొత్త మనుష్యులతో కలసి ఏపనీ చేయతగిన సమయంకాదు. 5, 6 తేదీలలో సంతోష వార్తలు, బంధువులవల్ల సహాయము.

*　*　*

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఉత్సాహవంతమైన సమయమే. శత్రువులను అణచ గలుగుతారు. ఇతరులు చేసే స్తోత్రాలను లెక్కకు తీసుకొనవద్దు. వృత్తిలో మిమ్మలను శ్రమ పెట్టటానికి ప్రయత్నించే వారుంటారు. ఇతరుల మాటను నమ్ముకొని మీరు మరొకరికి మాట ఈయటం అనేది ఇబ్బందులకు దారి తీస్తుంది. ముందు వివరం తెలుసుకొనకుండా ప్రవేశించిన పనుల విశేష శ్రమను సహించుకొనవలసి వస్తుంది. దైవానుగ్రహంవల్ల అన్ని ఘట్టాలలోను సులభంగా ముందుకు పోగలుగుతారు. కుటుంబంలో శుభ సంతోషాలు కలిసి వస్తవి. ప్రస్తుతం ఆదాయం కొంత తగ్గినట్లు తోచవచ్చు. వ్యవహార విషయాలలో మీ జాగ్రత్త ఉపయోగించకపోవచ్చు. దేనికైనా నిదానంగా యోచించి చేయటం అవసరం. పిల్లల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించవలసిన సమయము 6, 7 తేదీలలో దేహబాధలు, పనులలో ఆటంకాలు.

*　*　*

మీనం :

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి.)

ఒకప్రక్క పేచీలు వస్తూ ఉంటవి. అయినా పనులు మాత్రం సహజంగా జరిగిపోతూ ఉంటవి. వృత్తిలో మీ స్థితి పెరుగుతుంది. సుఖం తగ్గినా పట్టుదలతో మీ మాటను సాగించుకొంటారు. కృతజ్ఞత లేనివారితో లావాదేవీలు జరిపి బాధ పడవలసిన సమయం: ముందు ఎప్పుడో ఉపయోగించగల వస్తువుల నిమిత్తం ధనం వినియోగిస్తారు వారం మధ్యలో అవసరమైన సహాయం లభించక కష్టపడతారు. బంధువుల ఇండ్లకు ప్రయాణాలు చేస్తారు. సాధారణంగా ఈ సమయంలో యంత్ర సంబంధమైన పనులలోను, ఆయుధాలతోను చాలా జాగ్రత్తగా ఉండండి. వ్యాపార సంబంధమైన పనులలో అమితంగా ధనం వినియోగించి ఇబ్బందులను ఎదుర్కొనవలసి ఉంటుంది. స్థిరాస్తులు కొనే ప్రయత్నాలు అనుకూలించేటట్లు కనుపించవచ్చు. జరుగవు. 7, 8 తేదీలలో అనారోగ్యాలు, త్రిప్పటతో కూడిన పనులు. ★

కన్నీటి బొట్టు

25—వ పేజీ తరువాయి

చూసి అందులో ఏమీ లోపం లేదని అతణ్ని పిచ్చాడికింద జమకట్టి అతని మాటలు లెక్క చెయ్యకుండా వెళ్లిపోయారు. కొంతమంది ఎందుకన్నా మంచిదని జాగ్రత్తపడుతూ దాటిపోయారు. అంతవరకూ అతడి మాటలమీద కాస్త నమ్మకముండి వెళ్లకుండా ఆగినవారు కూడా అతడిని హేళనచేసి వెళ్లిపోయారు.

'పుణ్యానికిపోతే పాపం ఎదురయిం' దన్నట్టయింది సుదర్శనానికి. చాల అవమానం పొందినట్టు 'ఫీ' లయ్యాడు. ఎన్నడూ లేనిది హేళనలకు గురికావడం చాల దుర్భర మనిపించింది .... అందరికీ సహాయం చెయ్యాలనుకునే వారిని ఎవ్వరూ గుర్తించరు. అందర్నీ తమ హస్తాల్లో కీలుబొమ్మల్లా చేసుకుని ఆడించా లనుకునే వారిని అందరూ అభిమానించి గౌరవిస్తారు. ఇదే కలియుగపు అమాయక ప్రజలు చేసే మొదటి తప్పు .... అంతటి విచారంలోనూ మాయమైన్ల దరహాసం చిందింది.

ఒకవేళ 'మంచికి పోతే చెడు జరిగి' నట్టు స్తంభం తనమీద పడ్తే ?—అయ్య బాబోయ్. ఇంకేమన్నా ఉందా ? తనను 'నాన్నా' అని పిలిచే వారు ఎవరూ లేకపోవడం చూసి భగవంతుడ్ని పోనీలే పాపం !" అని జాలితో పాపాయి నివ్వం బోతూ తన ప్రాణాల్నే హరిస్తాడా ? .... అసలు తనెందు కలా అనుకోవాలి ? దయామయుడైన ఆ భగవంతునికి తనమీద కనికరం లేకపోతే ఎందుకు రెండు సంతోష వార్తలను ఒక్కమారుగా విన్పిస్తాడు ?

అసంకల్పితంగా వెనక్కి తిరిగి చూశాడు. అక్కాతమ్ముళ్లు గాబోలు బడి మొగొట్టే యింటి కెడుతున్నట్టున్నారు. ఆ అమ్మాయికి ఏడెనిమిదేళ్లుండవచ్చు. అబ్బాయి రెండు మూడేళ్ల చిన్నవాడిలా కన్పిస్తున్నాడు. ఇద్దరూ చూడ ముచ్చటగా ఉన్నారు. ఆ చిన్నపిల్లలను చూడగానే తన 'కర్తవ్యం' సంగతి మరిచిపోయాడు సుదర్శనం. ఎందుకనో వారినోమాటు పల్కరించా లన్పించింది ... కాని వారు తనను దాటిపోతున్నా నిశ్చలంగా చూస్తుండిపోయాడు వారి వైపు నోరు మెదల్పకుండా.

ఉధృతంగా ఒక గాలి కెరటం వీచింది—వారు సరిగ్గా ఆ దీపపు స్తంభం క్రింద ఉన్న క్షణాన. ఇద్దరూ అక్కడే ఆగిపోయారు. ఆ అమ్మాయి గట్టిగా కళ్లు మూసుకుని తన తమ్ముణ్ని పట్టుకుంది. ఆ అబ్బాయి భయంతో అక్కను గట్టిగా కౌగలించుకున్నాడు.

సుదర్శనం వారికేసి చూస్తుండగా దీపపు

స్తంభం గురించి జ్ఞాపకం వచ్చింది. 'హా!' అని గట్టిగా ఎలుగెత్తి అరిచాడు. కానీ, ఆ అరపును గాలి మింగేసింది మధ్యలోనే. భయంకరమైన చిత్రం అతడి మదిలో మెదిలింది. గాలి కెరటం తాకిడికి ఆ స్తంభం మరింత ఎక్కువగా వూగ సాగింది. వారిని రక్షించాలని ముందు కదుగు వేసి, తన కుడిచేత్తో కౌగలించుకొని ఉన్న ఆ ఇద్దరు జీవుల్ని విసురుగా ఇవతలకు లాగాడు. స్తంభం గరిమనాభి తప్పింది మరు క్షణంలో!

అబ్బాయి క్రింద పడిపోయాడా బలమైన విసురుకు. ఏడుస్తూ లేచి నిలబడి, నేల కొరిగిన ఆ స్తంభంవైపు అబ్బురంగా చూసి, తన 'ఆరున్నొకటవ రాగం' పూర్తిగా మరచిపోయాడు. ఆ అమ్మాయి పెంపుటమ్మ, సందర్భాన్ని అర్థం చేసుకో గలిగిందేమో సుదర్శనం వైపు కృతజ్ఞతతో నిండిన బెదిరిన కళ్ళతో చూసింది. చాల వేగంగా కొట్టుకుంటున్న సుదర్శనం గుండె క్రమంగా వేగం తగ్గి 'నార్మల్'కు వచ్చింది. ఆ చిన్నపిల్లలన్నా తన వర్ణం చేసుకోగల్గారని అతని హృదయాంతరాళం ఆనందంతో, సంతృప్తితో నిండిపోయింది.

"మీ యిల్లెక్కడ పాపా?" అని అడిగాడు. 'ఫలాని చోట' అని గుర్తు చెప్పిందా అమ్మాయి. తమ ఆఫీసరుగారింటి పరిసరాల్లోనని గుర్తించి "అక్కడ ఎమ్. ధర్మరాజుగారని ఉన్నారో కాయన! తెలుసా?" అని అనుకోకుండానే అడిగాడు.

గట్టిగా నవ్వేసిందా అమ్మాయి- అది చూచి కాబోలు అబ్బాయి కూడా శృతి కలిపాడు. సుదర్శనానికేమీ అర్థంకాలేదు—"ఆయనే మా తాతయ్య! .... మా అమ్మ నాన్న!" అనేదాక.

ఔను! ఆఫీసరుగారి తాలూకే వన్నమాట! 'ఆఫీసరుగారి ఋణం ఎలా తీర్చుకోవాలా' అని ఆలోచిస్తూ తనకు తెలీకుండానే తీర్చుకొన్నాడన్నమాట! శూన్యంలోకి చూస్తూ తృప్తిగా చిరునవ్వు చిందిస్తున్న సుదర్శనంతో "వస్తామండీ!" అన్నారిద్దరూ గౌరవంగా.

ఆపిల్లలిద్దరూ ఇంటిదారి పట్టారు. వారు కనుమరుగైందాకా అటే చూస్తూ నిలబడ్డాడు. మధ్యలో వారు కూడా ఒకటి రెండుసార్లు వెనక్కి తిరిగి అతనికేసి చూసి నవ్వారు. వారి మీద అతనికీ, అతని మీద వారికీ ఏదో ఆప్యాయత ఏర్పడింది .... వారు దూరమైన తర్వాత గడియారంకేసి చూశాడు పదకొండు గంటల పదిహేను నిముషాలయింది. కానీ యెండ మాత్రం వేళకు తగ్గట్టు లేదు. భూలోకంలో జరిగే వింతలూ విశేషాలు వీక్షించాలన్నట్టుగా సాగుతున్నాయి. మందగమనంతో చాల కొద్దిగా ఉన్న మేఘ శకలాలు.

ఇవేళ ఎంత సుదినం! తన డైరీలో రంగులతో దిద్దుకోవాలసిన రోజు! ఇటువంటి దినమే కవితం ఇంకా ఒక్కటైనా కన్పిస్తుందా తన శేష జీవితంలో?

కొంతమంది ప్రాణాల్ని కాపాడడానికి ప్రయత్నించాడు తను. అంతేచాలు! వాళ్ళు చనిపోతే మాత్రం ఏమయింది? .... కారికింకా భూమ్మీద నూకలున్నాయి కాబోలు బ్రతికారు! అంతేకాని తను చేసిన ప్రయత్నంవల్ల కాదుగా? .... అయినా తన కర్తవ్యం తను నిర్వర్తించాడు! చివరికి పాల బుగ్గల పసికందుల్నిద్దర్ని రక్షించ గల్గాడు! వాళ్ళిద్దరూ యింటికి వెళ్ళి, తను వారిని రక్షించిన విషయం తెలియపరుస్తారు. ఆయన హడావుడిగా తన ఇంటికి వచ్చి కృతజ్ఞత తెల్పు .... ఛీ ఛీ! ఎంత నీచంగా ఆలోచిస్తున్నాడు తను! వారివలన ఏదో ఆశించి ఉపకారం చేసినట్టవుతుంది! కానీ నిజంగా తనకే ఉద్దేశమూ లేదు. 'మీ ఋణం నేను తీర్చేసుకున్నాను!' అన్నట్టవుతుంది.... ఆ పిల్లలీ విషయాన్ని ఇంట్లో చెప్పకుండా ఉంటే... అదే చాలు—తనకు కావలసిందదే! పొగడ్త కాదు తనకు ప్రతిఫలం! ప్రతిఫలాపేక్షతో కాదు తని కర్తవ్యభావం వహించింది! గుప్తంగా ఉంచాలీ విషయం! .... అయినా వారికి తన పేరు చెప్పలేదుగా! నా కేమని చెబుతారు? ....

పందు మలుపు తిరిగాడు. ఆ యిరుకైన వీధి చివరకు వెళ్ళి కుడివైపుకు తిరిగి ఓ పది గజాలు నడిస్తే సుదర్శనం ఇల్లు వస్తుంది నాలు గడుగులు వేశాడు ఎదురుగా ఒక లారీ చాల వేగంగా వస్తోంది డ్రైవరు తప్ప తాగినట్టున్నాడు! లేకపోతే ఆ ఇరుకు వీధిలో అంత వేగాన్నందుకుంటాడా? చాల ప్రక్కకు తప్పుకొని ఒక ఇంటి గోడ నానుకున్నాడు సుదర్శనం. ఆ వేగాన్ని చూశాక గట్టిగా కళ్ళు మూసుకున్నాడు. అంతే! అదే చివరిసారి కళ్ళు మూయడం! ఆ మూసిన కన్ను లిక తెరువలేదు .... వేగంగా వస్తున్న లారీ స్టీరింగ్ తప్పి గోడను గుద్దుకుంది. ఆ గోడకు లారీకీ మధ్య సుదర్శనం .... లారీ ఆగిపోయింది. గోడ కూలిపోయింది. సుదర్శనం ప్రాణం వాయువైంది.

జనం చాలమంది ప్రోగయ్యారు. అందులో ఓ పిచ్చాడు చోద్యంగా నవ్వుతూ "ఆ బొమ్మయ్య నిద్రమత్తుతో తూగుతూ అడ్డంగా గీచిన గీత..." అని ఏదో చెప్పబోయి అర్థోక్తిలో మానేసి గట్టిగా నవ్వాడు మళ్ళీ ......

భూలోకంలో జరిగే వింతల్ని విశేషాల్ని చూడాలని వచ్చిన మేఘ శకలాలు ఆ విపరీతాన్ని, దారుణాన్ని చూశాక చాటుగా కన్నీటిబొట్లు రాలుస్తూ విచ్ఛిన్నమించాయి .... ★

కొలంబా

23 వ పేజీ తరువాయి

వచ్చావని మన వాళ్ళెవరో చెప్పగా నిన్ను చూడాలనిపించి..."

ఆర్నో ఆమెను తిరిగి దగ్గరగా తీసుకున్నాడు; తర్వాత కర్నల్ గారి వైపు తిరిగి :

"మా చెల్లెలు—కాని చెప్పకోక పోతే ఎవరో నాకు తెలిసేది కాదు—కొలంబా! ఈయన కర్నల్ సర్ థామస్ నెవిల్—కర్నల్ గారూ నన్ను క్షమించండి, కాని ఈ రాత్రికి మీతో భోజనానికి రాలేను...మా చెల్లెలు..."

"ఆ! ఇంకెక్కడ భోజనం చేస్తావబ్బాయ్?" అని అరిచాడు కర్నల్ గారు. "ఈ సత్రంలో ఒక భోజనం గదే ఉందని నీకూ తెలుసు! మా భోజనం అక్కడే కదా! అమ్మాయి మాతోబాటు కలిసి భోజనం చేస్తే నేనూ, మా అమ్మాయీ సంతోషిస్తాము..."

కొలంబా తన అన్న వంక చూసింది. అతను అభ్యంతరం చెప్పలేక పోయాడు. అందరూ సత్రం పెద్ద గదిలో పోగయ్యారు. ఇదే కర్నల్ గారి భోజనం గదీ, 'డ్రయింగ్ రూమూ' కూడా. మిస్ నెవిల్‌ని పరిచయం చేసినప్పుడు కొలంబా వినయంగా తలవంచింది కాని మాట్లాడలేదు. కొత్తవారిముందు బిడియపడుతోందని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. అసలు విదేశీయుల ముందు నుంచోనటం ఆమెకి ఇదే మొదటి సారేమో! అంటే ఆమెలో అనాగరికత ఏకోశానా కనిపించదని కాదు. ఆమె ముందు తక్కిన వారే మోటుగా ఉన్నారనిపించేది. మిస్ నెవిల్‌కి ఆమె ధోరణి నచ్చింది; ఆ హోటలులో సరి అయిన పడక గదులన్నీ కర్నల్ గారి క్రిందనే ఉన్నాయి కాబట్టి మిస్ లిడియా కొలంబా తన

గదిలోనే చదుకోవచ్చునని దర్జాగా అనుమతి ఇచ్చింది

కొలంబా కృతజ్ఞతా పూర్వకంగా సమాధానం ఇచ్చి మిస్ నెవిల్ వనిక త్తె వెంట లోపలికి వెళ్లింది; ఎండలో దుమ్ము కొట్టుకు పోయిన ప్రదేశాలలో గుర్రం మీద ప్రయాణం చేసిన తర్వాత అవసరమయ్యే ప్రక్షాళనలు ముగించుకునేందుకు

తిరిగి వచ్చేటప్పుడు అక్కడ పెద్ద గదిలో ఉంచిన కర్నల్ గారి తుపాకులముందు ఆగి, "ఎంత చక్కటి తుపాకులు!" అన్నది. "నీవేనా అన్నయ్యా?"

"కాదు; కర్నల్ గారి ఇంగ్లీషు తయారీ తుపాకులు. ఎంత అందంగా ఉన్నాయో అంత మంచివి కూడ."

"నా దగ్గిరా అటువంటిది ఉంటే బావుండును." అంది కొలంబా.

"ఈ మూడిటిలో ఒకటయినా డెల్లా రెబ్బియా దే" అన్నాడు కర్నల్ గారు గట్టిగా. "అతని చేతిలో బాగా పనిచేస్తుంది. ఇవాళ పధ్నాలుగు సార్లు పేల్చాడు; పధ్నాలుగుసార్లు దెబ్బతీశాడు!"

ఈ ఉదార స్వభావ ప్రకటన పోటీలో ఆర్సో ఓటమి అతని చెల్లెలుకి చాలా సంతోషం కలిగించటం కర్నల్ గారు గమనించారు. అంత వరకు గంభీరంగా ఉన్న ఆమె ముఖం సంతోషంతో వెలిగిపోయింది. "నీక్కావలసింది ఏరుకో అబ్బాయి!" అన్నాడు. ఆర్సో వద్దన్నాడు. "పోన్లే మీ చెల్లెలు నీ బదులు ఏరుతుందిలే." కొలంబాకి రెండుసార్లు చెప్పనవసరం లేకపోయింది; తుపాకులలో నగిషీ పనులు తక్కువగా ఉన్నది తీసింది. కాని, అది చాలా మేలు రకం ఆయుధం. పెద్దగుళ్లు వాడే 'మాంటన్' తుపాకి. "దీని గుళ్లు బాగా పని చేస్తాయి," అన్నది.

ఆమె అన్న మొహమాట పడుతూ తన కృతజ్ఞతలు వెల్లడించాడు ఇంతలో భోజనానికి కూర్చోవచ్చుననే కబురు రాగానే ఈ సంఘటన వెనుకబడింది. బల్ల వద్ద కూర్చునే ముందు కొంచెం సంకోచం తెలుపుతూనే కొలంబా చివరికి తినేముందు మంచి 'కాథలిక్'ల 'సైన్ ఆఫ్ ది క్రాస్' పాటించటం మిస్ లిడియాకి ఆనందం కలిగించింది "ఓహో! అసలయిన పాతకాలపు మనిషి!" అనుకుంది తనలో. కార్సికా ప్రాచీన పద్ధతులకి ప్రతినిధిగా కనిపించే ఈ అమ్మాయిని జాగ్రత్తగా పరిశీలించాలని నిశ్చయించుకుంది. తన చెల్లెలు

ఇద్దరు మిత్రులు హోటల్ లో కల్సుకుని పలకరించుకున్నారు— పెద్దవాడు చిన్నవానితో "నీకూ నాకూ తేడ వుంది. నువ్వు పెళ్ళి చేసుకోక హోటలుకి వచ్చావు. నేనో పెళ్లి చేసుకొని వచ్చాను"

వి. కె. రావు (బెంగుళూరు)

అనాలోచితంగా, తమ పల్లెటూరికి సంబంధించిన విషయాలు ఎక్కడ చర్చిస్తుందో అని ఆర్సో జడుస్తూనే ఉన్నాడు. అయితే కొలంబా మాట్లాడకుండా అతను కత్తీ ఫోర్కూ మొదలయిన పరికరాలు ఏలా వాడుతున్నాడో గమనిస్తూ తనూ అతన్ని జాగ్రత్తగా అనుకరిస్తూ వచ్చింది. అప్పుడప్పుడు మాత్రం వింతగా, విచారంగా తన అన్న వైపు చూసేది; ఆర్సో చూపు ఆమె చూపుని కలిసినపుడు అతనే తన కళ్లని ముందుగా దించేసేవాడు, తన చెల్లెలు మవునంగా అడిగిన ప్రశ్న తెలిసినప్పటికీ సమాధానం ఇవ్వలేకపోయినట్లు. భోజనం వద్ద సంభాషణ ఫ్రెంచిలోనే కొనసాగింది—కర్నల్ గారికి ఇటాలియన్ బాగా రాదు. కొలంబాకి ఫ్రెంచి భాష అర్థం అవుతుంది కొన్ని ముక్కలు మాట్లాడ గలదు కూడా.

అన్నా చెల్లెళ్లు ఒకరితో ఒకరు ముభావంగా ఉండటం చూసిన కర్నల్ గారు, భోజనం ముగిసిన తర్వాత ఆర్సోతో, తనూ తన కూతురూ పక్క గదిలోకి వెళ్ళిపోతామనీ, తామిద్దరూ స్వేచ్ఛగా తమ కుటుంబ విషయాలు మాట్లాడుకోవచ్చుననీ చెప్పాడు. ఆర్సో మాత్రం, వెంటనే కర్నల్ గారి సదుద్దేశానికి తన కృతజ్ఞత తెలుపుతూ 'పియత్రానెరా' గురించి మాట్లాడేందుకు కావలసినంత అవకాశం ఉందన్నాడు పియత్రానెరా, ఆర్సో వాళ్ళ గ్రామం పేరు.

కర్నల్ గారు సోఫా మీద తన యథాస్థానం అలంకరించారు. మిస్ నెవిల్ ఎన్నో ప్రయత్నాలు చేసి, ఇక కొలంబాతో సంభాషణ అసంభవం అనుకున్నట్లుంది; ఆర్సోని 'దాంతె (Dante ఇటాలియన్ రచయిత-అ॥) రాసిన పద్యం ఒకటి చదవమంది. ఈ పద్యం ఆమెకి చాలా ఇష్టం. ఇది 'ఫ్రాంచెస్కా-దా రిమినా' కథకి సంబంధించినది. ('ఫ్రాంచెస్కా' అనే అమ్మాయి జియాంచియాత్తో రిమినాని వివాహం చేసుకోవలసివచ్చింది. కాని ఆమెకి తన మరిది పవోలో అంటేనే ప్రేమ ఇది తెలుసుకున్న ఆమె భర్త తన తమ్ముడినీ, భార్యనీ, చంపివేస్తాడు—అ॥) ఆర్సో, పద్యాల చరణాలను వల్లిస్తున్నప్పుడు కొలంబా దించిన తల పైకి ఎత్తింది; ఆమె కంటి పాపలు విచిత్రంగా మెరిసి పోవటం ప్రారంభించాయి; ముఖంలో రంగు వచ్చి పోయింది; ఆవేశంతో కదిలిపోయింది.

పఠనం అయిపోగానే "ఎంత బావుంది!" అన్నది. "ఎవరు రాశారన్నయ్యా!"

ఆరోన్ ఈ ప్రశ్న విని సిగ్గు పడ్డాడు. మిస్ లిడియా చిరునవ్వుతో, అది రాసిన కవి 'ఫ్లోరెంస్'కు

కొలంబా

చెందిన వాడనీ, మరణించి కొన్ని శతాబ్దాలు అయిందనీ చెప్పింది.

"మనం ప్రియత్రనరాకి వెళ్ళిన తర్వాత నీ చేత దాంతె చదివిస్తాలే!" అన్నాడు ఆరోన్.

"ఎంత బావుంది!" అన్నది కొలంబా మళ్లీ; మెల్లిగా తనలో తానే జ్ఞాపకం ఉన్న కొన్ని పాదాలు చెప్పకుంది. ఆవేశం ఆపుకోలేక కొన్నిటిని గట్టిగా వల్లించింది. వాటిని ఆరోన్ కూడా ఆ ధోరణిలో చదవలేడు

మిస్ లిడియాకి చాలా ఆశ్చర్యం వేసింది. "మీకు కవిత్వం అంటే చాలా ఇష్టంగా ఉందే!" అన్నది. "మొదటిసారిగా దాంతె చదివే అదృష్టం పట్టినందుకు మీ రంటే అసూయగా ఉంది."

"చూడండి మిస్ లిడియా!" అన్నాడు ఆరోన్, "ఇటువంటి చదువు రాని అమ్మాయిని కూడా కదిలించి వేస్తాడు దాంతె! ... కాదు, కాదు... కొలంబాకి కవిత్వం అంటే చాలా ఇష్టంట! చిన్నప్పటి నుంచీ పద్యాలు వల్లె వెయ్యటంలో, ఆశు కవిత్వం చెప్పటంలో పియత్రనెరాలోనే కాక చుట్టుపట్ల ఎక్కడా ఆమెకు సాటి ఎవరూ లేరని మా నాన్నగారు నా కొకసారి రాశినట్లు జ్ఞాపకం!"

కొలంబా ప్రార్థనా పూర్వకంగా తన అన్నవైపు చూసింది. మిస్ నెవిల్ కార్సికాలో ఆశు కవయిత్రు లుంటారని విన్నది. వారి పద్యాలు వినటానికి తహతహలాడుతూ ఉంది. కొలంబా ప్రతిభకి ఉదాహరణగా ఒక పద్యం చదవమని వేడుకొంది. తన చెల్లెలిని గురించి అంత గొప్పగా చెప్పిన ఆరోన్ కల్పించుకుని వారించ పోయాడు; దాంతె తర్వాత వాటిని వినటం తన దేశానికి ద్రోహం తల పెట్టినట్లే అన్నాడు. కాని, ఈ వాదా లన్నీ మిస్ నెవిల్ కోరికను మరింత బలపరిచాయి. ఇక కాదనలేక, "నసే! ఏదయినా ఆశువుగా చెప్తా, కానీ చిన్నదిగా ఉండనీ!" అన్నాడు చెల్లెలితో.

కొలంబా నిట్టూర్చి, ఒక నిముషం బల్లమీద పరిచిన గుడ్డ పంచ

దీక్షగా చూసింది; తర్వాత చూపు మీద దూలాలని పరిశీలించి, చేతితో కళ్లు కప్పుకుంది. తాము ఇతరులను చూడక పోయినట్లయితే తమని ఇతరులు కూడా చూడలేరని నమ్మే పక్షులవలే. ఆ తర్వాత విచారమైన స్వరంలో వల్లించింది. ఆమె పద్యాల అర్థం ఇలా ఉంటుంది:

'అమ్మాయీ - పావురమూ'

'కొండల వెనుక లోయలో—నిరంతరం కాసే ఎండలో—ఒక చీకటి ఇల్లు ఉంది — గడప మీద దుబ్బు మొలిచింది—కిటికీ తలుపులు మూసే ఉంటాయి — పొగ గొట్టంలో నుంచి పొగరాదు—మిట్ట మధ్యాహ్నం ఎండలో— ఒక కిటికీ తెరుచుకుంది—లోపలి అనాథ తన కదురు వడుకుతూ కూర్చుని ఉంది - వడుకుతూ పాడుకుంటోంది—విషాదపూరితమైన పాట— ఆమె పాటకి బదులుగా మరెవరూ పాడరు— ఒక నాడు, వసంతకాలంలో ఒక నాడు— పక్కనే చెట్టు మీద పావురం ఒకటి వాలింది—ఆ అమ్మాయి పాట విన్నది - అమ్మాయీ శోకం నీకు మాత్రమే కాదు, అన్నది—ఒక క్రూరమైన డేగ నా ప్రియురాలిని చంపి వేసింది— పావురమా, ఆ కిరాతకుడిని నాకు చూపు— మేఘాల మీద ఎగురుతున్నా సరే - నేలకి కూలేట్లు చేస్తాను - కాని నేను దీనురాలిని—నా దగ్గరికి నా సోదరుడి నెవరు చేరుస్తారు?— దూర దేశాలలో ఉన్న నా సోదరుడిని ? - అమ్మాయీ, నీ అన్నయ్య ఎక్కడున్నాడో చెప్పు — రెక్కలు కట్టుకుని చేరుకుంటాను'

"నిజంగా పావురం చాలా ఎత్తుగా ఎగిరింది!" అన్నాడు ఆర్సో ఆవేశంతో తన చెల్లెలిని కౌగలించుకుంటూ. సాధారణంగా అతని కంఠస్వరంలో ప్రతిధ్వనించే పరిహాసం పూర్తిగా పోయింది.

"మీ పాట చాలా చక్కగా ఉంది" అన్నది మిస్ లిడియా. "దీని మాటలు నా ఆల్బమ్‌లో రాసుకుంటాను. ఇంగ్లీషు లోకి అనువాదం చేసి స్వరం కడ్తాను."

ఒక్క మాట కూడా అర్థం కాని కర్నల్ గారు సయితం కొలంబాని అభినందించాడు. తర్వాత అన్నాడు: "పావురం అన్నావే, అమ్మాయ్! మనం ఇవాళ మాంసం కూర తిన్నామే, ఈ పక్షి దేనా?"

మిస్ లిడియా తన ఆల్బమ్‌తో తిరిగి వచ్చేసరికి ఆశు కవయిత్రి పాటని ఒక కాగితం మీద రాసి వేస్తోంది. కాని ఆమె రచన పద్ధతి మాత్రం ఆశ్చర్యం కలిగించేట్లుంది.

రావు:-ఇంతకీ నీకు అప్పు ఎందుకోయ్?

మూర్తి:- పెళ్ళిళ్ల సీజన్‌గా టెలిగ్రాములు కొట్టడానికే సగం జీతం అయిపోయింది.

పారంగపాణి

చరణాలు కాగితం మధ్య కాకుండా వరుసగా రాసినా ఒక్కొక్క చరణం తర్వాత కొంచెం ఖాళీ వదలటంవల్ల చదవటానికి కష్టంగా లేదు. కొలంబా వింత రచన మీద తనకు తోచినవి చెప్పింది. ఆర్సో తన చెల్లెలు సామర్థ్యం చూసి సంతోషించాడు.

నిద్ర పోయే సమయం వచ్చింది. అమ్మాయిలు ఇద్దరూ తమ గదికి వెళ్ళిపోయారు. మిస్ లిడియా తన నగలు తీసి బల్ల మీద ఉంచేటప్పుడు కొలంబా తను కప్పుకున్న శాలువ కింద నుంచి ఒక సన్నని, పొడుగాటిది ఏదో తీసి జాగ్రత్తగా తన తల మీద ధరించిన ముసుగు కింద పెట్టి మరీ బల్ల మీద ఉంచడం గమనించింది; తర్వాత ఆమె ప్రార్థనలు ముగించుకుని పక్క మీద పడుకుంది. ఆ వస్తువు ఏమిటో తెలుసుకోవాలని అనిపించి మిస్ లిడియా పిన్ను వెత్తుక్కునే మిష మీద దానిని బయటి తీసింది. అదొక సన్నని బాకు నలుపు, వెండి నగిషీ పని కల పిడి ఉంది. చాలా అందంగా ఉంది. ఖరీదు కూడా అధికంగానే ఉండి ఉండాలి.

"ఇక్కడ అమ్మాయిలు ఇటువంటి ఆయుధాలు ధరించటం అలవాటా!" అని అడిగింది మిస్ నెవిల్ చిరునవ్వుతో.

"చాలా అవసరం!" అని సమాధానం ఇచ్చింది. నిట్టూరుస్తూ కొలంబా. "దుష్టజనం చాలా ఉన్నారు!"

మిస్ నెవిల్ బాకు చేతబట్టి నాటకంలో లాగ ఇటూ అటూ, ఎ రినో పొడుస్తున్నట్లు, ఆడించింది.

"అవును...చాలా అవసరం. మెత్తగా వినటానికి ఇంపుగా ఉన్న కంఠస్వరంతో. "నన్నుగాని, నా స్నేహితుల్నిగాని కాపాడుకోవలంటే... కాని మీరు వాడినట్లు వాడితే లాభం లేదు: మీ పొడవాలనుకున్న మనిషి వెనక్కి జరిగాడంటే మీకే తగులుతుంది. అని లేచి "ఇదిగో ఇలా!" అ చూపించింది "మరణం తప్పదు కాని ఇది వాడే అవసరం లేనివా నిజంగా అదృష్టవంతులు!"

నిట్టూర్చి, తిరిగి పడుకుని కళ్లు మూసుకుంది. అప్పుడు ఆమె శిరసు చూస్తే ఆమె అందం, పవిత్రమయి స్వభావం స్పష్టం అవుతాయి. మినర్వా (గ్రీకు దేవత) విగ్రహం నిర్మించాలనుకుంటే ఫిడియాస్ (గ్రీ శిల్పి) వేరే నమూనా వెతికి ఉంవాడు కాదు.

(ఇంకా వుంది

ఉంటుందికదూ బావా !"

ఏమీ చెప్పకుండానే హాస్టలు కొచ్చేశాను.

ఒకరోజున మావయ్య వాళ్లింటికి వెళ్లేసరికి మధుసూధనం దిక్కుమోహంతో ఆ యింటినుంచి తిరిగి రావడం చూసేను. పేలవంగా నవ్వేసి వెళ్లిపోయాడు అతను. 'అతని ఈ ప్రవర్తనకి వెంటనే కారణం తెలిసింది కాదు. ఆ కారణం శకుంతల విడమరిచి చెప్పడంతో తల దిమ్మెత్తేలా ఆశ్చర్యపోయాను మధుసూధనంతో ఆమె అన్నదిట.

'మనసులో ఒక అభిప్రాయం పెట్టుకుని బయటికి మరో విధంగా ప్రవర్తించడం తన కిష్టంగాలేదనీ, ఇంకా ఆ పద్ధతితోనే సంచరించవట్టయితే ఈ స్నేహాన్ని తుంచుకోవలసి వస్తుందనీ' చెప్పిందిట.

అతను చిన్నబుచ్చుకున్నాట్ట.

కాసేపు మాటాడి నేను తిరిగి వెళ్లిపోతూండగా తనన గుండెల్లో దాచుకున్న మాటని పైకి చెప్పింది. ఆమెకు నచ్చిన అదృష్టవంతుడ్ని నేనేనట. ఆమాట విని ఆనందించిన మాట నిజం..

సరిగ్గా యిక్కడ్నుంచే నా ప్రమేయం లేకుండా చాలా దారుణాలు జరిగాయి. పరీక్షలు ముగిసిన తర్వాత రోజు నాన్న వొచ్చేరు. నా మొహాన్ని ఓ ఉత్తరం గిరాటు వేశారు. చదివాను. అది ఆకాశరామన్న ఉత్తరం. నాకూ శకుంతలకీ గల స్నేహాన్ని నీచంగా ఉదహరిస్తూ వ్రాశారు ఉత్తరం చదివేసి ఆయన కిచ్చాను.

"ని జవాబేమిటి ?" అన్నా డాయన ఉద్రేకంగా.

ఆయన వాలకం చూస్తుంటే భయంవేసింది.

"అన్నీ తెలిసిన నువ్వు యిలా చెయ్యడం ఏమీ బాగోలేదు. అక్కడికీ నిన్ను హెచ్చరిస్తూనే వొచ్చాను. నా కన్ను కప్పటానికి ప్రయత్నిస్తున్నావ్. జాగ్రత్త." అన్నారు.

ఆరోజే నా ప్రయాణానికి అన్ని ఏర్పాట్లూ చేశారు. ఎలాగో వీలు చేసుకుని మావయ్య ఇంటికి వెళ్లేను. ఆ వేళకి భాస్కరం వీధి గుమ్మంలో నిలబడి ఉన్నాడు. నన్ను చూడగానే అడిగాడు.

"ఈ గడపలో అడుగు పెట్టేముందు నీ నిర్ణయము కావాలి చెప్పు. శకుంతల కావాలని నిర్భయంగా చెప్పగలిగితేనే రా. లేదూ, వెళ్లిపో అంతే గాని ఒక ఆడపిల్ల జవితంలో ఆటలాడటానికి నీకే అధికారమూ లేదు."

అదిరి పడ్డాను అతని మాటలకి.

"నువ్వేమీ పసివాడివి కాదు. ఆ విషయం మీనాన్న మరిచిపోయేడు కాబోలు ఈ వీధిలో నిలబడి పెద్ద గోల చేసి మరీ వెళ్లేడు. మాకూ మానాభిమానాలున్నా యనే సంగతి ఆయనకి నువ్వైనా చెపితే సంతోషిస్తాను."

నా తల దిమ్మెత్తిపోయింది. ఏ నిర్ణయమూ తీసుకోలేని పిరికివాడనై పోయాను నాకు తోచిన జవాబు చెప్పేంతలో నాన్న రిక్షామీద అటు వొచ్చేరు. వీధి చివరిని రిక్షా ఆపి నన్ను పిలిచారు. ఇటు ప్రాణసమానమైన శకుంతలా, అటు పెంచి

ముగ్గురు ప్రేమికులు

21-వ పేజీ తరువాయి

పెద్దచేసిన నాన్న. జీవితంలో ఇటువంటి దౌర్భాగ్యపు స్థితి మరెప్పుడూ రాకూడదు.

"నీకే చెప్తూంట. అక్కడ నీకేం పని. కదులుతావా, నన్ను రమ్మంటావా ?" బిగ్గరగా అరిచేరు నాన్న.

గిర్రున వెనక్కు తిరిగి నాన్న రిక్షావైపు నడిచాను. నా మొహం ముందే భాస్కరం తలుపు మూసేడు తెలుసు నాకు అప్పటి నా హీన స్థితికి శకుంతల చాల బాధపడి ఉంటుంది. శపించీ ఉంటుంది.

నేనుత్త పిరికి మనిషిని ఏమీ చాతకాని వాడిని. అందరికీ నాపైన అధికారం ఉంది. వాళ్లు చెప్పినట్టు నడిచే బొమ్మని — కేవలం మరబొమ్మనీ !........

సెలవలన్నీ మా వూళ్లోనే నిస్సారంగా గడిచాయి. ఆలోచనలు పిచ్చెత్తించేవి. ఒకోసారి నాపైన నాకే కోపమూ, దుఃఖమూ కలిగేవి. ఎక్కడికైనా పారిపోదా మనుకునేవాడిని. పోనీ— ధైర్యంచేసి మావయ్యవాళ్లింటికెళ్లి .....

ఎన్నో అనుకునేవాడిని. ఏదో చేసేయాలనీ అనుకునేవాడిని. ఒక్కటీ జరిగేది కాదు. ఆచరించేవాడినీ కాదు.

రిజల్ట్సు తెలిసాయి; పాసయ్యాను. అయినా సంతోషించలేదు. విశాఖపట్నం ఆనర్సు సీటు కోసం నాన్న ప్రయత్నాలు చేసేడు. సీటు వొచ్చింది. విశాఖ వెళ్లమన్నారు; వెళ్లాను. బుద్ధిగా చదవమన్నారు. అదీ ఆచరించేను

కొత్త చోటు, కొత్త వాతావరణం. సముద్రపు టొడ్డునే యూనివర్సిటీ హాస్టల్సు. మా గదిలోంచి చూస్తే చిత్రమైన హోరుతో గంభీరమైన సముద్రం కనిపిస్తూండేది. క్లాసులో ఉంటే పాఠాలూ, మా రూముకొస్తే సముద్రమూనూ. మరేవిషయాలూ పట్టించుకునేవాడిని కాదు.

ఆరు నెలలు గడిచేయి. ఒకరోజున డాబా గార్డెన్సులో మధుసూధనం కలిశాడు. నవ్వుతూ అతనే పలుకరించేడు కొత్త చోటులో పాత నేస్తం కనిపించి పలుకరించిన తర్వాత నేనూ ఆనందించిన మాట నిజమేను. ఇద్దరం హోటల్ ఊటీలోకి దారితీశాం.

మధుసూధనానికి మెడికల్ కాలేజీలో సీటు దొరికిందిట. కష్టపడి చదువుతున్నాడుట. హోటల్లో అతను చాలా విషయాలు చెప్పేడు. అతి ముఖ్యమైనది శకుంతల పెళ్లి !

శకుంతల శోభనాద్రిని పెళ్లి చేసుకున్నదట. అతను బెజవాడలో ఏదో గుమాస్తా గిరి వెలగబెడుతున్నాడుట. శోభనాద్రిని పెళ్లి చేసుకుంటుందని నే నెన్నడూ అనుకోలేదు నా కిది చిత్రంగానే కనిపించింది. అవుతే— ఈ పెళ్లికి ముఖ్య కారణం నేనన్న విషయం అప్పటికీ యిప్పటికీ ఎప్పటికీ మరిచిపోలేను.

ఇద్దరం కాఫీలు ముగించి బయట పడిన తర్వాత మధుసూధనం అన్నాడు.

"నన్ను క్షమించాలి శకుంతల నన్ను నిర్లక్ష్యం చేసిందన్న కోపంతో నేనే మీ నాన్నగారికి ఆకాశరామన్న ఉత్తరం రాసేను. ఆతర్వాత ఆ పాడు పనికి చాలా విచారించేను నేను శకుంతలని ప్రేమించిన మాట వాస్తవం. ఆమె నన్ను చులకన చేస్తే సహించలేకపోయాను. ఆ ఆవేశంలో పిచ్చిపని చేశాను. మీ పెళ్లి ఆగిపోయింది" అన్నా డతను బాధగా.

అతనో విషయం మరిచిపోతున్నాడు. కేవలం ఈ ఒక్క ఆకాశరామన్న ఉత్తరంతో మా పెళ్లి ఆగిపోలేదు. నా నరనరల్లో పనిచేసిన బలహీనతా, పిరికి తనానికి మధుసూధనం గానీ మరే యితర వ్యక్తులుగానీ బాధ్యులు కారుగా. అందుకే అతను చెప్పినదంతా విని నవ్వేశాను.

ఆ మూడేళ్ల చదువులోనూ మళ్లీ నాకు శకుంతల కనిపించలేదు.

ఆనర్సు పూర్తిచేసి యింటి కొస్తూండగా, బెజవాడలో రైలు మారవలసి వొచ్చింది. బాగా రాత్రి పడింది ప్లాటుఫారం మీద లైట్లు మాత్రం చీకటిని చీల్చి చెండాడుతున్నాయి. మావూరి రైలు కదలడానికి మరో అరగంట టైమున్నదని తెలుస్తే, టీ తాగటానికి కాంటీన్ వైపు వెళ్లాను.

అదే రాత్రి బెజవాడ ప్లాటుఫాం తాలూకు వెయిటింగ్ రూములో శకుంతలని చూసేను. ఆమె సగానికి సగం చిక్కిపోయి ఉంది. మొహంలో మునుపటి కళా కాంతులు కరువయ్యాయి. నన్ను చూడగానే చివాలున లేచి నిలబడింది

నాతో మాటాడిన కొద్దిసేపూ ఆమె ఆయాసపడుతూనే ఉంది. నాలుగు నెలల క్రితం కొడుకు పుట్టి పోయాడట ఆమె ఆరోగ్యం పూర్తిగా చెడిపోయిందిట. గుండెల్లో దడ, ఆయాసం ఉధృత మవుతున్నాయిట. శోభనాద్రిని ఈ మధ్యనే

ఒక హాలీవుడ్ ప్రొడ్యూసర్ స్టూడియోలో అలా నడిచి పోతున్నాడు. దారిలో ఒక చిన్న తార కనిపించింది. చాలా రోజులయింది చూసి! ఈ రోజు రాత్రి మా ఇంట్లో మంచి పార్టీ ఒకటి ఇస్తున్నా; కావలసినంత సంగీతం, మంచి డాన్సింగ్, ఫలహారం! తప్పకుండ రావాలి!"

"బావుంది ! ఎవరెవరంతా వస్తున్నారు." నువ్వూ, నేనూ, ఇంకెవ రెవరు?" అన్నాడు ప్రొడ్యూసర్ గారు.

నాగ్ (నగరి)

హీలూరు బదిలీ చేసారుట. ఆమె ఏలూరు రైలు కోసం ఎదురు చూస్తుందిట.

శకుంతల పరిస్థితులు తెలుసుకుని జాలిపెండడం మినహా మరేమీ చేయలేక పోయాను. కనీసం నోరు విప్పి ఒక్కమాట కూడా అనలేక పోయాను.

నా రైలు కదిలే వేళకి 'వస్తాను' అని గొణి గాను. ఆమె నవ్వింది బాధగా. వెళ్ళిరమ్మన్నట్టు కళ్ళతో చెప్పింది. తెలుసు.... నేను వట్టి పిరికి వెధవనని శకుంతల భావం. ఆ భావాన్ని మాటల్లో వ్యక్తం చేస్తే నేనెక్కడ బాధపడిపోతానోనని, మాటా డిన కాసేపూ చాలా జాగ్రత్త తీసుకున్నది శకుంతల!

కదిలే రైల్లో నిలబడి దూరమవుతున్న శకుంత లని చూస్తుండి పోయాను.

*　　　*　　　*

చాలా సంవత్సరాల క్రితం ఇది జరిగింది

ఈ మధ్య శకుంతల గురించి గాని మరే ఇతర స్నేహితుల గురించిగానీ వార్తలు తెలిసినవి గావు. ఈ టెలిగ్రాం రాకపోతే ఇంతకథ కదిలే అవసరం ఉండేది కాదేమో !

"శకుంతల గుంటూరు హాస్పిటల్లో ఉంది. చివర క్షణాలు. వెంటనేరా." శోభనాద్రి

—మా స్టాఫ్ రూమ్‌లోని గడియారం ఐని మిది గంటలు కొట్టింది. ఉలిక్కిపడ్డాను. నా చుట్టు పక్కల చూసేను. ఆ రూమ్‌లో నా మినహా మరె వ్వరూ లేరు. తలపైన పంకా విసురుగా తిరుగు తున్నది. ట్యూబ్‌లైటు వెలుగుతోంది.

బయట ఎవరో కదులుతూన్న చప్పుడు విని—

"రాఘవులూ"అని పిలిచాను.

పాపం— నాకోసం ఎంతసేపట్నుంచి బయట నిలబడి ఉన్నాడో యేమో పిలవగానే లోపలికొచ్చి వినయంగా నిలబడ్డాడు మా ప్యూను.

"చాలా వేళయింది కదూ."

"తమరు కూకుండి పోయారని...." చివర్ని నసిగాడు.

నవ్వుకున్నాను.

"సైకిలు బైటపెట్టు. అన్నట్టు రేపు నేను క్లాసుకి రాలేను. ఈ సెలవు చీటీ ప్రిన్సిపాల్‌గారి కివ్వు.". అన్నాను, అతని చేతిలో సెలవు చీటీ పెడుతూ.

రాజన్న సైకిలు బైట పెట్టాడు.

నీరసంగా ఉంది. తలనొప్పి వచ్చినట్టు గూడా ఉంది. సిగరెట్టు ముట్టించి బయటకొచ్చేను. సైకిలెక్కి ఇంటిదోవ పట్టాను.

ఇల్లు చేరుకునే వేళకి—, నా కోసం ఎదురు చూస్తో శారద గుమ్మం దగ్గర నిలబడి ఉన్నది. నన్ను చూడగానే అన్నది.

"మీ నాన్నగారు వచ్చేరు. ఇప్పుడే బజారు వెళ్ళారు."

ఇంట్లో కెళ్ళి సోఫాలో కూర్చుండి పోయాను.

"ప్రైవేటు క్లాసేమైనా ఉందేవిటి, ఇంత ఆలస్యమైంది ?"

". . . . . . ."

"ఇవాళ మీరదోలా ఉన్నారేమిటి ?"

"ఎలా ఉన్నాను."

"కాలేజిలో ఏమైనా విశేషం జరిగిందా ?"

"అదేంకాదు. ముందు స్నానానికి నీళ్ళతోడు. చిరాగ్గా ఉంది"

శారద దొడ్లోకి వెళ్ళింది.

స్నానం చేసి హాల్లో కూర్చున్న పావు గంటకి అన్నయ్య వచ్చారు. ఆఫీసు పనిమీద వచ్చినట్టు రేపు ఇక్కడే ఉండిపోతున్నట్టు చెప్పాడు. భోజ నాలు ముగిసిన తరువాత, డాబామీద పక్కలు వేసుకున్నాం. నేనే అన్నాను—

"రేపు గుంటూరు వెడుతున్నాను."

"ఏమిటో రాచకార్యం ?"

"శకుంతలకి సీరియస్‌గా ఉందిట."

ఈ మాట వినగానే అన్నయ్య దిగ్గున లేచి కూర్చున్నాడు. వెంటనే ఏమీ మాటాడలేక పోయాడు. సిగరెట్టు ముట్టించి పొగ వదులుతూ ఆకెక్కడో చూస్తూ అన్నాడు—

"నువ్వింకా ఆ పిల్లని మరిచి పోలేదన్నమాట."

"లేదు."

"ఇన్నాళ్ళ నేనే పొరపాటు పడ్డానన్న మాట."

". . . . ."

"నాన్న ఇంకా బ్రతికే ఉన్నారు. ఆయన చాలా అభిమానస్థులు"

"తెలుసు నాకు. అర్థంలేని అభిమానాలు ఎంత పనిచేస్తాయో బాగా తెలుసు."

"నువ్వు చాలా పెద్దవాడి వయ్యావ్."

నవ్వాను. నన్నింకా కుర్రకుంకగా భావించే మా పెద్దవాళ్ళ నేమనాలో నాకు అర్థం కాలేదు.

"గుంటూరు వెళ్ళక తప్పదంటావ్ ?"

"అనేగా మరి."

"దట్సాల్‌రైట్. పెద్దవాళ్ళ మాటమీద మరీ గౌరవం లేనివాళ్ళకి చెప్పినా నిష్ప్రయోజ నం."

"వద్దు. ఇంకా మీ పెద్దరికం నా వెళ్ళిన రుద్ది నన్ను చవటని చెయ్యకండి. జరిగినది చాలు."

"నీ మాటలేం బాగోలేదు."

"ఈ విషయంలో నన్ను ఆట్టే వాగించ వద్దు, వదినా" అన్నాను రోషంగా.


అంతే. మా ఇద్దరిమధ్యా నిశ్శబ్దం అలుము కుంది. ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదుగాని వళ్ళు మరిచి నిద్రపోయాను. ఉదయంలేచి చూస్తే అన్నయ్యలేడు శారద చెప్పింది— అతను తెల్లవారు జామునే వెళ్ళిపోయాట్ట.

ప్రయాణానికి సిద్ధమవుతుండగా నన్ను శారద అడిగింది.

"మీరు గుంటూరు వెడుతున్నట్టు నిన్న నాకెందుకు చెప్పలేదు ?"

"ఇప్పుడూ చెప్పవలసిన అవసరం లేకుండానే అన్ని విషయాలూ తెలిసాయన్నమాట. చూడు శారదా ! మా నాన్న గురించి గానీ అన్నయ్య గురించి గానీ నీకేమి తెలీదు. ఆత్మసాక్షిగా చెప్తున్నాను నీకెప్పుడూ ద్రోహం చెయ్యను, చెయ్యలేను. చెప్పుడు మాటలు విని మనసు పాడుచేసుకోవద్దు వస్తాను మరి." అని చెప్పి ఇల్లు దాటాను.

గుంటూరు ఉదయం పదిగంటలకు చేరు కున్నాను. ఆ వేళకి హాస్పిటలు గేటు మూసిఉంది. ఏమి చెయ్యాలో తోచక అక్కడే పచార్లు చెయ్యడం మొదలుపెట్టాను.



ముగ్గురు ప్రేమికులు

"బావా!"

వెనక్కి తిరిగి చూశాను.

భాస్కరం కళ్లనిండా నీళ్ళు నిలుపుకుని నిలబడి ఉన్నాడు. గబగబా నా దగ్గర కొచ్చేడు. గాద్గదికంగా అన్నాడు.

"వస్తావనుకోలేదు; వచ్చావ్. శకుంతల చావు బ్రతుకుల మధ్య ఉంది. దేవుడు మేలుచేస్తే శకుంతల దక్కుతుంది. గంటక్రితం ఆపరేషన్ థియేటర్లోకి తీసుకెళ్లారు. నేను శోభనాద్రి కోసం వెదకటానికి వెళ్లాను. అతను పారిపోయాడు!"

"అదేమిటి?" ఆశ్చర్యపోతూ అడిగాను.

"అతను శకుంతలని అమితంగా ప్రేమించిన మాట నిజం. ఆమె నీస్థితిలో చూస్తూ నిలబడ గల గుండె నిబ్బరం అతనికిలేదు. రాత్రినుంచి పిచ్చాడిలా ఏదో మాటాడటం మొదలు పెట్టేడు. తెల్లవారుతూనే మా కెవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడు."

"పాపం."

"రా.... లోపలికెడదాం."

అతను గేటుదగ్గరున్న వాడితో ఏదో చెప్పి నన్ను వెంటబెట్టుకుని లోపలికి తీసుకెళ్లాడు. ఇద్దరం ఆపరేషన్ థియేటరు చేరుకున్నాం.

ఆ గది బయట వరండాలో మామయ్య ఆందోళనగా తిరుగుతున్నారు. నన్ను చూడగానే గట్టిగా ఏడవాలనుకున్నారు గానీ అతి ప్రయత్నంమీద వచ్చే ఏడుపుని దిగమింగుకున్నారు.

"ఈ సమయంలో మనమంతా ధైర్యంగా ఉండాలి. మంచి వాళ్లకి దేవుడెప్పుడూ సాయపడతాడు" అన్నాను.

ఎవ్వరూ మాటాడలేదు. నిమిషాలు లెక్క పెడుతూ కూర్చున్నాం. పేరు పేరునా దేవుళ్లందర్నీ వేడుకోవడం ప్రారంభించాను.

మరో పావుగంటకి ఆపరేషన్ థియేటర్ మంచి డాక్టరు బయటి కొచ్చాడు అతన్ని చూస్తూ గతుక్కుమన్నాను.

అతను మధుసూధనం!

అందరం ఒక్కసారిగా శకుంతల క్షేమం గురించి అడిగేము.

"దేవుడు నా ప్రయత్నాలని జయప్రదం చేశాడు" అన్నాడు మధుసూధనం.

ఇంతకంటె వేరే కావలసిందేముంది?

మధుసూధనం నా దగ్గరకొచ్చాడు. నా భుజం తట్టాడు.

"శకుంతల నీ గురించి చాలామాట్లు అడిగింది" అన్నాడు.

నన్ను వరండా చివరకు తీసుకెళ్లాడు. సిగరెట్టు ముట్టించుకుని పొగవదలుతూ—

"ఆమె నన్ను నిర్లక్ష్యం చేసేది. నా ప్రతి మాటనీ తోసిపారేసేది. ఇప్పుడు ఆమెకు ప్రాణం పోశాను. ఈనాటికైనా ఆమె నా ప్రయోజకత్వాన్ని గుర్తిస్తే, అదేచాలు." అన్నాడు ఆనందంగా.

అతని మాట విన్నతర్వాత ఎందుకో నవ్వాలనిపించింది. నవ్వేశాను. చిత్తరపోయి నా వంక చూసేడు డాక్టరు మధుసూదనం! ★

ప్రేమకు పగ్గాలు

15—వ పేజీ తరువాయి

"ఇక మనం ప్రధానం జరుపుకోవచ్చును.... ఈ మాట ధనమ్మగారికి చెబుతా, అబ్బాయి ఈ సంవత్సరం ఆఖరున వివాహమాడతా నన్నాడని "ఒప్పందం" ఖాయమేననీ .... మళ్లీ రేపు పురోహితుడితో సహా వస్తాన" ని వికసిత వదనంతో లేచేడు రాఘవేంద్రంగారు.

అంతకంటే ఆనందంగా దంపతు లిద్దరూ అత గాణ్ణి సాగనంపారు......

"ఏమో భగవంతుడా .... ఏడుకొండలవాడా అదో యింటిద్దై పుట్టినింటికీ మెట్టినింటికీ ఖ్యాతి తెచ్చి, వీడో ఇంటివాడై గంపెడు పిల్లల్ని కంటే నా కదే చాలు. వేరే స్వర్గం కోరను" అని నిబ్బరంగా కనులు మూసుకుంది ధ్యాన ముద్రలో జానకమ్మగారు.

అన్నయ్య ఒక్కసారి వ్యథనంతా మర్చిపోయి మీరు చెప్పినట్లే పై సంవత్సరమే పెళ్లి చేసుకుంటానని ఒప్పుకు నేసరికి వసంత ఆశ్చర్యపోయింది. లేత హృదయమే ఐనా ఆపిల్ల భాస్కరం వ్యథను పసిగట్టింది.

"అన్నయ్యా ! నిజంగా నీకు సురేఖ అన్న అమ్మాయి నచ్చిందిరా ! లేకపోతే నాకు పెళ్లి అవదేమో నని యిందుకు ఒప్పుకుంటున్నావా ?" అని ఎట్టకేలకు భాస్కరాన్ని నిలదీసింది.

భాస్కరం నవ్వేడు. నవ్వాలనే ప్రయత్నం చేశాడు. "ఆ అమ్మాయికేం తక్కువ ? .... ఇంతకీ నీ పెళ్లి అవడం ముందు ముఖ్యం. అది అవుతేగాని నా పెళ్లి ప్రయత్నాలు వద్దు అన్నా మగా .... ముందు నువ్వు కొడుకును కనాలి తెలుసా ?" అంటూ వేళాకోళ మాడేడు.

"ఏమో బాబూ ! నాకంతా నీ గురించి బెంగగా ఉంది. .... బయటికి ఏమైనా అన్నామో అమ్మ పీక పిసికేస్తుంది ...." అన్నది దిగాలుగా.

వసంతకు తనమీద గల ఆప్యాయతకి కరిగిపోయి భాస్కరం వాత్సల్యంతో ఆమె తల నిమిరాడు "నే పెళ్లాడతానన్నా" అంటేగా నన్నాడు. మళ్లీ "అమ్మ మనసు నొప్పించకూడదనే కదూ ఇదంతా ....నువ్వు మాత్రం నీ అన్నయ్యని అపార్థం చేసుకోనని మాట యిస్తావు కదూ ...." తన చెయ్యి చాపేడు.

వెంటనే "మా అన్నయ్య దేవుడు ...." అని చేతిలో చెయ్యివేసి "అయ్యొ యిదంతా ఏమిటన్నయ్యా !" అన్నది అంతలో బేల పడిపోయిన వసంత.

"నీ కంటే ఆప్తు లెవరు చెల్లీ ! చెబుతాగా ... తర్వాత ఇప్పుడు మాత్రం నీ పెళ్లి మహా వైభవంగా ఐపోనీ .... అదే నేను దైవాన్ని కోరేది... తర్వాతనా ? .... " వూరుకున్నాడు.

వసంతకి ఎన్నో అనుమానాలు వచ్చాయి. నీ వొక్కటి నోరు పెగిలి బయటికి రాలేదు.

అంతలో జానికమ్మగారు అక్కడికి వచ్చి,

"ఏమర్రోయ్ ! అప్పుడే వియ్యపురాలూ, వియ్యంకుడూ ఐపోతున్నారల్లే ఉందే .... రండి, రండి ... మీ కోసరం అన్నం చల్లారిపోతానని ఏడిరిస్తూ ఉంది." అంటూ జానికమ్మగారు రావడంతో ఆ యిద్దరూ, ఆమెను అనుసరించారు.

* * *

జానికమ్మగారికి సంప్రదాయాలు అంటే ఎంత పట్టింపు ఉందో అంతకు రెట్టింపు చూపిస్తారు మగ పెళ్లివారు. ఆ భయంతోనే "సురేఖను వద్దు కావాలి," అనడం మాట అటుంచి, తన పెళ్లి ప్రేమాయిత్యాదుల గురించి నోరు మెదపలేక పోయాడు భాస్కరం.

చెల్లెలి పెళ్లి ఐన తర్వాత తను తలఎత్తి సమాజంలో నిలబడి ఎదురీదగల సమర్థు డయ్యేంత వరకు తలిమ్మా పిల్లల బెంగ లేనే లేదు. అందుకనే ముభావంగా "వచ్చే ఏడాది కదమ్మా? .... పెళ్లే కదా? చేసుకుంటాలే" అన్నాడు.

ఏది ఏమైనా భాస్కరం పరిస్థితులను ఇంకో విధంగా ఎదుర్కొన దల్చుకున్నాడు. వసంత పెళ్లి నిశ్చయమయింది.

ముకుందరావుని స్వయంగా వెళ్లి కలుసుకున్నాడు భాస్కరం.

చాల సాత్వికమైన స్వభావం కలవాడు ముకుందరావు. "ఏం ! బావగారూ ? ఇప్పట్నించి అలా పిలిస్తే మీకేమైనా అభ్యంతరమా ?" అంటే "ఎవరికీ మీకా నాకా ?.... మంచివారేనే.... కొంప దీసి మా చెల్లెలికి నవ్వు పనికిరావనే లాగుంది ఆ తర్వాత" నన్నాడు నవ్వుతూను.

తను పెళ్లాడబోయే కుటుంబం యొక్క సత్సంప్రదాయం వంకమీద తన చెల్లెల్ని ఇతగాడు రాసి రంపాన పెట్టడు. ఇక మంచితనం ఏమిటి? మనుష్యుల సుఖాన్ని మించి ఆలోచించగలగడం ఎటువంటిది ? అని తృప్తి పడ్డాడు భాస్కరం— "సురేఖకు మాత్రం క్షమాపణ చెప్పాలి" అనుకున్నాడు.

19

పద్మావతికి చాలా సంతోషంగా ఉంది. సీటు రావడం, తల్లి ఒప్పుకోవడం .... యిక తాను భాస్కరానికి దగ్గరగా వెడుతున్నాను గదాని ఆనందం కలిగింది. సురేఖకి ఉత్తరం రాసింది. మొదట తాను విశాఖపట్నం వెళ్లి అక్కడ ఇల్లు చూసుకుని తల్లిని తీసుకు వెళ్లాలని పద్మావతి ఉద్దేశం. సురేఖ హాస్టలులో ఉండగలదు గాని తనకి అలాగ వీలుపడదు కదా.

పద్మావతి ఉత్తరం అందుకుని సురేఖ ఒక రోజంతా మథనపడ్డది. భాస్కరం వంటి వాణ్ణి నమ్ముకున్నదే ఈ పిల్ల ?.... ఏం చేయడం... ఈ సంగతి గనక ఉత్తరంలో రాస్తే ఏమో పద్మావతి చదువే మానేయొచ్చును. ఇది ఇప్పుడప్పుడే చెప్పవల్సిన అవసరం లేదు అనుకున్నది.

"తాను ముందుగానే పోయి హాస్టలులో జాయినవుతున్నది గనుక పద్మావతిని బయల్దేరమ్మని రాసి పడేసింది. సురేఖకి ఏమీ పాలుపోలేదు. ధనమ్మగారు భాస్కరం విషయంలో చాలా అభిమానాన్నీ ఉత్సుకతనూ ప్రకటిస్తున్నది. తనకి భాస్కరం గురించి ఇదివరకు తెలిసిన ఉదంతం ఆమెకు ఎలా చెప్పడమో తెలిసిందేకాదు.

"చెల్లెలు పెళ్లికావల్సిన వాడవుతే వాడే లొంగి వస్తాడ"న్నది ధనమ్మగారు తన చెవుల బడేటట్లు పదే పదే అంటే భాస్కరానికి తనను బలవంతంగా ముడిపెట్టే ప్రయత్నం జరుగుతున్నదా ?

యిందులో భాస్కరం పాలెంతఉంది ? అవకాశమువుతే భాస్కరాన్ని విలదీసి నాలుగు అడుగుదా మనుకుంది.

రాఘవేంద్రం చెప్పినదంతా విని ధనమ్మగారు మండిపడ్డది. "సంవత్సరం గడవెందుకయ్యా దీనికి...." అని రాఘవేంద్రావును నిలదీసింది. రాఘవేంద్రరావు ఏమన గలడు ?

"మీకెందుకు ? అన్నీ నే చూసుకుంటానుగా ముందు ఆడ పిల్ల పెళ్ళి అవనిదే తన పెళ్ళి గురించి మాటలేమిటి అనే బాధకొద్దీ అతగాడు నీళ్ళు నములుతున్నాడు తప్ప... మన అంటే ధనమ్మ నమ్మంధమా ? మరోటా అందుకని.... నువ్వు నన్ను నమ్ము...." అన్నాడు ప్రాధేయ పూర్వకంగా

ముకుందరావుకి నచ్చిన ఈ సంబంధం తప్పి పోవడం ముఖ్యంగా ధనమ్మగారి చేతిలో తెగిపోవడం యెంత మాత్రం ఇష్టంలేదు రాఘవేంద్రానికి.

ఎట్టకేలకు ధనమ్మ నిట్టూర్చింది. మన మలో ఆమె రాఘవేంద్రం ఎక్కడికి పోతాడు.. తన ఇల్లూ తనూ నా చేతిలోని వాడేకదా.. అను కున్నది. కొందరి తత్వమే అంత. ఆమెకు ఓటమి అంటే కిట్టదు. తాను నచ్చిన భాస్కరం తన పెంపుడి కూతురికి మగడు కాకపోవడం ఓట మియా ? అంటే అది ఆమె అభిప్రాయం. అందుకు నిర్వచనాలతోను, నిఘంటువులతోనూ పనిలేదు.

20

జయమ్మ కూతురి వాలకాన్ని గమనించక పోలేదు. కూతురికి వాల్తేరు పోవడంలో గల ఉత్సా హం కేవలం చదువుమీదనేనా ? అన్న అనుమానం

ప్రేమ కు పగ్గాలు

ఆమెకు కలగకనూ పోలేదు. పద్మావతి పరధ్యానానికి ఆమె అర్థాలు ఆరాలూ, తీసింది. పద్మావతి ప్రవర్తన నామె పసిగట్టేసింది

కూతురి వ్యక్తిగత విషయాలలో తాను ఒక్క దూకున ప్రవేశించడం ఆవిడకి మనస్కరించలేదు. ఐతే ఇప్పటికే తనకు శిష్టసమాజంలో పలుకు బడి.... సరియైన స్థానములేదు.... ఇకముందు కూతురి భవిష్యత్తులో దాని ప్రభావం ఉంటుం దేమో నన్న భయం ఆమెలో దిన దినం ఎక్కువ కాజొచ్చింది. తనవారికి తన దేశానికి దూరమై బ్రతుకు వెళ్ళబుచుతున్న జయమ్మకు మనోవ్యధ ఇటీవల మరీ ఎక్కువయింది.

ఐనవాళ్ళందరూ "జయమ్మ లేచిపోయిందనే అంటారు తప్ప—" అయ్యో ఆ అబల సాహసం చేసింది ... తనకు జరిగిన అన్యాయాన్ని ఎదుర్కొని ఏటి కెదురీది ఒడ్డున పడిందీ" అనరు.

నిజానికి జయమ్మకి శాస్త్రబద్ధమైన వివాహ మయ్యింది. అది ఆమె నమ్మకం మొదటి వివాహం పీటలమీదనే తప్పిపోయింది కూడాను. ఈ రెండు విషయాలు మహాపట్నం, ... తనదిగాని వూరూ, అయిన గుంటూరులో ఎవరికీ అక్కర్లేక పోయింది గాని తిరిగి తాను పాతికేళ్ళ తర్వాతనైనా, తన బిడ్డకు ఐన సమ్మంధం వెతకబోతే తిరుగ తోడుతారు. తనవాళ్ళు.

"అమ్మా ఎందుకమ్మా ! అసలే నీ ఆరోగ్యం బాగుండటం లేదుకదా ! .... మరీ దిగులు పడ తున్నావు ? .... ఏమిటమ్మా .... ? ఈ చదువు మానేద్దునా ?"—తల్లి అప్రసన్నతను గుర్తించిన పద్మావతి అడిగింది.

"ఎవరు చెప్పారే నీకు నేను దిగులుపడుతున్నా నని .... మీ అన్నదమ్ములు ఎవరూ యిటుకేసి చూడకపోయారు కదమ్మా !" కూతురి తల నిమిరింది జయమ్మ.

"ఎవరి పనులు వాళ్ళ కుంటాయి .... పోనీ చూడనంత మాత్రాన మనకేం పోయింది." పద్మావతి తల్లి మొహంలోకి చూడకుండానే అన్నది.

జయమ్మ చాలా మాటలు అనాలనుకుంది. కాని నొకటీ నోరు విడి రాలేదు. పద్మావతి లేచి "నీకు బార్లీ కలుపుగుని వస్తాన"ని వెళ్ళింది.


పద్మావతికి ఎంత కాదనుకున్నా తనకి అన్న దమ్ములుండిన్నీ తన తల్లి కడుపున పుట్టని వాళ్ళవడం ఏమో చిన్నతనంగా అనిపిస్తుంది. తన తల్లికి తా నొక్కర్తే అయివుండి ఉన్నా యింత బాధ ఉండదు; అనుకొనేది. పసితనంలో ఆపిల్ల కనేక విషయాలు వూహ కందకపోయినా యిటీ వల అన్నీ తెలుస్తున్నవేను.

జయమ్మ కూతురి బాధ నర్థం చేసుకొనే ప్రయత్నంలో, గత అనేక సంఘటనల పీడను తప్పిం చుకోలేక పోయింది.

తా నొకనాడు సాహసం చేయకపోతే ఈరోజు పద్మావతికి ఈ సంకటం లేకపోను గద ? 'అసలు పద్మావతి ఎక్కడ ఉంటుంది ?' నిర్లిప్తంగా నవ్వు కుందామె.

'కాని .... కాని' .... అలా జరగలేదు.

(ఇంకా ఉంది) ★



రాజధాని కబుర్లు

7— వ పేజీ తరువాయి

వివిధ సాహిత్య ప్రక్రియలలో పోటీలు పెట్టి రచనాశక్తికి ఇతోధికమైన దోహదం చేశారు.

ఒక్కొక్క సంవత్సరంలో వివిధ పత్రికల్లో వెలువడిన కథా సాహిత్యంలో ఉత్తమ కథను ఒకటి ఎన్నుకుని, దాని రచయితను 116 రూపాయలు ఇవ్వటం కూడా జరిగింది. ఈవిధంగానే నవల, నాటకం, కవితలకు కూడా బహుమానాలు ఇస్తున్నారు. దీనికి ప్రత్యేకంగా నో గ్రంథాలయం కూడా ఉంది. అయితే ప్రత్యేకంగా నో భవనమే లేదు. దీనికోసం కూడా తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. సంకల్పబలంచేత, ఇది కూడా ఏర్పడుతుం దనటంలో సందేహం లేదు. ఉత్సాహాన్నిబట్టి కార్యక్రమాలు, కార్యక్రమాన్నిబట్టి ఉత్సాహం పెరుక్కుంటూ వస్తున్నాయి. కేవలం సాహిత్యాన్ని పుస్తకాల ద్వారానూ, ఉపన్యాసాల ద్వారానూ, ప్రచారం చేయటంతో సంతృప్తి పడితే లాభంలేదు. ఇంకా కార్యకలాపాలు విస్తృతం కావాలని నాటకాలమీద దృష్టిని మరలించారు. నాటక రచయితలూ ఉన్నారు. నాటకాలాడే సాహిత్యోపాసకులూ ఉన్నారు. నటీనటుల్ని సమీకరించి రంగస్థలోద్ధరణకు ప్రత్యేకమైన 'నవ్య నాటక సమితి' కూడా ఏర్పాటయింది. మాతృ సంస్థ ఆదర్శాల పరిధిలో, ఈ సమితి కూడా యథోచితంగా కృషిచేయాలని సంకల్పం. నవ్య సాహితీ సమితి ఈ పదేళ్లలోనూ సాధించిన కార్యక్రమాల్లో చెప్పుకోతగ్గది అఖిలభారత తెలుగు రచయితల మహాసభల నిర్వహణ. 1960 సంవత్సరంలో నాలుగు రోజులపాటు జరిగిన ఈ మహాసభల్లో సాహిత్యవేత్తలు, అన్యభాషా ప్రవీణులు, అధికారులు, ఇంకా ఇతర పెద్దలు, పాల్గొని సమావేశాన్ని ప్రారంభం చేయటం ఒక ప్రత్యేకత. వివిధ తెలుగు రచయితలను పరిచయంచేస్తూ ఒక పుస్తకాన్ని వెలువరించారు. కేంద్ర సాహిత్య అకాడమీవారు ప్రచురింపజేసిన తెలుగు కవితా సంకలనం కూడా ఆనాడే ఆవిష్కరించటం జరిగింది. తెలుగు సాహిత్యానికి భారత సాహిత్య సమాఖ్యలో విశిష్టమైన స్థానం కల్పించటానికి నిజమైన ప్రయత్నం ఒకటి జరిగింది. రచయితల సహకార సంస్థనొకటి ఏర్పాటు చెయ్యాలనే భావన కూడా కలిగింది. దీనిని గురించిన వివరాలు చర్చించిన తర్వాత, కార్యరూపంలోకి తీసుకురావాలని అభిప్రాయం ఈ సభల్లోనే తెలుగు సాహిత్యం గురించి తెలుగు రచయితలను గురించి ఇతర భాషలవారికి, విదేశాలవారికి, తెలియ చేయాలనే తీర్మానాన్ని అనుసరించే ఆంధ్ర విశ్వసాహితీ అను ప్రత్యేక సంస్థ కూడా ఏర్పాటయింది.

ఈ మహాసభల్లో లభించిన ఆదరాభిమానాలు, పెద్దల అండదండలు, ఆసరా చూసుకుని అఖిలభారత తెలుగు రచయితల ద్వితీయ మహాసభలు, రాజమహేంద్రవరంలో మూడు రోజులపాటు, ఈ సంవత్సర ప్రారంభంలో జయప్రదంగా జరిపించగలిగారు. నవ్య సాహితీ సమితి కార్యకలాపాల నిర్వహణకు అనేక మంది తోడ్పాటు ఉంది. సమర్థులైన కార్య నిర్వాహక సభ్యులు కూడా చాలా మంది ఉన్నారు. ఏమైనా, ఈ జరుగుతున్న కార్యక్రమాల నిర్వ

పోటీలు, సమితి కార్యదర్శి శ్రీ తల్లాప్రగడ భద్రి రాజుగారి అవిరళమైన కృషి, కార్యదీక్ష మెచ్చుకో తగ్గవి. నవ్యసాహితీ సమితి ఇన్ని విధాల కార్య రంగంలో సతమత మవుతూ ఉంటే, హైదరాబాదులో లోనే, 1939 సంవత్సరంలోనే ప్రారంభమయిన సాధన సమితి, నిశ్శబ్దంగా, తన అస్తిత్వాన్ని, వ్యక్తిత్వాన్ని, నిరూపించుకుంటూ వస్తూనే ఉంది. ఆ రోజుల్లో తెలుగు తనానికి గౌరవంలేదు. మన్నన లేదు. అయితే నలుగు రైదుగురు, రసికులు, సహృదయులు కలుసుకుని ఈ సమితి నొకటి

రాజధాని కబుర్లు

స్థాపించారు. నలుగురూ కలుసుకుంటూ ఉండడం, సరదాగా సాహిత్య విషయాలమీద మాట్లాడు కుంటూ ఉండటం. అంతే అప్పటికి తర్వాత తర్వాత కొన్ని ప్రచురణలు కూడా తీసుకు వచ్చారు. ప్రస్తుత మయితే నెలనెలా ఆడంబరంగా రచయి తల సమావేశాల్ని జరపడం. ఎవరికి తోచిన రచన వారు చదవటం, దానిమీద నిర్మొహమాటంగా, నిష్కర్షగా చర్చలు జరపటం. ఆహూతులైన సాహితీ పరులను అల్పాహారవిందుతో సాగనంపటం. సాధారణంగా శ్రీ బూర్గుల రంగనాధరావుగారే (సమితి సంస్థాపకుల్లో ఒకరు) ఈ శ్రమను తీసు కుంటూ ఉంటారు. అప్పుడప్పుడు ఎవరైనా రచయిత, తమింటికి ఆహ్వానిస్తామంటే వద్దనరు. శ్రీ అక్కిరాజు జనార్దనరావుగారు మాత్రం, సమా వేశకర్తగా వ్యవహరిస్తున్నారు. ఇది కేవలం సాదనా సమితే! ఏదో సాధించాలనే ఉద్దేశమున్నట్లు కన బడదు.


—ఐ. ఎల్. ఎన్. ★

సరాగమాల

9 వ పేజీ తరువాయి

పితం చేసుకోవాలనే అభిప్రాయంతో మీకు వ్రాయ లేకుండా ఉండలేకపోతున్నాను (అంత మాట లకు తగనని తెలిసినా, ధన్యుణ్ణి) సంగీత సాహిత్యాల సొత్తు కోసం అహరహం తపించే, వాటి విలువ లను అత్యున్నతంగా ఉంచుకొనే నా హృదయాన్ని అర్థంచేసుకోగలరని ఆశిస్తాను (తప్పక)

"సాహెబ్ బీబీ ఔర్ గులామ్" మీద మీరు వ్రాసిన అభిప్రాయం చాలా బాగుంది. పాటలు నాకు చాలా నచ్చాయి మీ రన్నట్లు "భంవర్ బడా నాదాన్ హై" అన్న పాటలో ఆశ ఎంత శ్రవణానంద కరమైన సెంకితనాన్ని ధ్వనింపజేసింది ! అన్నట్లు మీకు చెబుదా మనుకున్నాను "సాహెబ్ బీబీ ఔర్ గులామ్" నవల వ్రాసిన బిమల్‌మిత్రా ఈ వూర్లోనే రైల్వేలో పనిచేసేవారు మా నాన్నగారికి మిత్రులు ఆయన దగ్గరకు ఈ అవకాశం పురస్కరించుకొని వెళ్లాం ఎంత చక్కగా మాట్లాడేరు ! పెద్ద



నేపథ్యగాయకుడు పిఠాపురం నాగేశ్వరరావు

రసయుత నన్ను అహంభావం ఏ కోశానా లేదు (నిజంగా గొప్పవారికి అహం ఉండదేమో) ఆయన రికమెండేషన్‌తో సత్యజిత్‌రాయ్‌ని కలుసుకున్నాం అడుగడుగునా ఆయన ముఖంలో విభిన్న భావాలు ద్యోతకమవుతూ ఉండేవి చాల సరదాగా మాట్లా డుతూ ఆయన అవార్డులు ఎలా అందుకున్నారో చెబుతూ ఒక్కసారి ఘల్లున నవ్వేసి 'ఏమిటి నా ముఖంలో భావాలు చూస్తావు? నేను చెప్పిన భావాలు అలానే ఎక్స్‌ప్రెస్ చేస్తే పిక్చరు ఎందుకు విజయవంతం కాదు?' అని అడిగారు ఆయనింత చనువుగా మాట్లాడ్డం నన్ను ఆశ్చర్యచకితుణ్ణి చేసింది నిజంగా ఆయన ఒక మహో వ్యక్తి అన డంలో సందేహంలేదు

మీ రెప్పుడేనా వంగ గాయకి సంధ్యా ముఖర్జీ కంఠం విన్నారా? అచ్చు లతా కంఠంవలె ఉంటుంది చక్కగా గమకాలు పలికి శ్రోతలను మైమరిపించే కంఠం 'వినకేం, విన్నాను క్రితం 'నజా' లోనో "ఏక్ దిల్" లోనో ఎస్డి బర్మన్ ఈమెతో పాటలు పాడించారు ఇవిగాక ఒక హిందీ ప్రైవేటు రికార్డు కూడా నా దగ్గర ఉంది)



మంచిరోజులు వస్తాయ్‌లో జగ్గయ్య, జమునా

'జయదేవ' లోని 'నాదు ప్రేమ భాగ్యరాశి', 'నీ మధు మురళీ గానలీలా' మీ రెండుకు పరిచయం చేయలేదో తెలియదు ఎంత చక్కని పాటలు! ఆ పాటలు, అష్టపదులు వినటానికని ఆ చిత్రం అయిదుసార్లు చూశాను

'గుండమ్మ కథ' యిటీవలనే యిక్కడికి వచ్చింది పాటలన్నీ ఎప్పుడో విన్నట్లుగా ఉన్నాయి (కొంత పాతదనం పాటలో పలికితేనేగాని త్వరగా ప్రజలకు అందదన్న సంగతి పెద్దవారందరు గ్రహించారు అందు వారి చిత్రాలలో సర్వసాధారణమైన కల్యాణి, మోహన రాగాలు అంత విరివిగా వినపడతాయి.) 'సన్నగా వీచే' అన్న పాట బాగా నచ్చింది అన్నిటికన్నా పింగళి సాహిత్యం బాగుంది, "ప్రేమయాత్రలకు" పాటలో (నాకు యివేమీ నచ్చలేదు మొదటిది 'అలిగిన వేళనే చూడాలి' రెండవది 'ఎంత హాయి ఈ రేయి')

"మద్రాసు (సంగీత?) వాతావరణం గురించి, ఈమధ్య జరిగిన రికార్డింగుల గురించి వ్రాయండి" ఈ లేఖ వ్రాసింది ఆంధ్రా నుంచి ఎమ్మెస్ ప్రకాశరావు.

★



తిరుపతమ్మ కథలో ఒక దృశ్యం.

టుకు ఉండనే ఉంది వీటి అన్నిటికీతోడు ఓ వ్యవసాయోత్పత్తి సహకార సంఘం ఉండనే ఉంటుందిట. ఓట్లే రాజ్యం చేస్తున్న ఈ దేశంలో ఈ విధమైన ఉద్యోగ నియామకం అవసరమే. కానీ, సంఘాలు పెరిగిన కొద్దీ కంగారే తప్ప ఏం లాభంలేదు.

ప్రజలు చెమటోడ్చి సంపాదించుకొన్న డబ్బు ఖర్చు చేయటం ఇలా ఉంది. ప్రతి కార్మికుడు కూడా కనీసం ఒకరోజు జీతాన్నన్నా తప్పని

న్యూఢిల్లీ లేఖ

11—వ పేజీ తరువాయి.

సరిగా నిర్బంధపు పథకానికి మదుపైడితే అది కనీసం ఉప మంత్రులు సకుటుంబ సపరివార సమేతంగా దేశం చూసేందుకు కాస్త తిరిగి రావటానికన్నా ఉపయోగిస్తుంది. పైగా ఈ గుబారా త్యాగంలో సమానంట! మన ప్రధానమంత్రేమో వీళ్ళంతా చాలా బాగా పని చేస్తున్నారంటూ వెన్ను తట్టి చెపుతుంటారు. అసలు జనం ఇలా వెర్రి పుల్లయ్యలు కావటం ఇదే మొదటి సారి కాదుగా! ★

అవీ - ఇవీ - అన్నీ

సెట్టుమీద "నర్తనశాల"

విరాటరాజు కొలువులో వలలుడుగా భీముడు ప్రవేశిస్తాడు. శాకాపాకాలు బాగా క్రొత్తగా ఉన్నాయి. ఉత్తర కుమారుడు స్వయంగా చూడటానికి వస్తాడు. లడ్డు, అరిశెలు, గారెలు ఇత్యాదులు పళ్లాలతో ఉన్నాయి. వంటవాళ్లు హడావుడిగా ఉన్నారు. ఉత్తర కుమారునితో వాలతుల్యుడు (తోకనంటివాడు) కూడ వస్తాడు.

"ఆఁ— ఎంతవరకూ వచ్చాయి శాకాపాకాలు?"

"చూడగానే నోరూరుతుంది దేవరా!"

"ఎవరు చేశారివి ?"

"నేను చేశాను యువరాజా"

"వాడుకాదు యువరాజా, పిండి రుబ్బింది నేను."

"కాదు యువరాజా పప్పు నానబోసింది నేను."

"కాదు యువరాజా వీరందరి మీద పర్యవేక్షణ చేసింది నేను."

తరువాత మూగ వంటవాడు సైగచేసి "వారెవరూ కాదు, వారు" అని వలలుణ్ణి చూపిస్తాడు. వలలుడు నవ్వుతూ తల ఆడిస్తాడు.

ఉత్తర కుమారుడు (ఒక అరిసె తీసి విరిచి తింటూ)

"వలలా! నీచేతి పాకం అమృతంలా ఉంది."

"అంత అమృతంగా ఉందా దేవరా ?"

"మరేం అనుకున్నా"— అంటూ చేతిలో మిగిలివున్న అరిసె ముక్కను వాలతుల్యుడుకిస్తాడు.

"చాలా బాగా ఉన్నాయి వలలా ?"

"అంతా తమ అభిమానం!"

"నా మాటేమిటి ? ఇవి రుచిచూస్తే మహారాజుగారు ఈ మాటే అంటారు. ఏమాట ? — నా మాట! మీరేమంటారు ? ఔననంటారా ? కాదంటారా ?"

మూగవాడు ఉబ్బి తబ్బిబ్బై నవ్వుతాడు ఒక జోక్ కూడా విసరుతాడు వాడిని చూచి మిగతా వాళ్లంతా నవ్వుతారు.

ఈ సన్నివేశం రాజ్యం పిక్చర్సులోని "నర్తనశాల" చిత్రంలోనిది. ఈ మధ్య భరణీ స్టూడియోలో షూట్ చేశారు.

ఉత్తర కుమారుడుగా రేలంగి, వాలతుల్యుడుగా అల్లు రామలింగయ్య, వలలుడు (భీముడు) గా దండమూడి రాజగోపాల్, వంటవాళ్ళుగా బాలకృష్ణ, బొడ్డపాటి, వంగర, సీతారాం, రామకోటి (వంటవాళ్లంతా గెస్టు ఆర్టిస్టులుగా) నటించారు.

వీరుగాక యన్. టి. రామారావు, యస్. వి. రంగారావు, సావిత్రి, సంధ్య, యల్. విజయలక్ష్మి, ముక్కామల కృష్ణమూర్తి, కాంతారావు, (గెస్టు), నెల్లూరు వసాద్ కాంతారావు, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, శోభన్‌బాబు, సత్యనారాయణ, మల్లాది సత్యనారాయణ, వేమూరు రామయ్య, పాదిళి కృష్ణమూర్తి, వై. నారాయణస్వామి, వి. యన్. రాజా, కె. జి. రాజు మొదలగువారు నటిస్తున్నారు.

రచన : సముద్రాల రాఘవాచార్య, ఛాయ : ఎం. ఎ. రహిమాన్, సంగీతం : సుసర్ల దక్షిణామూర్తి, కళ : టి. వి. యస్. శర్మ, నృత్యం : వెంపటి పెద్దసత్యం, కూర్పు : వీరప్ప, స్టూడియో :



బందిపోటులో కమలారెడ్డి, రాజనాల.



తిరుపతమ్మ కథలో రామారావు, సావిత్రి.



"పునర్జన్మ"లో కృష్ణకుమారి.

అవీ - ఇవీ - అన్నీ

వాహిని— భరణి, నిర్మాత : లక్ష్మీరాజ్యం, దర్శకత్వం . కమలాకర కామేశ్వరరావు.

"సెప్టుమీద ఉద్యోగాధికారి"

పాడుపడిన పెద్ద భవనం,— అదే ఖిల్లా, కన్ను పొడుచుకున్నా కానరాని చీకటి. పానకాలు కత్తితో ఖిల్లాలోనికి ప్రవేశిస్తాడు. లోపల గబ్బిలాలు ఎగురుతున్నాయి. ఒక గబ్బిలం ముఖానికి తగిలింది.

పానకాలు ఉలిక్కిపడ్డాడు ఒక ప్రక్క భయంకరమైన కీచురాయి రొద స్తంభం చాటున నక్కాడు పానకాలు.

ఖిల్లాపైనుంచి ప్రసాద్ దిగుతున్నాడు. ఏదో అలికిడి వినిపించింది. ఆగాడు— ఎవరో వస్తున్నట్టు అనుమానం. ప్రసాద్ ప్రక్కగా తప్పుకున్నాడు.

"టక్ . టక్... టక్.." సైతాన్ కుంటి కాలు చప్పుడు.

రంగయ్య కూడా ఖిల్లాలో ప్రవేశించాడు.

హఠాత్తుగా వెలుగునీడల ఘర్షణ. సైతాన్ రివాల్వర్ తీసాడు. నిట్టూర్పులూ, ఎగశ్వాసాలు

విన్నాడు రివాల్వర్ నలువేపులా గురిపెట్టాడు అంతేకాదు ఇంకో రెండడుగులు ముందుకు నడిచాడు సైతాన్

ఏదో పీడ కదిలినట్టు అయింది రివాల్వర్ ఢన్ మని ప్రేలింది తుఫాన్‌హోరు ఒక త్రుటికాలం సైతాన్ నాలుగడుగులు ముందుకు వేశాడు బ్యాటరీ లైటు వేశాడు నేలమీద పడి ఉన్నాడు ప్రసాద్ సైతాన్ కౌయ్యకాలుతో ప్రసాద్‌ను ఊపాడు శవంలాగ గోచరించింది

మళ్లీ చీకటి— అంతా చీకటి

ఏదో వికృత అట్టహాసాల నడుమ సైతాన్ విష్క్రమిస్తాడు ఖిల్లా నిశ్శబ్దమయం

ప్రసాద్ లేచి కూర్చున్నాడు మూలుగు విన్నాడు ఉలిక్కిపడ్డాడు తన జేబులోంచి టార్చిలైటు తీసి తన చుట్టూ చూసుకున్నాడు కర్ర చివర ఇత్తడి పొన్ను దొరికింది జాగ్రత్తగా జేబులో వేసుకున్నాడు మూలుగు వినవచ్చేవేపు వెళ్లాడు

నెత్తురులో పొరాడుతూ, మృత్యువేదన అనుభవిస్తున్నాడు పానకాలు వెలుతురులో ప్రసాద్ గమనించాడు ఇద్దరూ గుర్తుపట్టారు

"ప్రసాద్‌బాబూ పారిపో నేను చేసిన పాపానికి నేనే బలైపోతున్నా బాబూ ! ఆ రంగయ్యబాబే మీ నాన్నగారు మీ కుటుంబానికి పట్టిన పీడ ఎవరోకాదు ."

"చెప్పు పానకాలు ఎవరు ?"

పానకాలు మరణిస్తాడు

ప్రసాద్‌గా యన్ టి రామారావు, రంగయ్యగా నాగయ్య, పానకాలుగా మిక్కిలినేని నటించారు రవీంద్రాఆర్ట్సు ప్రొడక్షన్సువారి ప్రథమ చిత్రం "లక్షాధికారి"లోనిది టైటిల్‌కూడా ఈ మధ్య స్థిరపరచారు వాహినీ స్టూడియో ఒక ఫ్లోర్‌లో వేసిన పాడుపడిన పెద్దభవనం (ఖిల్లా) సెట్టుమీద షూట్ చేశారు ఈ చిత్రంలో యన్ టి రామారావు, గుమ్మడి, రేలంగి, నాగయ్య, రమణారెడ్డి, కె వి యస్ శర్మ, మిక్కిలినేని, కృష్ణకుమారి, గిరిజ, సూర్యకాంతం మొదలగువారు నటిస్తున్నారు

"అమరశిల్పి జక్కన్న"

"తరమా— వరదా—కొనియాడ నీ లీల
తనవూ— మనసూ— తరియించె
ఈవేళ. . ."

ఈ పాటను సముద్రాల రాఘవాచార్య వ్రాసేడు ఘంటసాల అండ్ పార్టీ పాడుతారు చిత్రంలో నాగేశ్వరరావు తదితరులుతో చిత్రీకరణ చేస్తారు ఈ చిత్రం ఈస్టుమన్ కలర్ చిత్రం

ఈ చిత్రంలో నాగేశ్వరరావు, బి సరోజాదేవి, రేలంగి, నాగయ్య, హరనాథ్, ఉదయకుమార్, సూర్యకాంతం మొదలగువారు నటిస్తున్నారు

మాటలు సముద్రాల రాఘవాచార్య, పాటలు . సముద్రాల (సీనియర్), కొసరాజు, దాశరథి, సి నారాయణరెడ్డి, సంగీతం యస్ రాజేశ్వరరావు, కూర్పు పి జి మోహన్ అండ్ దేవేంద్రనాథ్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసన్, ఛాయ నిర్మాత— దర్శకత్వం బి యస్ రంగా.

"కలవారి కోడలు"

"ఏమిటి ఈ విపరీతం ..
విధికెందుకు నాపై కోపం
తలచే దొకటి— జరిగే దొకటి
ఎవరికి ఎవరో ఏమో. . . . ."

శ్రీ కొసరాజు ఈ పాటను వ్రాశారు ఘంటసాల పాడేరు యన్ టి రామారావుతో చిత్రీకరణ చేస్తారు

ఈ పాటను అరుణాచల స్టూడియోలో రికార్డు చేశారు

"ఎందుకే . . . ఎందుకే . . .
పొంగి, పొంగి లేతవయసు
చెంగుమన్నందుకే
కదిలే పిల్లగాలి కైపురేపు నందుకే
మల్లెపరిమళాలు మత్తుగొలుపునందుకే"

ఈ పాటను సి నారాయణరెడ్డి వ్రాయగా సుశీల, పి కె సరస్వతి అండ్ పార్టీచే అరుణాచల స్టూడియోలో ఈ నెల 10,వ తేదీని రికార్డు చేసారు ఇది పిక్నిక్ సాంగ్ ఈ పాటను గిరిజ, గీతాంజలి (మణి)లతో ఔట్‌డోర్‌లో చిత్రీకరణ చేస్తారు జూలై నెలాఖరుకు 8 రీళ్ల చిత్రం పూర్తి అవుతుంది సెప్టెంబరుకు చిత్రం పూర్తిచేసి విడుదల చేయనున్నట్లు నిర్మాతలు తెలియజేశారు.

ఈ చిత్రంలో యన్ టి రామారావు, కృష్ణకుమారి, రమణారెడ్డి, చలం, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, గిరిజ, గీతాంజలి, (మణి), సూర్యకాంతం, హేమలత మొదలగువారు నటిస్తున్నారు

"కాశీమహాత్మ్యం"

వెంకటాద్రి పిక్చర్సు అనే క్రొత్త సంస్థ "కాశీ మహత్మ్యం" అనే పౌరాణిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు గోల్డెన్ స్టూడియోలో జానకి, పి బి. శ్రీనివాస్ పాడగా ఒక పాట రికార్డు చేశారు

ఈ చిత్రంలో కాంతారావు, హరనాథ్, బాలయ్య, కృష్ణకుమారి, జి వరలక్ష్మి, శీలాదేవి, జయదేవి,



ఈ బొమ్మలోనివారు గ్రేటాగార్బో అనీ మార్లిన్ డిట్రిచ్ అనీ అనుకుంటే పప్పులో కాలువేసారన్న మాటే— 'విగ్గులు' పెట్టుకుని ఆ తారల వేషంలో వున్న మరో యిద్దరమ్మాయిలు వీళ్లు. విగ్గులూ వాటి రకాలూ ప్రదర్శించినప్పుడు తీసిన ఫోటో యిది.

జయకుమారి మొదలగువారు నటిస్తున్నారు.

మాటలు : వడ్డాది, ఛాయ : లక్ష్మణ గోరే, కళ : బాబు, ఎడిటింగ్ : సి. హరిరావ్, దర్శకుడు : గోవిందయ్య, నిర్మాతలు : ఎం కె. రావు అండ్ పి. రామానుజం

"స్వతంత్రా ప్రొడక్షన్సు"

"సతీసులోచన" నిర్మాత శ్రీ కంచర్ల మాధవ రావు స్వతంత్ర ప్రొడక్షన్సు బేనర్ క్రింద చక్కటి

అవీ - ఇవీ - అన్నీ

బాక్సాఫీసు హిట్ అయే జానపద చిత్రం తీయాలని నిర్ణయించుకున్నట్టూ తెలుస్తుంది.

రచయిత : ఆరుద్ర, ఛాయ : అన్నయ్య, సంగీతం టి. వి రాజు, దర్శకత్వం . కె. కామేశ్వరరావు.

కథానాయకుడుగా ఎన్. టి. రామారావు ఉంటాడని అనుకుంటున్నారు.

"శ్రీ కృష్ణ సత్యభామ"

అశ్వినీ ప్రొడక్షన్సువారు "శ్రీకృష్ణ సత్యభామ" చిత్రాన్ని తీయదలచినట్టు తెలుస్తుంది. ఈ చిత్రంలో శ్రీకృష్ణ పాత్ర ఎన్. టి. రామారావు ధరించనున్నట్లు తెలుస్తుంది.

రచన : సముద్రాల, సంగీతం · ఘంటసాల, ఛాయ : సి. నాగేశ్వరరావు, దర్శకుడు . రజనీకాంత్, నిర్మాత : పి. ఎస్. సత్యన్నారాయణ.

రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన.

మాస్కోకు చిత్రాలు

దక్షిణభారత ఫిలిం ఛాంబర్ నుండి 5 చిత్రాలను మాస్కోలో ప్రదర్శనకు రికమండ్ చేసినా వెళ్ళిన చిత్రాలు రెండు మాత్రమే. "మహామంత్రి తిమ్మరుసు" "రాఖీ" ఒకటిన్నర గంటలకు ప్రదర్శనమిచ్చే నిడివికి తగ్గించి యీ రెండు చిత్రాలు పంపించారు. ఫిలిం ఛాంబర్ సిఫార్సు చేసిన చిత్రాలు 1. మహామంత్రి తిమ్మరుసు, 2. రక్త సంబంధం, 3. సిరిసంపదలు, 4. కులగోత్రాలు 5. రాఖీ.

కన్నడ చిత్రంలో పిఠాపురం యువరాజా గానం:

దేశరాజ ప్రొడక్షన్సువారు వారి ప్రథమ చిత్రాన్ని కన్నడంలో జానపద చిత్రాన్ని తీయ సంకల్పించుకొని ఈ-మధ్య ఫిలింసెంటర్ స్టూడియోలో రికార్డింగ్‌తో ప్రారంభించారు.

ఈ చిత్ర దర్శకుడు కె. యస్. యల్. స్వామి (రవి) వ్రాసిన రెండు పాటలను, ఒక శ్లోకంను రికార్డు చేశారు. ఈ రెండు పాటలను, శ్లోకంను కూడ పిఠాపురం యువరాజా మోహన్‌కుమార్ పాడేరు.

ఈ చిత్రానికి సంగీత దర్శకుడు చాంద్. ఈయన ఇదివరకు చిత్తూరురాణి పద్మిని చిత్రానికి సంగీత దర్శకత్వం వహించిన చంద్రం, సూర్యం ద్వయంలో చంద్రం, పర్యవేక్షణ మోహన్ కుమార్ (పిఠాపురం యువరాజా).

ఈ చిత్రంలో తెలుగు నటీనటులు జానకి, సుజాత, సురభి బాలసరస్వతి, దూళిపాళ, రామకృష్ణ మొదలగువారుంటారు.

నిర్మాత : దేశరాజ రామారావు.

సి. ధర్మారావు. ★



తిరుపతమ్మ కథలో హాస్యజంట రమణారెడ్డి, బాలసరస్వతి.

అనుబంధాలు చిత్రసమీక్ష



అనుబంధాలలో గుమ్మడి.



అదేచిత్రంలో కృష్ణకుమారి.

భర్త (జగ్గయ్య) భార్యను (కృష్ణకుమారిని) కాదని వేశ్య (నాగరత్నం) వలలోపడి, భార్యను గర్భవతియై ఉండగా యిలు వెడల నడిపి, తాను ప్రియురాలితోను, ఆఫీసు డబ్బుతోనూ పరారీ అవుతాడు. కృష్ణకుమారి బిడ్డను కని, రైలులో వదిలి, ఆత్మహత్యకై విఫల ప్రయత్నంచేసి, ఒక ధనిక దంపతుల సాయంతో విదేశాలకు వెళ్తుంది. ఆమె బిడ్డను గుమ్మడి (కథా నాయిక తండ్రి) దైవికంగా చూసిపెంచి, పదేళ్ల బేబీ(పద్మిని)గా చేసేవేళకు కృష్ణకుమారి తన నాదరించినదంపతుల ఆస్తికి వారసురాలై మారు పేరుతో దేశం వస్తుంది. తండ్రినీ, కుమార్తెనూ చేర దీస్తుంది. గాని, భర్తను జాలిపడి జైలునుంచి విడిపించి కాపురానికి వెళ్లనని నిరాకరిస్తుంది. అతను కోర్టు కెక్కుతాడు. కోర్టు బిడ్డను భర్తకే యిస్తూ, తీర్పు చెప్పినా, తల్లీ బిడ్డల అనుబంధం, భార్యా భర్తలను కలుపుతుంది.

ఈ వస్తువు యితివృత్తం గల వాసవివారి అనుబంధాలు చిత్రం విజయా గార్డెన్సులో పోయిన గురువారం (18 తేదీ) ప్రదర్శించినప్పుడు ప్రేక్షకులలో చాలామందికి నచ్చిన ఛాయాగ్రహణం, "నాపేరు సెంయోరు, నన్నెవ్వ రాపలేరు' (పి. నారాయణరెడ్డి) అన్న పాట అది పాడుతూ పరిగెత్తిన నాగరత్నం నాట్యం ఇంచుమించు చిత్రమంతటా (కొన్నిచోట్ల అతిగా) గల పద్మనాభం, స్వర్ణల హాస్యం నచ్చాయి. బేబీ పద్మిని ట్రూపు పిల్లల నాటకం కూడా బాగుందనుకున్నారు. కథలోని మలుపులంత బలమైనవి కాకన్నా అనుభవజ్ఞుడైన, శ్రీరామకృష్ణ దర్శకత్వం, నటీ నటుల కృషి, చిత్రానికి బలం తెచ్చాయి.

చిటంచి మిగిలేది భార్యా భర్తల సినిమా రచనలలో ప్రేక్షకులకు పరిచయున్నైన శ్రీ విశ్వేశ్వరరావు సంభాషణలు ఈసారి తెనుగు నుడికారాన్ని మరింతగా సంతరించుకుని సరళంగా, సాఫీగా నడిచి పోయాయి. కోర్టు సీనులను క్లైమాక్సుకు వాడుకున్నప్పుడు ఇంతకన్నా బలంగా, విపులంగా వాడుకునివుంటే బాగుండేదని తోచింది. పాటలు రెండు మూడు ప్రజల నాకర్షిస్తాయి (శ్రీనివాస్)— కొత్త మొహమైన నాగరత్నం, స్వర్ణల విషయంలో నాగరత్నం నటేమోకన్నా, నాట్యంగా పరిగెడుతూ అగుపించడంవల్ల ఎటూ చెప్పలేంగాని, స్వర్ణ నటించగలదని చెప్పవచ్చును. కృష్ణకుమారి, జగ్గయ్య, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం ఇంకా తదితర నటీ నటులంతా తమ శక్తి వంచన లేకుండా చిత్రానికి హంగులు తీర్చిదిద్దారు. మొత్తానికి 'అనుబంధాలు' చిత్రం కూడా వినోదాత్మకమైన చిత్రమే!

—'క్రిటిక్' ★



హాస్యాకి లాస్యం ఇచ్చిన నటి మీనాకుమారి. (ఫొటో: ప్రభాకర్)

'మరువలేని మనిషి'

రచన : కుమారి నాజ్

బాల్యం అంటే కొంతమందికి అదో రకమైన విచారకరమైందిగా ఉంటుంది. నాకు మాత్రం కాదండోయ్! నేను ఉన్నంతలో చాలా హాయిగానే ఉన్నాను. నా కదేదో ఒక మంచి కలలాగా కన్పిస్తుంది. ఆ కలంటే నా కెంతో ఇష్టం.

నా కారేళ్ళ వయస్సుంటుందనుకుంటా. అప్పుడు సెంట్ తెరిసాస్ కాన్వెంటులో చదువుకుంటుండే దాన్ని. ఆ రోజుల్లో నేను కూడా అందరు చిన్న పిల్లల్లాగే, ఏం కనపడ్డా విడ్డూరంగానే చూసే దాన్ని. బడికి పోయేటప్పుడు రోడ్డుమీద జరిగే వింత చిన్న విషయమైనా నా మనస్సులో బాగా నాటుకుపోయేది. ఆ విషయం చాలా కాలం గుర్తుండేది.

ఓ రోజున బడినుంచి ఇంటికి తిరిగి వస్తున్నాను. ఓ వింతమనిషి కన్పించాడు. అతడు చేతులమీద నడుస్తూ కాలివేళ్ళ మధ్య కలం పట్టి వ్రాస్తున్నాడు. జనమంతా ముఖ్యంగా నా యీడు పిల్లలంతా అతని చుట్టూ చేరి విడ్డూరంగా చూస్తున్నారు. అతనా పని చేస్తుంటే మాకు అదేదో మహాద్భుతం చేస్తున్నట్లనిపించింది.

కాలితో రాయటం గొప్పా, అదేమన్నా పెద్ద వింతా అని అడగొచ్చు. నే చెప్పేది విని వింతో కాదో మీరే ఆలోచించుకోండి.

ఆకారమైతే మనిషి లాగా ఉంది కాని, అలవాట్లు మాత్రం మనవి కావు. అందుకే అతన్ని చూసి జనం ప్రపంచంలో ఎనిమిదో వింతగా చూస్తుండే వారు. ఆతర్వాత ఎవరో నాకు చెప్పారు. ఆ పిల్లాణ్ణి ఇంతప్పుడే తోడేలు ఎత్తుకుపోయిందిట. అతగాణ్ణి వెతకటం తల్లిదండ్రులతోపాటు పోలీసులకు కూడా సాధ్యం కాకపోవటంతో అందరూ అతన్ని వెదికే పని మానేసారు.

చాలారోజుల తర్వాత కొంతమంది వేటకని మధ్య ప్రదేశ్‌లోని అడవులను ఓ మహారాజావారి వెంట వెళ్ళారట. పక్షంతా ఓ రోజుపాటు గాలించిన మీదట వేటకు ఓ తోడేలు దొరికిందట. వెంటనే మహారాజా వారు ఆ తోడేలుకు తుపాకితో కాల్చాడు. దానికి బలమైన గాయమైతే తగిలింది కాని, తప్పించుకుని పారిపోయిందిట. దాన్ని ఎలాగైనా చంపి తీసుకురావాలని మహారాజా వారు నౌకర్లను పంపితే వాళ్ళు దాని గుహదగ్గరకు పోయి మొత్తం మీద చంపివేశార్ట. అప్పుడే, ఆ సేవకులకు ఈ తోడేలు పిల్లవాడు కన్పించటం ఈ విషయం తెలిసి మహారాజావారు అతన్ని తనవెంతట తీసుకు పోవటం జరిగిందట.

మహారాజుకు ఆ 'అబ్బాయి' మీద జాలికలిగి దేశంలో పెద్దపెద్ద డాక్టర్లందర్నీ, ఇంకా జంతు మన శ్శాస్త్రవేత్తల ఈమాట నాది కాదు, ఎవరో చెప్పారు నే పిలిపించి వాళ్ళ పరిశీలన క్రింద బలరాంపూర్ ఆస్పత్రిలో ఉంచారట. తోడేలు మాదిరి అరవటం, దానిమాదిరిగానే పచ్చి (ఛీ! పాడు) మాంసం తినటం. అన్నీ ఆ తోడేలు గుణాలే. ఇలాంటి పిల్లాణ్ణి సుమారు 4 ఏళ్ళపాటు డాక్టర్ల పరిశీలనలో ఉంచగా క్రమక్రమంగా ఆ పిల్లాడికి మనిషి గుణాలు అలవాటయ్యేట్లు చేశారుట.

అతివోపిక, మహారాజా ఖర్చుపెట్టిన ధనం ఆ 'అబ్బాయి' బాగుపడేందుకు కారణమై చిన్నగా మాట్లాడటం నేర్చుకున్నాడుట. తర్వాత మహారాజా వారిని దగ్గిరి వాళ్ళలో జనై పోయాడుట. ఇదీ కథ.

ఇదంతా ఎవరో చెప్పారు. వింటుంటే నాకు ఆ అబ్బాయి కన్న, అతనికథ మరింత వింత అనిపించింది. అతడు ఎలా రాసింది, పలికింది నడిచింది నాకు ఇప్పటికీ జ్ఞాపకం ఉంది.

ఇంతలో ఎవరో వన్ను ఆ అబ్బాయిని ముట్టుకోమన్నారు. బాబోయ్ : నాకు ఒళ్ళంతా వణుకు పుట్టింది. అతగాడి వళ్ళంతా గోడ్డుతోలు మాదిరే ఉంది.

నే నతన్ని ఎందుకు మర్చిపోనంటే వాలో ఈ రోజు ఆలోచన, అయ్యోపాపం అనే సానుభూతి కల్పించిన వ్యక్తి అతడు. జంతువు తనం నుంచి మనిషిగా మార్చటానికి ఎంత శ్రమ, బాధ పడ్డాడో మనకేం తెల్సు. అతడు ఎన్నో చిక్కులు ఎదుర్కోవలసి ఉంది. అతడు నవ్వుతూ వాటిని ఎదుర్కొంటున్నాడు. మనకాలికి కొద్ది దెబ్బతగిలితే చాలు, అయ్యో, అమ్మో అని గోలపెడ్తాం. అందుకే "ఆ తోడేలు పిల్లడు" నేను మరువలేని మనిషయ్యాడు. ★

* * *

గత సంచికలో అడ్వయిజరీ పానల్ ఆఫ్ సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ ఫిలిమ్ సెన్సార్ (మద్రాసు ప్రాంతం)లో సభ్యుం ముగ్గురి పేర్లను వేశాము. అయితే పై మాటకు బదులుగా సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ సెన్సార్ అని పడ్డది. పై విధంగా సవరించి చదువుకొనవలెను.



'పాఠకులకు నా శుభాకాంక్షలు' (రచయిత్రి)

మనస్సూ-మన దేహస్థితి

13—పేజీ తరువాయి

చొచ్చుకుపోతుంది. ఇందువల్ల ఎంతో త్వరగా మేలు కుంటేనే గాని కేన్సరువల్ల కలిగే ప్రమాదంనుండి తప్పించుకోవడం సాధ్యంకాదు. జఠరాశయం కేన్సరునుం కేవల ఔషధములవల్ల నివారించడం సాధ్యంకాదు. ఇతర అంగములలోకి పాకకముందు, శస్త్ర చికిత్సతో జఠరాశయమునూ పరిసరము లలోఉన్న గ్రంధులనూ తీసివేస్తే కొంతకాలం రోగి జీవించడానికి మంచి అవకాశం ఉంటుంది. శస్త్ర చికిత్స జరిగిన తరువాత 5 సంవత్సరముల వరకు మళ్లీ కేన్సరు తలెత్తకుండాఉంటే, రోగి పూర్ణాయుర్దాయమువే అనుభవించవచ్చును కాని ఇంత త్వరగా శస్త్ర వైద్యులదగ్గరకు పోయేవారు బహుసకృతు కేన్సరు దుర్నివార్యమైనదని, కేన్సరు రోగిని దిక్కులేకుండా, చికిత్సలేకుండా వదలడం ధర్మంకాదు. ఆల్సరుకిచ్చే ఔషధములు యిస్తూ, స్వల్ప పరిమాణాలలో ద్రవాహారము యివ్వవచ్చును. కేన్సరులో అల్పామ్లస్థితి ఏర్పడుతుంది గనుక హైడ్రోక్లోరిక్ ఏసిడ్, లోపలికి యిస్తే ఆకలి అధికం కావడం, పాండురోగం తగ్గడం సాధ్యమవుతవి. కడుపులోఉండే బాధా నివారణకు ఏస్పిరిన్ భయాందోళనలు తగ్గించే ఔషధములు ఇచ్చి రోగికి కొంత ఉపశాంతిని కలిగించవచ్చును చరమావస్థలో మార్ఫియావంటి బాధానివారకౌషధములు ఎన్నిసార్లు అవసరమైతే అన్నిమార్లు ఇవ్వడం, ఒక పుణ్యకార్యం. ప్రాణంతో ఉన్నంతవరకు రోగికి తాత్కాలిక ఉపశాంతినైనా కలిగించడానికి ఏమేమి చేయాలో అవన్నీ చేయడంవైద్యధర్మం; చేయించడం బంధుధర్మం.

పాండురోగమును రక్త—ప్రదానంతోనూ ఇనుము ఔషధములతోనూ లివరు—సారంతోనూ అదుపులో ఉంచవచ్చును.

కేన్సరు రోగులు మహాదయనీయులు ఈ ఘోరవ్యాధి ఏర్పడిన వారందరికీ, తగిన వైద్యచికిత్స అందుబాటులో ఉండదు. వైద్యుడికీ, రోగి బంధువులకూ కొంతకాలానికి విసుగుపుడుతూ ఉంటుంది. కేన్సరు ముదిరిన తరువాత మరణం కరుణించి వారిని కడుపున బెట్టుకోడానికి మధ్యకాలంలో, వారికి ఉపశాంతి కల్గించడానికి ఎంతో ఓపిక, విధీ, గౌరవమూ, నైపుణ్యమూ, అన్నింటికన్నా దయాపూరితమైన మానవత్వమూ కావాలి. ఏ ఒక వైద్యుడూ ఆ బాధ్యత వహించలేడు. వారికి ప్రత్యేక వైద్యశాలలు అవసరం. ★

Edited, Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press; 6 &7 Thambuchetty Street, Madras-1. Chief Editor S. Sambhu Prasad.

Eight new fashion-fresh colours!



Choose your shade of creamy HI-FI lipstick from this exciting range! Luscious, light, bright colours from party pinks through golden-orange tones to brilliant clear reds.

MAX FACTOR

SOLE SELLING AGENTS **T. T. KRISHNAMACHARI & CO.**

BOMBAY - CALCUTTA - DELHI - MADRAS

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.



కల్పన

ఆ పొడుగు నిగనిగలాడు కేశములకు

రెమి

కేస్టర్ హేర్ ఆయిల్